10-4Pg1exHMNWJQE.qxd:10-4Pg1exHMNWJQE.qxd 1/1/02 8:56 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 68 పేజీలు: 16 వెల: 6.50


## విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం

## బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమత

5లో

## మోడీ ఏదో రోజు దేశాన్ని అమ్మేస్తారు



### మతతత్వ విధానంతో నాడు వలసపాలకులు నేడు సంఘ్ పాలకులకు లబ్ది

### దేశసార్వభౌమాధికార సాధనకు రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేపట్టాలి

### బ్యాలెట్‌తో ఎన్నికలు జరపాలి, గోల్‌మాల్ ఇవిఎంలు ఇక మనకొద్దు

### అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** దేశంలో కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంతో సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్ళుతుందని ఇలాగే కొనసాగితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఏదో ఒకరోజు అమ్మేస్తారని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం గుజరాత్‌లోని సర్దార్ వల్ల భాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన సిడబ్ల్యుసి సమావేశంలో ఆయన పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోడి విధానాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే తీవ్రస్తాయిలో ధ్వజమెత్తారు. దేశంలోని సామాన్య ప్రజల సొమ్మును కొందరు సంపన్న స్నేహితులకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. ఏకఛత్రాధిపత్యంతో నడిచే వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించి పేదలను మరింత పేదలుగా చేయిస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలోని పలు ప్రభుత్వరంగ సంస్థలను నరేంద్రమోడీ ఇష్టారాజ్యంగా స్నేహితులకు కట్టబెట్టడాన్ని అందరూ కళ్లారా చూస్తున్నారని అన్నారు.

ఈ దేశాన్ని కుల్లగుత్తాగా అమ్మేసేరోజు మరెంతో దూరంలో లేదని ఆయన

>>2

# పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

## సొంత రాబడులు పెరిగితేనే రాష్ట్ర వృద్ధి

## ఆదాయశాఖల సమీక్షలో చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలన్నారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది.ఫలితంగా మనం అధికారంలోకి వచ్చినప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని చూసాం,నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తూ ఈ 10నెలల్లో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టామన్నారు. తల్లికి వందనం,రైతులకు పెట్టుబడిసాయం ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతున్నామన్నారు. పాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.ఈ క్రమంలో రాష్ట్రానికి ఆర్థిక అర్జన పెంచుకోవాలన్నారు.

**పన్నుఎగవేతలు ఉండకూడదు**

మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఎఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలాచూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జిఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఎపిసిటిడి... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఎఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఎఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

**రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి**

2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జిఎస్టీలో 4.9 శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. మనం సమర్థవంతంగా అడుగులు వేస్తే మంచి ఆదాయం సాధించ వచ్చు నన్నారు. పన్నేతర ఆదాయ వర్గాల్లో మనం సరైన దృష్టిని పెట్టనందు వల్లనే అనుకున్న లక్ష్యాలను సాధించలేదన్నారు.ఈ విషయంలో మనం

>>2



## ప్రజలవద్దకే పాస్‌పోర్టు సేవలు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొబైల్ పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు అధికారులు నలుగురు సిబ్బందితో కూడిన పాస్‌పోర్టు సేవా మొబైల్ వ్యాన్ సిద్ధం చేశారు. కార్యాలయానికి వెళ్లలేని వారు మారుమూల ప్రాంత ప్రజలు ఊరిలోనే ఉండి ఈ వ్యాన్ సాయంతో పాస్‌పోర్టు పొందొచ్చు. వ్యాన్ ఎప్పుడు, ఎక్కడికి వస్తుందో అధికారులు సంబంధిత వెబ్‌సైట్‌లో ముందుగానే పేర్కొంటారు. పాస్‌పోర్టు తీసుకోవాల్సిన వారు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని, వ్యాన్ వద్దకు వెళ్తే సరి. అక్కడ సర్టిఫికెట్లు పరిశీలించి వేలిముద్రలు ఫోటోలు తీసుకుని ప్రక్రియ పూర్తి చేస్తారు. వెరిఫికేషన్ పూర్తయ్యాక పాస్‌పోర్టు పోస్టులో ఇంటికే పంపిస్తారు. ఈ వాహనాన్ని మంగళవారం విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం సందర్భంగా పరిచయం చేశారు. త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి తేనున్నట్లు అధికారులు తెలిపారు.

## 23 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. గన్నవరం టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయన రిమాండ్‌ను మరోసారి సిఐడి న్యాయస్థానం పొడిగించింది. ఏప్రిల్ 23 వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో వంశీతో పాటు రిమాండ్ ఖైదీలుగా ఉన్న మరో తొమ్మిది మందిని బుధవారం నాడు సిఐడి అధికారులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. అటు, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మంగళవారం నాడు రిమాండ్‌ను పొడిగించింది. ఈ నెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మహిళలపై నేరాలను అరికట్టాలి

## గంజాయి నియంత్రణపై ఉక్కుపాదం

## హోం మంత్రి అనిత ఆదేశాలు



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**శ్రీకాకుళం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మహిళలు, బాలికలు భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల పోలీస్ అధికారులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాధ్ జట్టి, జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, విజయ నగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎఎస్పీ అంకిత సురాన రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల చేసిన తప్పెటగుళ్ల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సమీక్ష సమావేశ మందిరంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి శ్రీకాకుళం జిల్లాలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, ఫోక్సో, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు కేసులు, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు నమోదు, నేర నియంత్రణ చర్యలు, కేసులు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సిసి కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, శక్తి పెట్రోలింగ్ బృందాల పనితీరు, సిబ్బంది వారి సంక్షేమ కార్యక్రమాలు తదితర ముఖ్యమైన అంశాలపై హోమ్ మినిస్టర్‌కు జిల్లా ఎస్పీ శ్రీకాకుళం జిల్లా సంబంధించిన నేర గణంకాలు తెలియజేశారు.

విశాఖపట్నం రేంజ్ పరిధిలో నేర నియంత్రణ చర్యల్లో భాగంగా గడచిన 10 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ కేసులు నమోదు, నేరగాళ్ల నేర ప్రవృత్తి గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తూ నేరాలు అరికట్టేందుకు జిల్లా ఎస్పీలతో పాటు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు ప్రతిష్ట పెంచేలా ప్రతి అధికారి సిబ్బంది సమన్వయంతో కలిసి విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు దశల వారీగా పోలీసు శాఖకు మౌలిక వసతులు కల్పిస్తామని ఈ క్రమంలో పోలీసు వాహనాలు, ఫింగర్ ప్రింట్ పరికరాలు, సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను అందిస్తామని పేర్కొన్నారు. శిక్షలు శాతం పెంచేందుకు మరింత కేసులు దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి బృందాలు ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ప్రత్యేక కార్యాచరణతో డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయించాలని ఆమె అన్నారు.

పురుష విద్యార్థులకు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం కలిగి ఉన్న సిబ్బందిని నియమించి సైబర్‌కేసులు త్వరితగతిన చేధిం

>>2

## సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

**విజయవాడ, ఏప్రిల్9, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌లు పూజా కార్యక్రమం నిర్వహించారు. వెలగపూడి సచివాలయం వెనక నం.9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టారు.

స్థలంలో నైరుతి మూలన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ భాగం పచ్చదనం, మొక్కల కోసం కేటాయించారు. నిర్మాణ బాధ్యతను ఎస్‌ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారు. తాత్కాలిక హైకోర్టు, సచివాలయం మధ్యన ఉన్న ఈ స్థలానికి నాలుగు వైపులా రోడ్లు ఉండడం విశేషం. తూర్పున ఎన్10 రోడ్డు, ఉత్తరం వైపు ఇ6 రహదారులు ఉన్నాయి. పశ్చిమం, దక్షిణాన లేఅవుట్‌లోని అంతర్గత రోడ్లు వెళ్తాయి. ఈ ప్లాట్‌కు అనుకుని రోడ్డు ఉంది. దీని పక్కనే ఉన్న వెయ్యి చదరపు గజాల ప్లాట్‌ను మల్కాపురం గ్రామానికి చెందిన రైతు నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది.

గతేడాది డిసెంబరులో వెలగపూడి రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల విస్తీర్ణంలోని నివాస ప్లాట్‌ను అదే గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి సిఎం చంద్రబాబు కుటుంబ

>>2

# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్

## రూ. 1332 కోట్లతో తిరుపతి కాట్పాడి డబ్లింగ్ పనులు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలు కొలిక్కి వస్తున్నాయి. విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే పట్టాలెక్కనుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది .దీంతో తొందర్లోనే అమరావతి రింగ్ రోడ్డు, హైదరాబాద్ రీజినల్ రింగ్ ఉత్తర భాగం అనుమతులురానుండగా ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులతో గత నెల 3న జరిగిన కేంద్ర హోంశాఖ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చట్టంలోని లేని ఇరు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమైన అంశాలపైనా పురోగతి లభించింది. ఫిబ్రవరి 3న కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో జరిగిన సమావేశానికి వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**తిరుపతి - కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నాయని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని ఆయన వివరించారు ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరుతుందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఇందులో భాగంగా 17 మేజర్, 327 మైనర్ వంతెనలువస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్

>>2

## ఎపి భవన్ పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల తనిఖీలు



బుధవారం ఎపిభవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా ఫిర్యాదు మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపులో బియ్యం నాణ్యతను మంత్రి నాదెండ్ల, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ , ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉందని గమనించారు. అలాగే బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

పౌర సరఫరాల శాఖ పేరుతో ఇక్కడ బియ్యం షాపు నడిపిస్తున్నారని.. వెంటనే షాపును సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమ్మే బియ్యంలో నాణ్యత లేదని.. 26 కేజీల బియ్యం బస్తా 25 కేజీలు మాత్రమే ఉందని తెలిపారు. వేయింగ్ మిషన్ కూడా సరిగా పనిచేయడం లేన్నారు. 26 కేజీల బియ్యం బస్తాను చెక్ చేయగా.. అందులో నూకల

>>2

## బంగాళాఖాతంలో అల్పపీడనం

## కోస్తాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

## పలు చోట్ల పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో ఉరుములతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో కోస్తాంధ్రకు ఎల్లోఅలర్ట్ జారీచేశారు.రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ బుధ, గురువారాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏప్రిల్ 11న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.

పిడుగులు పడే అవకాశం ఉన్నందున, ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రస్తుతం ఏపీలో పగటి ఉష్ణోగ్రతలు అధికంగానే ఉంటున్నాయి.అయితే గత మూడు రోజులుగా సాయంత్రం సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో వడగళ్ళ వానలు పడుతున్నాయి.

# గంజాయి నిర్మూలనకు ఈగల్ టీంలు

## బెల్టుషాపుకు మద్యంసరఫరాచేస్తే కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర



**తిరుపతి, ఏప్రిల్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌ను సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నవోదయం-2ను అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్రగనులు, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లురవీంద్ర ప్రకటించారు. గంజాయి నిర్మూలనకు హోమ్‌శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా బెల్టు షాపులు నడుస్తూ, వారికి మద్యం సరఫరా చేసేవారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, కఠిన చర్యలుతీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలోని ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని సావేరీ అతిధిగృహంలో రాష్ట్ర ఎక్సైజ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. 2019-24 మద్యకాలంలో ఐదేళ్ళు ఎక్సైజ్ వ్యవస్థను అప్పటి వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. మద్యనిషేధం హామీతో జగన్ అధికారంలోకి వచ్చి మద్యం వ్యాపారాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్నారు. కొత్తపాలసీ పేరుతో వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందన్నారు. రాష్ట్రంలోని డిస్టలరీలనుండి మద్యం షాపుల వరకు వైసిపి నేతలు తమ ఆధీనంలోకి తీసుకుని చలాయించారన్నారు.2024లో టిడిపి కూటమి అధికారంలోకి రాగానే కొత్తమద్యం పాలసీని తీసుకువచ్చి అమలుచేశామన్నారు.గతంలో జె బ్రాండ్ మద్యం మాత్రమే విక్రయించారని ఇప్పుడు 6రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని శ్రీకారం చుట్టామన్నారు. అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపులను కేటాయించామన్నారు. పారదర్శక లైసెన్స్‌లు కేటాయింపుల్లో 1,800కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. టూరిజం పెంపుకు స్టార్ హోటళ్ళకు లైసెన్స్‌ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ విధానం అమలుచేసి మరింత పారదర్శకత తీసుకువచ్చామని మంత్రి తెలిపారు.

10-4pg2exHMNWJQE.qxd:10-4pg2exHMNWJQE.qxd 1/1/02 8:54 AM Page 1





బుధవారం సొంతింటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు

# సొంతిటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

>> సభ్యులు కొనుగోలు చేశారు. ఇటీవలే ప్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తైంది. జీ ప్లస్ వన్ మోడల్‌లో సొంతింటి నిర్మాణానికి సిఎం శ్రీకారం చుట్టారు. ఏడాదిలోపే నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంటి నిర్మాణ ప్లాన్‌ను లోకేశ్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈశాన్యంలో ఉండడంతో వాస్తు కోసం తీసుకున్నట్లు సమాచారం. దీన్ని సెక్యూరిటీ పోస్టు, సందర్శకుల వాహనాలు నిలిపేందుకు వినియోగించనున్నారు. వేడుక తిలకించేందుకు పెద్దఎత్తున అక్కడికి వచ్చిన రాజధాని రైతులు కార్యక్రమం ముగిసిన వెంటనే జై చంద్రబాబు, జై అమరావతి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు, లోకేశ్‌లు కాన్వాయ్ ఆపి రైతులందరినీ ఆప్యాయంగా పలకరించారు. చంద్రబాబు, లోకేశ్‌లకు రైతులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం కుటుంబ సభ్యులు భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసుకుని ఉండవల్లి వెళ్లారు.

# దేశాన్ని అమ్మేస్తారు

>> ఆవేదన చెందారు. పదకొండేళ్లుగా బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏదో ఒక రీతిలో భారత రాజ్యాంగంపై దాడి చేస్తోందని సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలు, సూత్రాలపై దాడి చేస్తోంది. వాటిని రక్షి ంచడానికి మనం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్‌పై అమెరికా విధిస్తున్న 26 శాతం సుంకాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబట్టినా, వారు పట్టించుకోలేదన్నారు. భారతదేశం తటస్థ విధానంకు పూర్తిగా తిలోదాకాలు వదిలారని అమెరికాకు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. మతతత్వ విధానాలతో వలస వచ్చిన విదేశీ పాలకులు స్వతంత్రానికి పూర్వం లబ్ధిపొందే వారని ఇప్పుడు మన దేశంలోని మతతత్వం పునాదులపై రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించి సంఘపరివార్ శక్తులు ఎన్నికల్లో గెలిచి మన పాలకులే ఆ పనిని చేస్తున్నారని ఖర్గే దుయ్యబట్టారు. బ్యాలెట్ పేపర్‌తో దేశంలో ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాలను మోసపూరితంగా ఓడించారని ఖర్గే వాపోయారు.యావత్ ప్రపంచం ఇవిఎంల నుంచి బ్యాలెట్ పేపర్ వైపుగా మారుతుంటే, ఇంకా దేశంలో ఇవిఎంలను వినియోగిస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇవిఎంలతో జరుగుతున్నదంతా మోసమేనని ఖర్గే ఆరోపించారు. యావత్ దేశంలోని యువతరం గళమెత్తి మాకు బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు కావాలి అని తప్పకుండా అంటారని మల్లికార్జునఖర్గే జోస్యంచెప్పారు. ఇవిఎంల గురించి మేం ప్రశ్నిస్తే, వాళ్లు నిరూపించమని అడుగుతారని కానీ నానాటి నమ్మకం పోతున్నదని అన్నారు. అధికార పార్టీకి లబ్ధి చేకూరేలా, విపక్ష పార్టీలకు నష్టం జరిగేలా వాళ్లు ఇవిఎంలలో మార్పులు చేయించుకున్నారు. మహారాష్ట్ర లాగే హరియాణాలో జరిగింది ఇలాగే అని ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై విమర్శలు చేశారు. ఓటర్ల జాబితాలను తప్పులతడకగా ఇష్టానుసారంగా తయారు చేస్తున్నారు. మహారాష్ట్రలో బిజెపికి 90 శాతం అసెంబ్లీ సీట్లు రావడం వెనుక మతలబు ఇవిఎంలే అని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ ఆ పార్టీకి అన్ని సీట్లు రానే లేదని గుర్తుచేశారు. ఇదంతా మోసం వల్లే సాధ్యమైందని ఆరోపించారు వాళ్లు ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు విమర్శించారు. మేం తప్పకుండా నిజాన్ని బయటపెడతాం,దొంగ తప్ప కుండా దొరుకుతాడు,మా న్యాయవాదులు, నాయకులు దానిపై పనిచేస్తున్నారనని, ప్రస్తుతం మనం రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు.

# దేశానికి గుర్తింపుకోసం జైనమతం విశేష కృషి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# అమరావతి రాజధాని ప్రాంతంలో క్రడా కొత్త భవనం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్డీఎ) నూతన కార్యాలయాన్ని అమరావతి ప్రాంతంలోకి మారుస్తున్నారు.ఇందుకోసం ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు.. సిఆర్డీఎ (క్రడా)ప్రధాన కార్యాలయాన్ని విజయవాడ నుంచి అమరావతిలోని రాయపూడి ప్రాంతానికి మార్చనున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సిఆర్డీఎ ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిర్మాణం మరో రెండు నెలల్లో పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంగణానికి మారితే రాజధాని పనుల పర్యవేక్షణ మరింత సులభతరంగా ఉంటుంది. ప్రాజెక్టు ఆఫీసుకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రీఫ్యాబ్రికేటెడ్ తరహాలో మూడు నిర్మాణాలు చేపడుతున్నారు. రాజధాని పనులు మొదలుకానున్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. పలువురిని డిప్యుటేషన్‌పై తీసుకుంటున్నారు. వీటిని వీలైనంత త్వరగా పూర్తి చేస్తే పురపాలక శాఖ అనుబంధ విభాగాలైన టిడ్కో, మెప్మా, తదితర వాటిని ఇందులోకి మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్నీ ఒకేచోట ఉంటే మెరుగైన పర్యవేక్షణ ఉంటుందని యోచిస్తున్నారు. గత ఏడాది అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని చూసి మార్పులు సూచించారు. ఈ మేరకు ఇటీవల సిఆర్డీఎ అధికారులు పలు నమూనాలు రూపొందించి ప్రజల ఓటింగ్ ద్వారా ఒకదానిని ఎంపిక చేసి, దాని ప్రకారం నిర్మిస్తున్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచి రాజధాని నగరంలో పారిశుద్ధం, వరదలు, ట్రాఫిక్, భద్రత, వాతావరణం, తదితర వాటిని పర్యవేక్షిస్తారు.భవిష్యత్తు అవసరాలకు సరిపోయేలా గత టిడిపి ప్రభుత్వ హయాంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన రాయపూడి వద్ద రూ.69 కోట్లతో పనులు ప్రారంభించారు. మొత్తం 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో డిజైన్ చేశారు. కార్యాలయంలో మొత్తం బిల్టప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు. 2.51 ఎకరాలలో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. రాజధాని ప్రాంతం సీఆర్డీఏకు కీలకం కావడంతో అమరావతిలోనే ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన. దీనికి తగ్గట్లు స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచిపోయింది. 2,3,4 అంతస్తులు సిఆర్డీఎ వినియోగించుకోనుంది. 5, 6 అంతస్తులు ఏడీసీఎల్‌కు ఉద్దేశించారు. ఏడో అంతస్తులో పురపాలక మంత్రి పేషీ, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి, డిటిసిపి కార్యాలయాలు ఉంటాయి. ప్రస్తుతం గ్లాస్ బిగింపు, ఎలివేషన్ పనులు సాగుతున్నాయి. లోపల ఉద్యోగులు, అధికారుల ఛాంబర్లు సిద్ధమవుతున్నాయి. కార్యాలయం వెనక వైపు యుటిలిటీ బ్లాక్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

# పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

>> గట్టిగా దృష్టి పెట్టాలన్నారు.ఎలా ఇవి రాబట్టాలో ఒక మంచి ఆలోచన చేయాలన్నారు.

**నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్**

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 202324 కంటే 2024 25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు. మనం నాణ్యమైన మద్యాన్ని వినియోగదారునికి అందస్తున్నామన్నారు.,ఎక్కడా బెల్టు దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు.నిబంధనలను పక్కనపెట్టి మద్యం ధరలు పెంచి అమ్మినా,బెల్టు షాపులు నిర్వహించిన నిర్మోహ్మాటంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# నేరాలను అరికట్టాలి

>> చాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాలయాలు, గృహ సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని తద్వారా నేరాలు నియంత్రణతో పాటు నేరాలు ఛేధించేందుకు అధికారులు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే మహిళలు ఫిర్యాదుదారులు పట్ల పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్లు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. హోంశాఖామంత్రి అనితకు శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖ తరపున దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికలను రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, ఇతర పోలీసు అధికారులు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి,విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ అంకిత సురాన, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్.వివేకానంద, వివి అప్పారావు, శేషాద్రి, రాంబాబు, భవ్యరెడ్డి, రాఘవులు, శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ ఇమ్మాన్యుయెల్ రాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లా యూనస్ సర్కారుకు భారత్ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** భారత్‌కు సముద్ర ప్రాంతం లేదని అందువల్ల బంగాళాఖాతంపై సమగ్రపర్యవేక్షణఅధికారాలు బంగ్లాదేశ్‌కే ఉన్నాయంటూ ఆదేశ కేర్‌టేకర్‌చీఫ్ మహ్మద్ యూనస్‌చేసిన వ్యాఖ్యలపై భారత్ భారీ షాక్ ఇచ్చింది. బంగ్లా ఎగుమతులకోసం 2020లో ఇచ్చిన ట్రాన్షిప్‌మెంట్ సదుపాయం రద్దుచేస్తూ కేంద్ర పరోక్ష పన్నులబోర్డు కస్టమ్స్ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2020 జూన్ 29న ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దుచేయాలనినిర్ణయించారు. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంటుందని వెల్లడించింది. 2020 ఉత్తర్వులప్రకారం బంగ్లాదేశ్‌కు చెందినెగుమతులు భారత్‌మీదుగా భూ,జల,వాయుమార్గాల్లో నేపాల్‌భూటాన్, మైన్మార్ వెళ్లేందుకు అనుమతి ఉంది. ఇపుడు దీనిని రద్దుచేయడం వల్ల బంగ్లాకు గట్టిషాక్ ఇచ్చినట్లయిందని నిపుణులు చెపుతున్నారు. టెక్స్‌టైల్స్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులు ఈ రద్దు ఎంతో మేలుచేస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక యూనస్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ కౌంటర్ ఇచ్చారు. బంగాళాఖాతలో భారత్‌కు పొడవైన తీరరేఖ ఉందన్నారు. చైనాలో పర్యటించిన తాత్కాలిక సారథి యూనస్ మాట్లాడుతూ భారత్‌లోని ఈశాన్యరాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమై ఉన్నందున బంగాళా ఖాతానికి మేమే సంరక్షకులమని ఇదొక పెద్దప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోందని, అందుకే మా దేశంలో పెట్టుబడులుప ఎట్టండని యూనస్‌చైనాను ఆహ్వానిస్తూవ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తదనంతరం బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్ వచ్చిన యూనస్‌ప్రధానిమోడీతో భేటీ కావడం అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింతవంటి అంశాలు చర్చకు వచ్చాయి.

## నాదెండ్ల తనిఖీలు

>> శాతం ఎక్కువగా ఉందని గమనించారు. కాకినాడకు చెందిన ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి 2021లో షాపు కేటాయించినట్లు తెలుస్తుంది. బియ్యంలో నాణ్యత లేదని వెంటనే షాప్ సీజ్ చేయాలనిమంత్రి నాదెండ్ల ఆదేశించారు. మరో నెల రోజుల్లోగా ఏపీ పౌర సరఫరాల శాఖ తరపున రేషన్ స్టోర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర సరులకును అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల ఆదేశాల మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని అధికారులు సీజ్ చేసారు.దుకాణదారుపై కేసు నమోదు చేసారు.

## గ్రీన్ సిగ్నల్

>> పాస్ బ్రిడ్జలు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందన్నారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గ తుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు.

## తెలంగాణ సిఎం రేవంత్‌పై మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్‌రెడ్డి తన ఎన్నికల హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోడీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్‌కు అలవాటుగా మారిందన్నారు.సిఎంపదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపిని అడ్డుకోవడం నెహ్రూ, ఇందిరా, రాజీవ్,సోనియా,రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్ల తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 10-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల త్రయోదశి రా1.02
పూర్వఫల్గుణి మ.12.26
వర్జ్యం రా.8.27 – రా.10.14
దు.ఉ.10.05-10.55, 2) మ.3.03-3.53
రాహుకాలం – మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ముఖ్యుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం

**కర్కాటకం :** బంధువులతో కలిసి సంతోషంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. నూతన వస్తులాభాలు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణలు లాభిస్తాయి.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం

**వృశ్చికం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శ్రమకు తగ్గిన ఫలితం కష్టమే.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు సేకరణ.

**మీనం:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఢిల్లీలో ఆ వాహనాలపై ఇక నిషేధమే..!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** వాహనదారుల గుండె ఝల్లుమ భారీ షాకిచ్చింది ప్రభుత్వం. పెట్రోల్, డిజీల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు, సీఎన్‌జీతో నడిచే ఆటోలపై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే అనగా వచ్చే ఏడాది(2026) ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. ఇంతకు ఈ నిషేధం ఎక్కడ అమలు కానుంది అంటే దేశ రాజధాని ఢిల్లీలో. వాయు కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న నగరాల్లో ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉంది. చలికాలంలో అయితే ఈ సమస్య మరింత పెరుగుతుంది. వాయు కాలుష్య సమస్య పరిష్కారం కోసం ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. త్వరలోనే ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2.0ని అమలు చేసేందుకు రెడీ అవుతోంది. దానిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది.

దీని ప్రకారం.. ఆగస్ట్ 15 , 2026 నుంచి ఢిల్లీలో కొత్త సీఎన్‌జీ ఆటోరిక్షాలను రిజిస్టర్ చేయవద్దని ఢిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిస్ట్ సిస్టమ్(డీఐఎంటీఎస్), ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్(డీటీసీ) ఆదేశాలు జారీ చేసింది. అలానే ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ ఆటోరిక్షాల పర్మిట్లను రెన్యూవల్ చేయవద్దని ఆదేశించింది. అంతేకాక పదేళ్ల దాటిన సీఎన్‌జీ ఆటోరిక్షాలను బ్యాటరీతో నడిచే వాహనాలుగా మార్చాలని సూచించింది. ఆగస్టు 15 తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలకు మాత్రమే అనుమతి ఉందని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

అలానే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌పై కూడా నిషేధం విధిస్తూ డీఐఎంటీఎస్, డీటీఎస్ నిర్ణయం తీసుకుంది. 2026, ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. అంతేకాక 2026, ఆగస్టు 15 తర్వాత సరుకు రవాణా కోసం వినియోగించే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌కు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్‌లు చేయడానికి అవకాశం లేదని స్పష్టం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య నివారణ చర్యల్లో భాగంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేద్దామని భావించే వారు ప్రభుత్వ నిర్ణయాల గురించి తెలుసుకుని.. నిర్ణయం తీసుకోవడం ఉత్తమం అంటున్నారు.

## వైద్యుల పర్యవేక్షణలోనే పవన్ చిన్న కుమారుడు



**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కి సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం అక్కడ జరిగిన అగ్నిప్రమాదంలో బాలుడి కాళ్లు, చేతులకు గాయాలు కావడం ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలో సింగపూర్ వెళ్లిన పవన్ ఆస్పత్రికి చేరుకున్నారు. మార్క్ శంకర్‌ను చూసిన అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని ఊపిరితిత్తుల్లో పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్య పరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని వైద్యులు పవన్‌కు తెలిపారు. మార్క్ శంకర్‌కు తొలుత అత్యవసర వార్డులో చికిత్స అందించిన వైద్యులు బుధవారం ఉదయం గదికి మార్చారు. మరో మూడు రోజులపాటు పర్యవేక్షణలో ఉంచి పలు పరీక్షలు చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు.

**పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జనసేన పూజలు....**

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని విజయనగరం జిల్లా రాజాంలోని జనసేన నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొగిరి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు. సింగపూర్‌లో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే.

# సొంతమైదానంలో చెలరేగిన గుజరాత్ టైటాన్స్

## 58పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ఓటమి




**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ఐపిఎల్ 2025లో 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ సునాయాసంగా విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 217 పరుగులుచేసి ప్రత్యర్థికి 218 పరుగుల టారెగట్ ఇచ్చింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. గుజరాత్ జట్టుకు వరుసగా ఇది నాలుగో విజయం కావడంతో జట్టు సంబరాల్లో మునిగిపోయింది. దీనితో ముందుగా గుజరాత్ టైటాన్స్ టేబుల్ టాపర్‌గా నిలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో గుజరాత్ ఆరుపాయింట్లతో ఉంటే ఈ మ్యాచ్‌గెలిచి టేబుల్‌టాపర్‌గా నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ 4 మ్యాచ్‌ల్లో 4 పాయింట్లుసాధించగా సంజుసామ్‌సన్‌కెప్టెన్సీలోని జట్టు గడచిన రెండుమ్యాచ్‌ల్లో విజయం సాధించి నాలుగుపాయింట్లు సాధించింది. మంచుప్రభావం ఉంటుందన్న కారణంతోకెప్టెన్ సంజూ శాంసన్ బౌలింగ్‌నిర్ణయించాడు. ఇక గుజరాత్ ఇన్నింగ్స్‌లో సాయిసుదర్శన్ 53 బంతుల్లో 8 ఫోర్లు, మూడు సిక్సరలతో 82 పరుగులుచేసి అద్భుతం సృష్టించాడు. మరోవైపు జోస్‌బట్లర్ 36 పరుగులతో ఆకట్టుకున్నాడు.షారుఖ్‌ఖాన్ 20 బంతుల్లో 36 పరుగులుచేయగా రాహుల్ తేవాటియా చివరిలో 12 బంతుల్లో24పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రషీద్‌ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులుచేసాడు. మొత్తంగా గుజరాత్ టాప్ ఆర్డర్, బిడిలార్డర్ బ్యాటర్లు మంచి ప్రదర్శనతో మ్యాచ్‌సులువుగా గెలిచింది. ఇక బౌలింగ్‌పరంగా రాజస్థాన్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే 4 ఓవర్లలో 53 పరుగులిచ్చి 2 వికెట్లుతసాడు. మహీశ్ తీక్షణ కూడా 54పరుగులు ఇచ్చి రెండు వికెట్లుతీసారు. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్‌తీసి కట్టుదట్టింగా బౌలింగ్‌చేసాడు.సంధీప్‌శర్మకు ఒక వికెట్ దక్కింది. రాజస్థాన్ బౌలింగ్ విభాగం ఎక్కువ విసిరిన వౌడ్‌బాల్‌లకు17 వైడ్స్‌సహా మొత్తం 18 ఎక్స్‌ట్రాలవరకూ ఉన్నాయి. ఆరార్‌పరిస్థితినిచూస్తే గుజరాత్‌కు బాగా కలిసివచ్చింది.

# ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎపి సరైన వేదిక

## - దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి కందుల దుర్గేష్

## - తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు.. ఎపికి రమ్మని ఆహ్వానాలు ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ



20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్‌లో పెట్టుబడిదారులతో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 810 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హోటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.





విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

# రాష్ట్రంలో చంద్రబాబు పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చారు

## - పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం - మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం పోలీసులకు పూర్తి స్వేచ్ఛన ఇచ్చాంని చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అవకాశాలు కల్పించారని, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సత్యసాయి జిల్లా పర్యటనలో పోలీసుల మీద చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని, ఆ విధమైన భాషను ఓ మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన సంస్కారం ఏమిటన్నది అర్థం చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా విడపనకల్లులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో కులాల మధ్య, మతాల మధ్య ఫ్యాక్షన్ చిచ్చు రేపుందుకు వైసిపి యత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక గ్రామంలో జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్.జగన్ ఆరోపించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ కక్ష సాధింపు చర్యలు లేకుండా రాజ్యాంగ పరిపాలన అందిస్తున్నారన్నారు. తప్పు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారని, తప్పు చేసిన వారిని జైళ్లకు కూడా పంపుతున్నామని, అలాంటి వారికి బెయిల్ కూడా రావడం లేదని ఆయన వెల్లడించారు.

# 270 కేజీల గంజాయి స్వాధీనం లారీ డ్రైవర్ అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9.(ప్రభాతవార్త)** ఏజెన్సీ ప్రాంతం నుండి 270 కేజీలు గంజాయి తరలిస్తుండగా బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ రూ. 13 లక్షల 50 వేలు ఉంటుందన్నారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్ విలేకరులకు తెలిపిన వివరాలు. గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో దివాన్ చెరువు జాతీయ రహదారి జీరో పాయింట్ సమీపంలో తనిఖీలు చేపట్టగా 270 కేజీల గంజాయి ఒక కంటైనర్ లారీలో ఉన్నట్లు గుర్తించారు. గంజాయి, లారీ సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసి విచారించారు. నర్సీపట్నం ఏజెన్సీ ప్రాతం నుండి హర్యానాకు గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. అయితే లారీలో మరో వ్యక్తి ఉన్నాడని అతను పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి సుమారుగా విలువ రూ. 13 లక్షల 50 వేలు, కంటైనర్ లారీ రూ. 30 లక్షలు ఉంటుందని చెప్పారు. బొమ్మూరు సిఐ పి. కాశీ విశ్వనాథం పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందనలు.

# మున్సిపల్ చైర్ పర్సన్ భానుప్రియపై వీగిన అవిశ్వాస తీర్మానం

## గైర్ హాజరైన ఆరు మంది వ్యతిరేక వర్గ కౌన్సిలర్లు



విజయ దుందుభి మోగించి అనంతరం విజయ సంకేతం చూపిస్తున్న ఎంపీ గురుమూర్తి రాంకుమార్ రెడ్డి, చైర్పర్సన్ భానుప్రియ

**వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్పర్సన్‌కు అనుకూలంగా 19 మంది సమావేశానికి హాజరై మద్దతు తెలిపారు. చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ప్రత్యర్థివర్గం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్పర్సన్, 15 వ వార్డు కౌన్సిలర్ అయిన దొంతు శారద నేతృత్వంలో చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టించాలని జిల్లా కలెక్టర్ కు 16 మందితో వినతి పత్రం అందజేయడం పాఠకులకు తెలిసిందే. అయితే 16 మంది కౌన్సిలర్లను దొంతు శారద చేయి జార్చుకున్నారు. నక్క భానుప్రియ అనుకూలంగా 19 మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుపల్లి రామ్ కుమార్ ఒడ్డి జోక్యం చేసుకొని 19 మంది కౌన్సిలర్లను కూడగట్టారు. మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. అయితే ముగ్గురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో ముగ్గురు దంతు శారదకు మద్దతు తెలిపారు. అయితే చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆరు మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. అవిశ్వాస తీర్మానం వీగిపోవడం ఆనందంగా ఉంది అనిచైర్పర్సన్ నక్క భానుప్రియ అన్నారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చొరవ వల్లనే నాకు మరల పదవి నిలిచింది అని ఆమె తెలిపారు. అవి శ్వాస తీర్మానం కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మురళీధర్, పాల్గొన్నారు. చైర్పర్సన్ భానుప్రియ కు రాంకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్యాల వద్ద ఎలాంటి సంగతులు రాకుండా డీఎస్పీ గీత, సీఐ ఏవి రమణ, ఎస్సైలు సుబ్బారావు, గోపి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నృసింహుని వసంతోత్సవాలకు వేదమంత్రాలతో అంకురార్పణ



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రంవేదమంత్రోచ్ఛరణలతో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా సాయంత్రం 6 గంటలకు అనుజ్ఞ, విష్వక్షేనారాధన, పుణ్యాహావచనం, ఆగ్నిఆరాధన,రక్షాబంధనం, మృత్సంగ్రహణం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉద్యానవనం నుండి పుట్టమన్ను తీసుకోని వచ్చి ఆలయ అర్చక స్వాములు,వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మద్య వసంతోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామివారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎఇ వినోద్, సిబ్బంది వెంకటసుబ్బయ్య,నరసింహా, హర్షా,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులున్నారు.

# వాడి, వేడిగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

## మంత్రి కొండపల్లి , చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటల యుద్ధం

**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇవాళ జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సరి కొత్త సంఘటన ఆవిష్కృతం అయింది... గత నాలుగేళ్ళుగా జరగని సన్నివేశాలు చోటు చేసుకున్నాయి.. మంత్రి కొండపల్లి,చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటలు తూటాల్లా పేలాయి..పెన్షన్ ల విషయంలో ఇరువురి మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ సమావేశంలో పెన్షన్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదల పై మంత్రి కొండపల్లి మాట్లాడుతూ వైసిపి హయంలోనే 10 లక్షల పెన్షన్లు తొలగించారని , జడ్పీ ఎలాంటి నిధులు కేటాయింపులు ఇవ్వలేదనిఅన్నారు. దీనిపై జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఎదురుదాడికి దిగారు. చైర్మన్ తో పాటు మిగిలిన సభ్యులంతా కూటమి ప్రభుత్వం పై దాడికి దిగారు.అసలు ప్రభుత్వం వచ్చి చేసిందేమిటని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చచెప్పారు. కాగా సమావేశంలో తాగునీరు, పెన్షన్లు, విద్యుత్, సరఫరాల శాఖ, డి ఆర్ డీ ఏ, డ్వామా, విద్యా శాఖ, హౌసింగ్ తదితర అంశాలపై చర్చ జరిగింది.

# 11 నుంచి శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో స్వర్ణముఖి నదీ ఒడ్డున వెలసిన శుకబ్రహ్మాశ్రమం లో ఈ నెల 11 నుంచి 16 వరకు 27వ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి, పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి వివరించారు. ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఉమ్మడి తెలుగురాష్ట్రల నుంచే కాకుండా కర్నాటకలోని పలు ఆశ్రమాల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరౌతున్నట్లు స్వామి వివరించారు. ఆశ్రమానికి విశేష స్పందన ఉందన్నారు. దేశ నలుమూలల నుంచి పేరెన్నిక గన్న పీఠాధిపతులు వస్తున్నారన్నారు. గురుదేవులు పూజ్య శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన, స్వామి 112 జన్మదినోత్సవం,75వ ఆశ్రమ వార్షికోత్సవం ఈ నెల 11 నుంచి 26 వరకు జరుగుతుందన్నారు.ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి సారధ్యంలో కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తీ పుణ్యక్షేత్రంలో ఆశ్రమంను విద్యాప్రకాశానందగిరి స్వామి ఏర్పాటు చేసి 74 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సంపూర్ణానందగిరిస్వామి వివరించారు. కాగా రాబోవు 75వ సంవత్సర కానుకగా నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ఈ వార్షికోత్సవ సభల్లో చర్చించటం జరుగుతుందన్నారు.ఇక ఆశ్రమం భక్తుల సేవల్లో తరిస్తుందన్నారు. వ్యవస్థాపకుల అభిమతం మేరకు చక్కటి కంటి ఆసుపత్రిని నిర్మించామన్నారు. ప్రతి నెల ఓ కుగ్రామంలోని గిరిజన కాలనీలో కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని స్వామి వివరించారు. ఈ ఏడాది వార్షికోత్సవానికి పీఠాధిపతులే కాకుండా ఆశ్రమ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారని వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు స్వామివివరించారు.5న 25 మంది యతీశ్వరులకు పూజలతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజు వారి కార్యక్రమాలు: ఆశ్రమంలో రోజు వారి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వామి వివరించారు. ఉదయం సుప్రభాతం, ధ్యానంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. 6గంటల వరకు మంత్రజపం, 7,30గంటల వరకు గీతాపారాయణం, 9 నుంచి 11 గంటల మధ్యమహాత్ముల ప్రవచనాలు, 11 గంటల నుంచి 12గంటల వరకుపూజ, హారతి, మధ్యాహ్నం 3 నుంచి 4గంటల మధ్య భజన సంకీర్తన తరువాత సత్యసాయి సేవా సమితి చే భజనలు సంకీర్తనలు నిర్వహించబడుతుందని వివరించారు. విద్యాస్వరూపాందగిరి స్వామి పర్యవేక్షణలో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు.

# పెనుబర్తి అంగన్‌వాడీలో పోషణ్ ఫక్వాడా

**పెనుబర్తి(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని గోనుపల్లి సెక్టార్ లోని పెనుబర్తి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాలతో సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులలో పోషణా లోపం లేకుండా వుండేందుకు ఈ పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు, చిన్నారులు,వారి తల్లితండ్రులు తదితరులున్నారు.

# కండలేరులో47.372 టియంసిల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 47.372 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1420 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

# సెల్లటూరులో ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ



**సెల్లటూరు(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** మండలలోని సెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాల మేరకు వేపినాపి సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య కంభాలపల్లి సచివాలయం పరిధిలోని సెల్లటూరులో ఈ ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. ఫోషకాహారం లోపం లేకుండా చూడటమే ఈ ఫోషణ్ ఫక్వాడా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు మంచి పోషకాహారం తీసుకోవాలి అన్న విషయాలను తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లులు,గర్భవతులు, బాలింతలు వున్నారు.

# రేషన్ కార్డు ఇకేవైసీ స్టేటస్‌కు ఈ నెల 30వ తేదీ వరకే గడువు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డే ప్రామాణికం, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్న పిల్లలను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులు వంటి విషయాలు తెలుస్తాయి. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి జాబితా ఇప్పటికే రేషన్ డీలర్ల వద్ద ఉంది. వారి వద్దకు వెళితే వివరాలు నమోదు చేస్తున్నారు. చిరునామా మారిపోయిన వారి పేర్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇలాంటి వారు ఆన్‌లైన్లో ఈకేవైసీ స్టేటస్ సొంతంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు.రేషన్ డీలర్/ ఎండీయూ వాహనంలో ఈ పోస్ యంత్రం ఉంటుంది. దానిలో మీ రేషన్‌కార్డు వివరాలు నమోదు చేస్తే సభ్యుల వివరాలన్నీ వస్తాయి. ఎరుపు రంగు గడియలో పేర్లు ఉంటే ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు. ఆకుపచ్చ రంగులో ఉంటే వారిది ఈకేవైసీ పూర్తయినట్లే. ఎరుపు రంగు గడిలో పేరు ఉన్న వారు వేలిముద్ర వేస్తే వారి ఈకేవైసీ పూర్తవుతుంది.

# ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ - జూనియర్ ఎన్టీఆర్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ అని జూనియర్ ఎన్టీఆర్ బుధవారం పోస్టు పెట్టారు. అగ్నిప్రమాదంలో గాయాలైన పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు ప్రస్తుతం సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మార్క్ కోలుకోవాలని కోరుకుంటూ సినీనటుడు ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. " సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ చిక్కుకున్నాడని తెలిసింది.


**మహాత్మా గాంధీ అంతర్రాష్ట్రీయ హిందీ విశ్వవిద్యాలయం**
(1997 యొక్క చట్టం నం.3చే పార్లమెంట్‌చే స్థాపించబడిన ఒక సెంట్రల్ విశ్వవిద్యాలయం)
పోస్ట్ హిందీ విశ్వవిద్యాలయం, గాంధీ హిల్స్, వర్ధా-442001 (మహారాష్ట్ర)
టెలిఫోన్ నం.: 07152-230901; వెబ్‌సైట్: www.hindivishwa.org

**నాన్-టీచింగ్ ఉద్యోగాల కొరకు ప్రకటన**
**(పరీక్షల యొక్క రిజిస్ట్రార్, ఫైనాన్స్ ఆఫీసర్ & కంట్రోలర్)**

ప్రకటన నం. MGAHV/03/2025 తేది : 25.03.2025

విశ్వవిద్యాలయంలో ప్రత్యక్ష నియామకం/డిప్యుటేషన్ ప్రాతిపదికన క్రింది ఉద్యోగాల భర్తీ నిమిత్తం యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా నిర్దేశిత నమూనాలో అర్హులైన భారతీయ పౌరుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి :

| ఉద్యోగం కోడ్ | ఉద్యోగం పేరు | 7వ CPC ప్రకారం పే మ్యాట్రిక్స్ | | ఉద్యోగాల సంఖ్య | ఉద్యోగాల కేటగిరీ |
|---|---|---|---|---|---|
| | | పే లెవెల్ | పే రేంజ్ | | |
| 1 | రిజిస్ట్రార్ | లెవెల్ - 14 | రూ.1,44,200-2,18,200 | 01 | UR |
| 2 | ఫైనాన్స్ ఆఫీసర్ | లెవెల్ - 14 | రూ.1,44,200-2,18,200 | 01 | UR |
| 3 | కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ | లెవెల్ - 14 | రూ.1,44,200-2,18,200 | 01 | UR |

ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు కొరకు చివరి తేదీ ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రకటన ప్రచురణ యొక్క తేదీ నుండి 21 (ఇరవై-ఒకటి) రోజులు. ఈ విషయమై సవరణ ఏదైనా, యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురింపబడుతుంది. **ఆన్‌లైన్ దరఖాస్తు నింపటానికి లింక్, ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రకటన ప్రచురణ యొక్క తేదీన అందుబాటులో ఉంటుంది.**

**ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క దాఖలు అత్యంత ఆవశ్యకం:** ఆన్‌లైన్ దరఖాస్తు యొక్క దాఖలు యొక్క చివరి తేదీ నుండి 10 రోజులలోపుగా పోస్ట్ ద్వారా (రిజిస్టర్డ్/స్పీడ్ పోస్ట్ మాత్రమే) దరఖాస్తు ఫారం యొక్క హార్డ్ కాపీ, సపోర్టింగ్ అనుబంధం(లు) మరియు ఇన్-సర్వీస్ దరఖాస్తుదారులచే అడ్వాన్స్ కాపీతోసహా యూనివర్సిటీకి చేరవలెను. విద్యార్హతలు, వయస్సు, అనుభవం, సర్వీస్ నిబంధనలు, జీతభత్యాలు, ఆవశ్యక అర్హతలు, మరియు దరఖాస్తు/ప్రోసెసింగ్ ఫీజు వగైరా సంబంధిత తదుపరి వివరాల కొరకు దయచేసి యూనివర్సిటీ వెబ్‌సైట్ www.hindivishwa.org వీక్షించండి.

CBC 21207/12/0001/2526 రిజిస్ట్రార్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నెం.04 నుండి 07/2025-26/ఎస్.ఇ/గి.స/డివి/ తేది: 07.04.2025
విశాఖపట్నం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ సర్కిల్, అరకు డివిజన్ పరిధిలో 04 పనులకు అంచనా విలువ: రూ.66.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు ప్రారంభ తేది: 11.04.2025 సా.4.00 గం. తరువాత. ఇతర వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.inలో చూడవచ్చును. ఫోన్: 0891-2783210.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, గిరిజన సంక్షేమము, విశాఖపట్నం
DIPR.No.16074/CL/Advt/1/1/2022-23, తేది: 09.04.2025



**నిందితుని యొక్క హాజరు కోరుతూ బహిరంగ ప్రకటన**
(సెక్షన్ 82 Cr.P.C. చూడండి)
ఇది ఇలా ఉండగా A.P. (533463), తూర్పుగోదావరి, తెలరేవు మండలం, కోరింగ పోలీస్ స్టేషన్, మాధవరాయునిపేట, R/o D7-226, **ఖండవల్లి శ్రీకాంత్** S/o ఖండవల్లి నాగేశ్వర రావు నిందితుడు న్యూఢిల్లీ, IGI ఎయిర్‌పోర్ట్ P.S. వద్ద IPC 420/467/471 సెక్షన్ క్రింద, FIR No. 548/2018లో చేసినట్టుగా నేరం (లేదా నేరం చేసినట్టుగా అనుమానితుడు) నా ముందు ఫిర్యాదు చేయబడింది మరియు సదరు **ఖండవల్లి శ్రీకాంత్** నిందితునికి ఆపై జారీ అయిన వారెంట్ ఆఫ్ అరెస్ట్‌కు అతడు దొరకలేదని తిరిగి వచ్చింది. ఇది అలా ఉండగా, సదరు నిందితుడు **ఖండవల్లి శ్రీకాంత్** తప్పించుకొని పారిపోయాడని (లేదా సదరు వారెంట్ యొక్క సర్వీస్ తప్పించుకోవటానికి తనంతట రహస్యంగా దాక్కున్నాడని) నాకు సంతృప్తి కలిగేటట్లు చూపించడమైనది. సదరు నిందితునిపై 82 Cr. P.C. సెక్షన్ క్రింద ప్రొసీడింగ్ ఈ కేసులో ఉపక్రమించబడింది. ఇందుమూలముగా సదరు నిందితుడు **ఖండవల్లి శ్రీకాంత్** న్యూ ఢిల్లీ IGI ఎయిర్‌పోర్ట్ P.S. వద్ద IPC 420/467/471 సెక్షన్ క్రింద FIR No. 548/2018 యొక్క నేరస్తునిగా సదరు ఫిర్యాదుకు సమాధానం ఇవ్వటానికి ఈ కోర్టు ఎదుట **17.05.2025**న హాజరు కావలసి ఉన్నది.
ఉత్తర్వుచే: శ్రీ ప్రణవ్ జోషి,
అడిషనల్ చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్-01,
02, గ్రౌండ్ ఫ్లోర్, మెయిన్ బిల్డింగ్,
పాటియాల హౌస్ కోర్ట్స్, న్యూఢిల్లీ
DP/4389/IGIA/2025



**FORM NO.14**
(See Regulation 33(2))
**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
**R.P. No. 115 of 2017 in OA No. 268 of 2014**
**Between:**
**Indian Overseas Bank, Krishnanagar Branch, Vijayawada, Rep. by its Chief Manager ...Certificate Holder Bank**
**Versus**
**M/s. V.B. Eco Tech Pvt Limited, rep. by its Directors S/Sri A.V. Sai Kumar, Abdul Raheem and P. Tirumala Babu & 3 Others ...Certificate Debtors**
**DEMAND NOTICE**
To
**Sri Abdul Raheem,** S/o. Sri Abdul Waris, D.No. 26-1-7A, 75 Feet Road, Opp. Old RK Theatre, Visakhapatnam. ...CDR-3
In view of the Recovery Certificate dt. 15.02.2017 issued in **O.A.268/2014** passed by the Presiding Officer, DRT, Visakhapatnam an amount of **Rs.1,18,56,956.16 ps. (Rupees One Crore Eighteen Lakhs Fifty Six Thousand Nine Hundred and Fifty Six and Sixteen Paise Only)** is due against you together with future interest @12.75% per annum with half yearly rests on the above said amount from 26.05.2014 till the date of payment / realization and also costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may may be taken for recovering the amount due.
You are hereby called upon to deposit the above sum within 15 days of the receipt of the notice, failing which the recovery shall be made as per rules.
**(GIVEN UNDER MY HAND AND THE SEAL OF THIS TRIBUNAL AT VISAKHAPATNAM ON THIS DAY 02nd FEBRUARY, 2019).**
**Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**



**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.
**E-PROCUREMENT SHORT TENDER NOTICE No.04/HOD/UG&F/ADCL/2025-26, Dt. 09.04.2025**
**Name of the work:** Greenery Refurbishment works of AP Secretariat with one month Maintenance at Velagapudi, Amaravati. **ECV: Rs.97.25 Lakhs.** The above bid can be downloaded on "ap-eprocurement" portal from **10.04.2025 to 16.04.2025, 3.00 PM** and due date for submission of Bid on **16.04.2025 up to 3.30 PM**, bid opening is on **16.04.2025 @ 4.00 PM.** Please refer to **www.apeprocurement.gov.in** for details. For any further clarifications Contact: **Sri. V.S.Dharmaja,** Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: **89777 50150.**
Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada.



**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)
**E-PROCUREMENT TENDER NOTICE**
Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| Sl.No | NIT NO | NAME OF THE WORK |
|---|---|---|
| 1 | 07/MAU61-ADMNOIS(INEU)/5/2025-IS,Dt:08.04.2025 | Supply & Installation of Trimble R980LT GNSS Rover Setup with Controller and Accessories (30 sets) for Lands Survey @ Amaravati" - Estimate Contract Value: Rs.3,41,25,000/-(Excl.of all taxes) |
| 2 | 08/CRDA-14023(34)/1/2025-ESM, Dt:08.04.2025 | Expression of Interest for Rejuvenation of waterbodies in Amaravati Capital City |
| 3 | 09/CRDA-14023(41)/3/2018-AEO-LSE1-APCRDA, Dt:08.04.2025 | Expression of Interest for Engagement of Consultant for preparation of Detailed Project Report (DPR) for Establishment of Integrated solid Waste Management facility in Amaravati Capital City. |

The bids can be downloaded on AP e-procurement portal from **10.04.2025** to **25.04.2025** up to **14:00 Hrs**. Due date for submission of Bid 25.04.2025up to 15.00 Hrs, Technical bid opening **25-04-2025@16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Commissioner, **APCRDA,** Vijayawada

వార్త

నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా, అది భక్తి కాదు, రాక్షసభక్తి. కనుకనే రావణాదులు నాశనమయ్యారు.

-బెర్నార్డ్ షా

# న్యాయ చికిత్స

ఏ వరికీ ఆట వస్తువు కాకుండా హుందాతనం కాపాడాల్సిన గవర్నర్‌గిరి ఇప్పుడు సుప్రీం ధర్మాసనం ముందు వెలవెలబోయింది. శాసన కర్తలు సభాముఖంగా తీసుకొచ్చే నిర్ణయాలను దాదాపుగా సమర్థించడమే గవర్నర్ పని. అలాకాకుండా శాసన సభా సంస్కరణలను బిల్లులను నెలల తరబడి తొక్కిపట్టి శాసనం అమలు కాకుండా చేయడంలో తమిళ నాడు గవర్నర్ ప్రవర్తించిన తీరును సుప్రీం ధర్మాసనం తప్పుపట్టింది. అంతేకాదు ఇన్నాళ్లూ తొక్కిపట్టి అటకెక్కించిన నిర్ణయాలన్నీ తక్షణమే అమలులోకి తెచ్చి ఆమోద ముద్ర వేయడం విశేషం.గతంలో గవర్నర్ అధికారాలపై చర్చించ డమే జరిగేది. కానీ ఈసారి అలాకాదు ఏకంగా గవర్నర్ ధోరణిని పక్కనపెట్టేశారు. రాష్ట్ర అసెంబ్లీ నుంచి వచ్చిన బిల్లులను పక్కకు బెట్టే వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీం స్పష్టంచేయడం విశేషం. బిల్లులో వైరుధ్యమంటే దాన్ని తిరస్కరించవచ్చు. అయితే తమిళనాడు విషయంలో గవర్నర్ విచిత్రంగా ప్రవర్తించారు. తిప్పి పంపనూ లేదు. ఏకంగా పది బిల్లులను గవర్నర్ రిజర్వులో ఉంచు కున్నారంటే పాలనా సంస్కరణల్లో తీసుకొచ్చిన మార్పులు అవసరమా? లేదా?వాటిని అమలు చేయలా? వద్దా అనే అంశంపై గవర్నర్ స్పష్టతనీయలేదని అర్థమవుతోంది. బిల్లులపై నిర్ణయం చెప్పకుండా తన వద్దనే ఉంచుకోవడమంటే అక్రమమైనందున న్యాయవ్యతిరేకమైనందున గవర్నర్ చర్యలను అనుమతించలేదు. సదరు బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియిరెన్స్ ఇచ్చినట్లు భావించాలని సుప్రీం హుకుం జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల పాత్ర చురుకుగా ఉండాలి. గవర్నరంటే ప్రభుత్వానికి ఓ స్నేహితుడిగా తత్వవేత్తగా ఉండాలేతప్ప రాజకీయ ప్రేరణతో పనిచేయరాదని హితవు పలికింది. గవర్నర్‌ల పాత్రపై ఆయా ప్రభుత్వాలకు పొసగని లక్షణాలుంటుంటాయి. వైరుధ్యాలు ఏర్పడిన సంగతులు ఈనాటివి కావు. అసలా గవర్నర్ వ్యవస్థే అనవసరమనే అభిప్రాయాలు దాదాపు 50,60 ఏళ్లుగా వ్యక్తమవుతున్నవే. ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రభుత్వానికి, పాలకులకు పొత్తు పొసగలేదు. అలా ఉన్నాయని ప్రభుత్వం ఎన్నడూ కావాలని గవర్నర్ వ్యవస్థను చిన్నచూపు చూడలేదు. కొంతకాలం క్రితం తెలంగాణలో గవర్నర్‌కు పాలకులకు మధ్య పంతాలు, పట్టింపులు వ్యవస్థ కొన సాగింది. ప్రస్తుతం సజావుగానే నడుస్తోంది. గవర్నర్‌లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది కనుక వారి మడుగులొత్తే వ్యవస్థగా గవర్నర్ వ్యవస్థను తన కన్నుసన్నల్లో కేంద్రం నడిపించుకుంటోందనే ఆరోపణలుండేవి. కొన్ని సందర్భాల్లో తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో స్థానిక పాలకులకు కేంద్ర పాలకులకూ మధ్య వైరుధ్య భావనలు ఉండడం, గవర్నర్‌లు కూడా వాటిలో మమేకమయ్యారా? అనిపించే విధంగా వారి ప్రవర్తన ఉండేది. ఇలా జరగడం ఇప్పుడేకాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలుండనే ఉన్నాయి. అయితే గత కొద్ది రోజులుగా పలు రాష్ట్రాల్లో పాలకులకు, గవర్నర్లకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిజానికి శాసనసభకు ఎగువన ఉండే గవర్నర్‌కు పాలకుల మీద కార్పణ్యం తెచ్చుకునే అవసరమే కాన రాదు. ఎందుకో దాదాపు 15యేళ్ల నుంచి గవర్నర్‌లపై పాలకులు సుప్రీం కోర్టు గుమ్మం ఎక్కాల్సి వస్తోంది. ఏది ఏమయినా ఈసారి మాత్రం గవర్నర్ వ్యవస్థ మీద పాలకులు ఎదురు తిరగడం సుప్రీం ధర్మాసనం ఎదుట తమ వాదనను కూలంకషంగా వినిపించడం, అదే స్థాయిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ అంశంపై తీర్మానం చేశారు.మంత్రిమండలి సలహామేరకు తనకు చేరే ఏ బిల్లునైనా రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల రోజులు మాత్రమేని ధర్మాసనం తేల్చేసింది.కానీ గవర్నర్ పదవితో ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే చర్యను ధర్మాసనం సమ్మతించలేదు. ఏకపక్ష చర్యగానే భావించింది. జస్టిస్ జె.బి పర్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పెండింగ్‌లో ఉన్న పది బిల్లులను గవర్నర్ ఆమోదం పొందినట్లే భావించాలని తీర్పుచెప్పింది. శాసన సభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ర్యాటిఫై చేసేందుకున్న గడవును అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. రాజ్యాంగంలోని 200 అధికరణం బిల్లులపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేయడమంటే రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థను గవర్నర్‌కు అవరోధించవచ్చుననే భాష్యం చెప్పుకోరాదన్నది వారి ఉద్దేశం. గవర్నర్ తమకు సంక్రమించిన కాలనిర్దేశిత వ్యవధుల్ని పాటించకపోతే తప్పనిసరిగా కోర్టులు 'న్యాయసమీక్ష' చేయాల్సి వస్తుంది. గవర్నర్‌కు ప్రత్యేక విచారణాధికారాలు ఏవీ లేవన్నది అదే అధికరణ స్పష్టంచేస్తోందని వెల్లడించారు. తొలిసారి సమర్పించిన బిల్లును పూర్తి సమాచారం కోసం తిప్పి పంపడం గవర్నర్ విధి కాని మరోసారి అదే బిల్లు ప్రభుత్వంనుంచి వస్తే అనుమతించడం తప్ప గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలులేవు. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని తేల్చనట్లయితే ఇప్పటికే మూడేళ్లుగా నాన్చివేతలో ఉన్న బిల్లులన్నీ మరోమూలకి చేరి ఉండేవి. కానీ సుప్రీం కోర్టు ఈ వ్యవహారాన్ని కొలిక్కితెచ్చి తమకున్న విశేషాధికారాలతో నిర్ణయం ప్రకటించేసింది. రాజ్యాంగం ఎంత ప్రయోజనకారియైనా దాని అమలు చేసేవారిని బట్టే అదెంటో తెలుస్తుందని డా.అంబేద్కర్ సూక్తిని సుప్రీం కోర్టు తన తీర్పులో ఉదహరించింది.గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కట్టుబడే ఉండాలన్న ఒకే ఒక సూచనతో సుప్రీం గవర్నర్ పాత్ర గురించి విశ్లేషించగలగడం ఇకపై పాలకులకు గవర్నర్‌కూ మధ్య ఇలాంటి వైరుధ్యాలు తలెత్తవని ఆశిద్దాం.

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప, జ్ఞానం అతని కోసం అన్వేషించదు.



పాస్కల్

# ప్రజావాక్కు



### ట్రంప్ దెబ్బకు కంపించిన మార్కెట్

నిన్న ప్రపంచ మార్కెట్ ఏనుగులు కుమ్మేసిన అరటి తోటలా తయారైంది. ఒక్క భారత్ స్టాక్ మార్కెట్‌లోనే పదమూడు లక్షల కోట్ల రూపాయల మేరకు మదుపరులు నష్టపోయారు. మిగతాదేశాల పరిస్థితి కూడా ఇదే. కోవిడ్ తర్వాత మార్కెట్ ఈ రేంజ్‌లో నష్టపోవడం ట్రంప్ నిర్ణయాలప్రభావమే.ఆయన సొంత దేశంకూడా ఇలానే నష్టాన్ని చవిచూసింది. అమెరికాలో పలుచోట్ల ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. బ్లాక్ మండేగా చరిత్రలో నిలిచిపోయేలా నిన్నటి మార్కెట్ దివాళాకు కర్త, కర్మ, క్రియగా ట్రంప్ ఒక్కడే నిలవడం విశేషం. అయినా అందుకు ఆయన గర్వపడినట్టే ఉన్నారు. మళ్లీ చైనాను బెదిరిస్తున్నారు. మరిన్ని సుంకాలు ఆ దేశపు ఎగుమతులపై పెంచుతానంటూ. అమెరికా మొదలెట్టిన సుంకాలపెంపు, వాటికి ప్రతిగా పలుదేశాలు తలపెట్టిన ప్రతీకార సుంకాల పెంపుతో వాణిజ్యం ఒడిదుడుకులకు లోనయింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### రుణ యాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువ్వవడ్డీ,ఎలాంటి షూరిటీఅవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులోపడిపోతున్నారు. ఋణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీవిధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలుచేస్తున్నారు. ఒకవేళ వడ్డీనీ సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసి అసభ్యకర, విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ఇటువంటి వేధింపులకు తట్టుకోలేక కొంతమంది మహిళలు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కుడా ఉన్నాయి.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

ఈ రోజుల్లో యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై, ద సీక్రెట్, ది అల్ కెమిస్ట్, ఆటమిక్ హాబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి. తెలుగుగీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి.గొప్పవ్యక్తులఆత్మకథలుచదవాలి. పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి.

-పి. నర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి

జాతీయ దర్యాప్తుసంస్థ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని 2013 ఫిబ్రవరిలో దిల్‌సుక్ నగర్ జంట పేలుళ్ల నిందితుల అర్జీలను తెలంగాణా రాష్ట్రహైకోర్టును తిరస్కరించి బాంబుదాడికి పాల్పడి పద్దెనిమిది మంది మరణానికి, అనేక మంది గాయపడడానికి కారణమైన అయిదుగురికి ఉరిశిక్ష వేయడం న్యాయం, ధర్మ సమ్మతమే.దేశాన్ని అస్థిరతచేయడానికి అనేకఉగ్రవాద సంస్థలు పుట్టుకొస్తున్నాయి. ఈపేలుళ్లకు చెందిన సూత్రధారిగా చెప్పబడుతున్న కర్ణాటకకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోయి తలదాచుకున్నాడని వార్త. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టులో సవాల్ చేయడానికి దోషుల తరఫు న్యాయవాదులు తయారుగాఉన్నారు.అక్కడ ఇంకెంతకాలం గడుస్తుందో. కాలాయాపన చేయడం మన కోర్టులకు అలవాటే. ఆలస్యమైనా హైకోర్టు తీర్పుమిక్కిలి హర్షించదగినది. పరాయి దేశాల దాడుల కంటే దేశంలోని ఉగ్రవాద సంస్థల వల్ల ముప్పు ఎక్కువై శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎప్పటికి అప్రమత్తతో ఉండాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### స్థానికులకే ఉద్యోగాలు

అమెరికా తమ స్వీయ పొరపాట్లతో తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నది.అమెరికాలో వలసదారులను పంపాలని స్థానికత కలిగిన జనానికి ఉద్యోగాలు ఇవ్వాలి అని ట్రంప్ వేసిన పన్నాగం రివర్స్ కొట్టింది. అక్కడ స్థానికులు ఆందోళన బాట పట్టడం ట్రంప్‌కు మింగుడు పడకపోగా ఆహార పదార్థాల రేట్లు నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. ఇప్పుడు అమెరికా ట్రంప్ చేయాల్సిందేమిటి అక్కడి పౌరులకు స్వేచ్ఛను కల్పించడమే. ఏ దేశమైన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగాభావించిముందుకుపోవాలి.అయినాఅమెరికా వలసదారులకష్టాన్నివాడుకొనిఅభివృద్ధిచెందిందిఅని గుర్తుంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### స్టడీ మెటీరియల్ సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ కళాశాలలోని లెక్చరర్‌లకు వివిధ గురుకులల్లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలోని లెక్చరర్లకు వారి సబ్జెక్టులను బట్టి స్టడీ మెటీరియల్ రూపొందించాలి. ఆడియో వీడియోలను కూడా రూపొందించాలి. ఈవేసవి సెలవుల్లో సబ్జెక్ట మెటీరియల్ రూపొందించాలి. దృష్టిలోపం కలిగిన లెక్చరర్లకు రీడర్ అలవెన్స్ పెంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇల్లు, ఒళ్లు గుల్ల.. తాగుడు మానడం కల్ల!

**ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయంపైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపిం చడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజాని కి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెలకట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు.**



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. వేసవిలో తాగునీరుకు కొరతుంది కానీ మద్యానికి కొరతనేది లేదు గాకలేదు. 'కవితకేదీ కాదు అనర్హం' అని ఓ కవి అన్నట్లు మద్యం తాగుడు కెవరు కారు అనర్హం అన్నట్లుగా మారింది నేటి పరిస్థితి. తెలంగాణ సబ్బండ జాతి ఆర్థిక పరిస్థితితో సంబంధమే లేదు. (ఏదో కొద్ది మంది తప్ప). అందరి దారి ఆ(మద్యం)వైపే అన్నట్లుగా ఉంది. మద్యం షాపుల ముందు మాత్రం నిబంధనల బోర్డులు పేరుకే వేలాడుతుంటాయి. అంతేకాదు పాలనకు ధనం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఇంధనం కూడా ఇదే అనేది ఎవరు కాదనలేని వాస్తవం.పల్లె నుండి పట్నం వరకు వాడ వాడలా గల్లి గల్లీలో మద్యం షాపులు స్వాగతిస్తూనే ఉంటాయి. ఇందులోనూ రాయితీల వల విసిరి అమ్మకాలు పెంచుకోవడం, దేవతల పేరుతో షాపులు పెట్టి ఆకర్షించుకోవడంలో మార్గాలు అనేకం. పొద్దస్తమానం, రాత్రింబవళ్లు మద్యం విక్రయాలకు విరామం ఉండదు. దీనితో బలిసినోడు క్లబ్బుల్లో, బారుల్లో బొర్ల బట్టే, పేదోడు చీప్ లిక్కర్ తాగి ఇల్లు, ఒళ్లు, మరిచి చిందులేయ బట్టే!. అలా ఆరోగ్యాన్ని లెక్కచేయక సమాజంలోని అన్ని వర్గాల (కొందరుమినహా) పరిస్థితి ఎంతగా తయారైందంటే!. పుట్టుక చావు, పెండ్లి పేరంటం, శుభ అశుభ కార్యమేదైనా మద్యం (మందు) తాగాల్సిందే, తాగి ఊగాల్సిందే. అది లేకపోతే ఆ కార్యాలకు విలువే లేదు అన్నట్లుగా సమాజం తయారైంది. దీనికి వ్యక్తుల బాధ్యత, పాలకుల బాధ్యత లేదా! పాలితులు, పాలకులు ప్రజారోగ్యం గురించి పట్టించుకునే నాధుడే లేదు. దీనికి బానిసై ఎన్నో కుటుంబాలు, ఎంతోమంది జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయి, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రధానంగా యువత జీవితాలను నిర్వీర్యం చేస్తోంది. అలాగే సమాజంలోని అక్రమాలకు, దుర్మార్గాలకు, హత్యలకు, హత్యాచారాలకు, దోపిడికి, ప్రయాణ ప్రమాదాలకు వెరిసి సమాజాన్ని చీడ పీడలా పట్టిపీడిస్తున్న ఈమద్యాన్ని నియంత్రిం(నిర్మూలిం)చకపోగా ఎవరు పట్టనట్టుగా ప్రవర్తిస్తున్న తీరు అమానుషం కాదా?అయినా నిర్లజ్జగా మద్యం అమ్మకాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఈ పాపంలో గత, నేటి పాలకుల పాత్ర అన్నట్లుగానే ఉంది. అలా అమ్మితేనేకదా రాష్ట్ర ఆర్థిక ప్రగతి పరుగులు తీసేది అని చెప్పకుండానే ఒప్పుకుంటున్నారు. తాడిచెట్టు తల్లి కాదు/ తాగినోడు మొగుడు కాదు/ ఈత చెట్టు ఇల్లు కాదు/ ఇవ్వనోడు దేవుడు కాదు/ ఓ గువ్వల చెన్న అనే.. ఈ యదార్థ మౌఖిక గేయం పట్టించుకోవడం లేదు నేటి ఆధునిక సమాజం. 2015 నుంచి తెలంగాణ లిక్కర్ ఆదాయ వివరాలుచూస్తే 2015-16 సం. ఆదాయం (కోట్లు)రూ.12,706.35, 2016-17సం.రూ.14,184.83 2025-26సం.రూ.60,000.00 కోట్ల(టార్గెట్)గా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు వెళ్లతోంది. దక్షిణ భారతదేశంలో మద్యం విక్రయాల్లో తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్‌ఐపీఎఫ్పీ) ప్రకారం రాష్ట్రంలో గతేడాది ఒక్కోవ్యక్తి సగటున మద్యంకోసం రూ.1,623ఖర్చుచేశారు. నేటిప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మార్చుతామని ఎన్నికల ముందు నేతలు అనేక సభల్లోచెప్పారు. కానీ వీరి పాలనలో కూడా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు పెరిగాయే తప్ప తగ్గలేదు. పైగా రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపుల సంఖ్య కూడా పెరిగిందని చెప్పున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని ఆశిస్తున్నదే



తప్ప ప్రజల ఆరోగ్యాన్ని, వారి ఆర్థిక స్థితిగతులనుచూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు మద్యం తీసుకోవద్దని ఆరోగ్యాలు పాడు కాకుండా కాపాడుకోవాలని ప్రకటనల ద్వారా ప్రచారం చేస్తూ,మరోవైపున దాని వినియోగాన్ని పెంచుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ద్వంద్వ విధానంపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్లో20శాతం (60వేలకోట్లు) ఆదాయం మద్యం ద్వారా రాబట్టాలని సర్కారు నిర్ణయించింది. గత ఏడాది ఈ రూపంలో రూ.39,500 కోట్లు ఆదాయం సమకూరగా ఈసారి మరో 20 వేల కోట్ల వరకు అదనంగా లిక్కర్ ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ మేరకు ఆబ్కారీ శాఖ ఆదాయ వనరుల పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. ధరల నిర్ణయ కమిటీ సిఫారసులకు తీసుకున్న ఆశాఖ మూడు ప్రతిపాదనలను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తుంది. ధరల పెంపు, కొత్త కంపెనీలకు అనుమతి, సాధారణ బార్ల తోపాటు ఎలైట్ బార్లు వైన్స్‌ల సంఖ్య పెంచాలని ప్రతిపాదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,620మద్యం దుకాణాలు, 1000కి పైగా బార్లు, క్లబ్బులు టూరిజం హోటళ్లు ఉన్నాయి. 12,769 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కోగ్రామంలో అధికారికంగా ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. మొత్తంగా చూస్తే తెలంగాణ వ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా బెల్టుషాపులు ఉంటాయని గణాంకాలు చెప్తున్నాయి. వీటి ద్వారా ఖజానాకు అన్ని శాఖల కంటే ఎక్కువ మొత్తం ఆదాయం సమకూరుతుంది. గత పదేండ్లలో దాదాపు రూ.2.5 లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచిసర్కారుకు వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టిపెట్టింది.అందుకు సంబంధించి తగుచర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పైన నిర్ణయించిన మేరకు ధరలతోపాటు వైన్స్, బార్లసంఖ్య పెంచడం కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వాలనే మూడు ప్రతిపాదనలు సర్కారు నిర్ణయంమేరకు గతంలో బీర్లపై 15శాతం ధరలను ఆబ్కారీశాఖ పెంచింది. 5శాతం పన్నులతో కలుపుకొని 19 శాతం వరకు బీర్లపై ఆదాయం రానుంది. అలాగే లిక్కర్‌పై 20నుంచి 25శాతం పెంచనుంది. ఇదిలా వుంటే తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త లిక్కర్ బాండ్లకు నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలోఉన్న 2,620 మద్యం దుకాణాలు,1000పైగా బార్ల సంఖ్యను 25 శాతం వరకు పెంచాలని ప్రతిపాదించారు. అలాగే గుడుంబా, గంజాయి నియంత్రణ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు సర్కార్‌కు నివేదించారు. వీటిని అరికడితే గ్రామీణ ప్రాంతాల్లో చీప్‌లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. ఇలా జిల్లాలవారీగా ఆబ్కారీశాఖ అధికారులకు ప్రతినెలా నిర్ణయించిన టార్గెట్లను చేరుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిపాదించారు. ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయం పైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపించడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజానికి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెల కట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు. •

# సహజ సురక్షిత వైద్యం హోమియో!

రామ కిష్టయ్య సంగన భట్ల

హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటారు. నేడు ప్రపంచంలోని వందకు పైగా దేశాలలో హోమియోపతి వైద్యపద్ధతిని అనుసరిస్తున్నారు. హోమియోపతి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నదేశం భారతదేశం. మలేరియావ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందువాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏవిధంగా నివారిస్తుందో తెల్సుకోవాలనుకున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషధమైతే ఆరోగ్యవంతునిలో ఒకవ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషధం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసుకున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్యవిధానానికి హోమియోపతిగా నామకరణం చేశాడు. హోమియోపతి అనేది గ్రీకు పదాల హోమియో నుండి ఉద్భవించింది. ఒక పదార్థం ఏబాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగావాడాలి అన్నది హోమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హోమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్యవిధానం, ఇది వ్యాధి మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్సచేయగలదు. హోమియోపతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు. బయటకి కనిపించే లక్షణాలకు మూల హేతువు ఏదో వాటిమీద పని చేస్తాయి.ఉదాహరణకు జ్వరం, దగ్గు మొదలైనవి బయటకి కనిపించే లక్షణాలు. ఈ లక్షణాలు పొడ చూపగానే వాటిని వెంటనే అణచిపెట్టటానికి మందు వేసుకుంటే అసలు కారణంపై ప్రభావంచూపి, నయం కాగలదని ఆధునిక వైద్య శాస్త్రం కూడా అంగీకరిస్తుంది. హోమియోపతి మందులు ప్రకృతిలో లభించే మూలాల నుండి తయారు చేయబడతాయి. హోమియోపతి అనేది సురక్షితమైన, సున్నితమైన సహజమైన వైద్యం, హానిమన్ కనిపెట్టిన వైద్య సూత్రాలు నాలుగుఅవి 1.సారూప్య ఔషధ సిద్ధాంతం,2.దీర్ఘ వ్యాధుల చికిత్స (మయాజమ్స్),3.ఔషధాలను పొటెన్సీలుగా మార్చు ట (పొటెంటైజేషన్), వ్యాధితీవ్రతను బట్టి ఎంత పొటెన్సీలో మందును ఇవ్వాలి, 4. డోసులను ఎప్పుడు ఎక్కడఎలాగ ఎన్ని ఇవ్వాలి. ప్రపంచంలోని వైద్యవిధానాలలో అల్లోపతి అనే ఆధునిక వైద్యం (ఇంగ్లీషు వైద్యం) మొదటి స్థానం ఆక్రమించింది. దాని తర్వాత ఆయుర్వేద, హోమియోపతి, యునాని, నేచురోపతి, ఆక్యుపంక్చర్ ఇలా అనేక వైద్య విధానాలున్నాయి. హోమియోపతి వైద్యం 2వ స్థానంలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ హోమియోపతి వైద్యాన్నిరెండవ అతి పెద్ద వైద్యవిధానంగా గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా,రెండు వందల మిలియన్ల మందికిపైగా హోమియోపతిని రోజూ వైద్యంకోసం ఉపయోగిస్తారు. ఈ చికిత్సావిధానం స్విట్జర్లాండ్, పాకిస్థాన్, మెక్సికో, ఇండియా, చైనా వంటి అనేక దేశాల జాతీయ ఆరోగ్య పద్ధతుల్లో పొందుపరచబడింది. 66దేశాల్లో ఈ హోమియోపతి వైద్యం ప్రాచుర్యంలో వుండగా, భారతదేశ జనాభాలో 38 శాతం ప్రజలు ఈవైద్యాన్ని పొందుతున్నారు. భారత దేశంలో వంద మిలియన్ల మంది వ్యక్తులు వ్యాధులను నయం కాగలవనే విశ్వాసంతో హోమియోపతి వ్యవస్థపై ప్రత్యేకంగా ఆధారపడుతున్నట్లు ఒక నివేదిక చెపుతోంది. ప్రస్తుతం రెండు లక్షల వేలకు పైగా రిజిస్టర్డ్ హోమియో వైద్యులు ఉన్నారు. హోమియోపతి భారత దేశంలోఅత్యంత ప్రాచుర్యం పొందిన వైద్యవ్యవస్థలలో ఒకటి, వాస్తవానికి, ఆయుష్ (ఆయుర్వేదం, యోగా ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ,హోమియోపతి) సేవలలో రెండవది.అకాడెమిక్ హోమియోపతి ఇన్స్టిట్యూట్స్ ఆయుష్ కాలేజీలలో 35.8శాతం, హోమియో పతి ప్రాక్టీషనర్లు మొత్తం ఆయుష్‌లో 37 శాతం ఉన్నారు. మన దేశంలో హోమియోపతిలో అతి పెద్ద ఔషధ తయారీవ్యాపార రంగంగా ఉంది.గొంతునొప్పి, మైగ్రేన్లు, చెవి ఇన్ఫెక్షన్లు, జలుబు వంటి తీవ్రమైన రోగాలను ఉబ్బసం వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో పరిష్కరించడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతారు. •

# సుంకాలతో ఆర్థిక మాంద్యం ఏర్పడనుందా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్టాక్ మార్కెట్లన్నీ ప్రపంచ కుబేరుల చేతుల్లో ఉన్నప్పుడు, ప్రజలకు ఆదాయాలు, ఉపాధి అవకాశాలు, కొనుగోలు శక్తి లేనప్పుడు అశేష ప్రజానీకానికి సంబంధం లేని సంపద కొద్ది మంది చేతుల్లో ఉండడం వలన ఆర్థికవ్యవస్థలో సార్థక డిమాండ్ లేక సప్లై డిమాండ్ల మధ్య అసమతల్యం ఉన్నప్పు డు ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ నేడు బిలియనీర్ల కోటీశ్వరుల మయం. వీరి మధ్య పోటీతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఆర్థిక మాంద్యంలోకిపోతున్నది. రాజ కీయాల్లో వీరే ఉత్పత్తి కార్యక్రమాల్లోనా వీరే. ప్రపంచ ఆర్థిక శక్తులుగా వీరే. ఇంక ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి. ఈ బిలియనీర్లను ఎలా ఉపయోగించుకోవాలి అనేది ప్రపంచ నాయకుల ఆరాటం. ప్రజలకు ఏమి ఇస్తున్నాము అనే రోజు లులేవు. వీలైతే ఈ ప్రపంచ నాయకులే బిలియనీర్లవుతారు. కొద్ది మంది చేతుల్లోకి సంపద పోతున్న స్థితిని కల్పించింది నేటి పాలకుల ఆర్థికవిధానాలు.డెమోక్రసీ నేడు ప్రపంచంలో ప్లూటోక్రసిగా ఉన్నది. ప్రపంచ జిడిపిరీత్యా అమెరికా 25 శాతం వాటా కలిగి మొదటి స్థానంలోనూ 20శాతం వాటాతో చైనా రెండవ స్థానంలోనూ అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశంగా ఉన్నాయి. పది మిలియన్ డాలర్ల అనగా 87 కోట్ల రూపాయలు మించి ఆదాయాలుంటే వారిని అధికసంపన్నులుగా కోటీశ్వరులుగా గుర్తించి 2024లో నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ నివేదిక ప్రకారం అమెరికాలో 905413 మంది కోటీశ్వరులు మొదటి స్థానంలో ఉండగా చైనాలో 471634మంది రెండవ స్థానంలో, జపాన్లో 122119 మంది మూడో స్థానంలో, నాలుగో స్థానంలో ఇండియా 85698మంది కోటీశ్వరులు ఇలా వరుసగాజర్మనీ కెనడా బ్రిటన్ ఫ్రాన్స్ ఆస్ట్రేలియా హాంకాంగ్ మొదటి పది స్థానాల్లో అధిక సంపన్నులుగా ఉన్న దేశాలుగా ఉన్నాయి. హురున్ బిలియనీర్ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడిగా నిలిచారు. 78ఏళ్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 500 బిలినియర్ల జాబితాలో అగ్రస్థానంలోనిలిచారు. అమెరికాలో 2024నాటికి 770మంది బిలియనీర్లుఉన్నారు. వీరిలో 96మంది కొత్తగా వచ్చిన చేరారు. చైనాలో 823 మంది ఉంటే రెండోస్థానంలో అమెరికా ఉంది.284 మంది బిలియనీర్లతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. సంపద కేంద్రీకరణతో ప్రపంచమంతా ఆకలికేకలు మారుమోగుతుంటే ప్రపంచ ధనిక దేశాలలో నెంబర్‌వన్‌గా ఉన్న అమెరికాకు ఇప్పుడు ఆర్థిక స్వాతంత్రం వచ్చిందట. ప్రపంచవ్యాప్తంగా కోటీశ్వరులలో 40శాతం మంది అమెరికాలోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో25శాతం అమెరికా అగ్రరాజ్యందే. 2024లో అమెరికా వాణిజ్యలోటు 918బిలియన్ డాలర్లు. ఈ వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాలపై అధిక మోతాదులో టారిఫ్స్ విదిస్తున్నారు. వెనుకబడిన దేశాలపై వీటి ప్రభావం ఉద్యోగిత,



ఉత్పత్తులపై,పరిశ్రమలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలను ఆరంభించినట్లయింది.చైనా,కెనడా పలు యూరప్ దేశాలు సైతంప్రతీకార సుంకాలను ప్రకటించినాయి. ఫలితంగా పలుదేశాలలో ముఖ్యంగా అమెరికాలోఆర్థికమాంద్యం ఏర్పడుతుందా అని అనుమానాలున్నాయి.ముఖ్యంగా భారత దేశంలో కీలకరంగాలపై ఈ ప్రభావం పడింది. మన దేశ ఎగుమతులపై సుంకాలు పెంచడం వలన భారత్ ఎక్కువగా ఎగుమతి చేయలేం. కావున మనదేశంలో ఉత్పత్తులు తగ్గించుకోవాలి. ఫలితంగా ఉన్న ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగిత పెరుగుతుంది. ప్రజల ఉత్పాదక తగ్గి ఆదాయాలు పడిపోయి ఆదాయ అసమానతలు పెరిగిపోతాయి. మ్యాను ఫ్యాక్చరింగ్ రంగం కుదేలవుతుంది. 2023లో చైనా మన దేశం నుండే ఎక్కువగా వస్తువులు దిగమతి చేసుకోగా తర్వాత స్థానంలో అమెరికా ఉండేది.2024 డిసెంబర్ కల్లా భారత్ ఎక్కువగా అమెరికాకు వస్తువులు ఎగుమతిచేసి చైనా నుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవడం జరిగింది. 2023-24లో అమెరికాతో మనకువిదేశీ వాణిజ్యం మిగులు 36.8 బిలియన్ డాలర్లుగా ఉండేది. ఇంజినీరింగ్ వస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, రత్నాలు ఆభరణాలు,మందులు ఔషధాలు ఎగుమతి జరిగేవి. నేడు అమెరికా అధ్యక్షుడు భారత్ పై కూడా సుంకాల విధించడంవలన భారత్ నుండి రొయ్యలపై సుంకం ఏకంగా మూడు నుంచి 26 శాతానికి పెంచినారు. ఫలితంగా క్రాప్‌హాలిడే ప్రకటించాల్సి దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్టీల్ ఎగుమతులు దెబ్బతినడం ఖాయం. ముఖ్యంగా సూక్ష్మచిన్న,మధ్య తరహా పరిశ్రమలలో తయారయ్యే గార్మెంట్స్ హ్యాండీక్రాఫ్ట్స్ ఎగుమతులు తగ్గిపోయి భారీస్థాయిలో నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు ఎగుమతులు ఈ సుంకాలవలన గణనీయంగా తగ్గిపోతాయి.ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు ప్రధానంగా దెబ్బతింటాయి. ఇప్పటివరకు ఫార్మా క్యాపిటల్‌గా పేరుగాంచిన భారత్, ఆ పేరు కోల్పోవాల్సి వస్తుంది. పెంచిన సుంకాలు అమలులో కావడంతో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా స్టాక్‌మార్కెట్ల అన్ని పడిపోయాయి. 2008 తర్వాత ఇలా జరగడం మొదటిసారి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం వంద దేశాలపైనే కాకుండావేల కోట్ల ఆదాయం ఉన్న సంపన్నులపైనా పడింది. రెసిప్రోకల్ టారిఫ్ కారణంగా అంతర్జాతీయ అనేక దేశాల మార్కెట్లతో పాటు అమెరికా మార్కెట్లలోనూ కుదుపులు ఏర్పడ్డాయి. దానివల్ల ప్రపంచ సంపన్నులు కూడా తమ సంపదలో భారీ నష్టాలను చూడక తప్పలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచంలోని 500 మంది అత్యంత సంపన్నులకు టారిఫ్ ప్రభావం వల్ల 208బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఇది గడిచిన 13 ఏళ్లకాలంలోనే అత్యధిక నష్టమని బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ సైతం ఈనష్టాన్ని ఎదుర్కొనక తప్పలేదు. ఆదాయ అసమానతలు పెరిగి సంపద కొంతమంది చేతుల్లోకిపోవడం వలన మిలియనిర్లో బిలినియర్లు కావచ్చుగాని, ట్రంపులాంటి పాలకుల వాణిజ్య విధానాలతో నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యం లోకిపోతున్నాయి. •

# వక్ఫ్ సవరణ చట్టం ఎన్డీయే చారిత్రక విజయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** దేశవ్యాప్తంగా ఎంత నిరసనలు వెల్లువెత్తినా, విపక్షాలు గగ్గోలుపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపడం దానిని పక్కన పెట్టడానికి ఒక సూక్ష్మమైన మార్గం అని కొందరు ఊహించినప్పటికీ, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) పార్లమెంటులో చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. అయితే, ఈ విజయాన్ని ఎలా అంచనా వేయాలి? ఈ చట్టం ఆర్టికల్ 370 మరియు 35 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం మరియు గత దశాబ్దంలో ప్రవేశపెట్టబడిన అనేక ఇతర సంస్కరణల కంటే చాలా ఎక్కువ మందిని మరియు సంస్థలను ప్రభావితం చేస్తుందని చెప్పడం అతిశయోక్తి కాదు. దురదృష్టవశాత్తు, 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం చివరి నెలల్లో సవరించబడిన వక్ఫ్ పర్యావరణ వ్యవస్థ, రాష్ట్రం యొక్క అధికారం మరియు ఆధిపత్యాన్ని సవాలు చేసి అంతర్లీనంగా చట్టపరమైన సమస్యను సృష్టించింది. ఈ కుతంత్రమైన చట్టపరమైన చట్టం వక్ఫ్ కోసం భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది 2013 నుండి దాని భూస్వాములు 21 లక్షల ఎకరాలు పెరగడానికి దారి




తీసింది. ఇది అంతర్లీన సమస్య కాబట్టి, ఇది ఎప్పుడూ ప్రధాన చర్చగా మారలేదు చాలా మంది ప్రజలు 2025 చట్టంలో ప్రవేశపెట్టిన సవరణల ప్రభావాన్ని విస్మరించారు. మొదట, కొత్త సవరణలు ముస్లిమేతరులపై వక్ఫ్ ప్రభావం ఎంతమాత్రం ఉండదు. 2013లో, వక్ఫ్‌కు నిర్వచనం ఉద్దేశపూర్వకంగా 'ఏ వ్యక్తి అయినా'గా మార్చబడింది, తద్వారా 140 కోట్లకు పైగా జనాభా మొత్తం దీని పరిధిలోకి వచ్చింది. 2025 సవరణ దీనిని సరిదిద్దింది. ఇప్పుడు, ఆస్తికి నిజమైన యజమానిగా కాకుండా ఎవరైనా కనీసం ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ప్రకటిస్తూ ఉండాలి. వక్ఫ్ బోర్డు ఇకపై ముస్లిమేతరులకు పీడకల కాదు. అయితే, మిలియన్ డాలర్ల ప్రశ్న మరోటి వస్తోంది. వివాదాస్పద సెక్షన్ 40 ఇక్కడే అమలులోకి వస్తుంది. 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 వక్ఫ్‌కు తమకు చెందినదని వారు విశ్వసించే ఏదైనా ఆస్తిని దర్యాప్తు చేయడానికి అధికారం ఇచ్చింది. గ్రామాలు, ప్రభుత్వ భవనాలు మరియు మెట్రోపాలిటన్ ప్రాంతాలలోని ప్రధాన ఆస్తులను కూడా క్లెయిమ్ చేసుకునేలా చేసింది.

2025 కొత్తచట్టం సవరణలు సెక్షన్ 40ని పూర్తిగా తొలగించాయి. కొత్త సవరణలద్వారా గణనీయంగా నిస్తేజం చేసిన మరోఅంశం 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేభావన. 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' నిబంధనకు 1954 చట్టంలో చట్టపరమైన ఆమోదం లభించింది. సరళంగా చెప్పాలంటే, "వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేది చరిత్రలో ఏదో ఒక సమయంలో మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం అంకితం చేయబడిందని వారు విశ్వసించే ఏదైనా భూమి లేదా ఆస్తిని ఎటువంటి దస్తావేజు లేదా డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా క్లెయిమ్ చేయడానికి వక్ఫ్‌కు అనుమతి ఇచ్చింది. అందువల్ల, కాగితపుపత్రాలు లేకుండా మరియు కేవలం మౌఖిక అంకితభావం ద్వారా, వక్ఫ్‌బోర్డు 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనే ముసుగులో ఒక ఆస్తిని తనదిగా క్లెయిమ్ చేయవచ్చు. 2025 సవరణ ఈ అంశాన్ని తొలగించింది. వక్ఫ్ ఏ ప్రభుత్వ ఆస్తులను, గతాన్ని దృష్టిలో ఉంచుకుని కూడా క్లెయిమ్ చేయలేరు. కాగితపు పత్రాలు లేకుండా ఇప్పటికే క్లెయిమ్ చేయబడిన ఆస్తులకు, జవాబుదారీతనం కోసం సమయం ఆసన్నమైంది. 2025 సవరణలలోని ఒక నిబంధన ప్రకారం, చట్టం ప్రారంభానికి ముందు లేదా తేదీన 'రిజిస్టర్ చేయబడిన' ఆస్తులు మాత్రమే 'వినియోగదారుడి వక్ఫ్' ఆస్తులుగా అంగీకరించబడతాయి. 37 లక్షల ఎకరాల వక్ఫ్ భూమిలో, 22 లక్షల ఎకరాలు 'వినియోగదారుడి వక్ఫ్' కిందకు వస్తాయి దాదాపు 45 శాతం వక్ఫ్ ఆస్తులు సరైన కాగితపు పత్రాలతో ఈ రిజిస్ట్రేషన్ అవసరం చాలా మందికి అసంపూర్ణంగా ఉన్నాయి. 2013 సవరణలలో, 'ఆక్రమణదారు' అనే పదానికి నిర్వచనం ప్రభుత్వం చేర్చింది. అందువల్ల పాతకాలంలో వక్ఫ్ బోర్డు చెప్పిందే వేదంగా రాష్ట్రాల్లో నడిచింది. కొత్త చట్టంతో ఈపరిస్థితులకు బ్రేక్‌పడింది.

# రాచరిక వ్యవస్థవైపు కదులుతున్న నేపాల్!





**ఖాట్మండు, ఏప్రిల్ 9:** భారత్ పొరుగున్న ఉన్న హిమాలయ రాజ్యం నేపాల్ పురాతన దేవాలయాలు, పోరాట యోధులు, ఆకాశాన్ని తాకే శిఖరాలకు నిలయం. రాచరికాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యన్ని స్థాపించాక దేశం గాడిన పడుతుందని ఆ దేశ ప్రజలు భావించారు. అయితే ఏళ్ల తరబడి కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, అవినీతి, అమలుకాని హామీల కారణంగా హిమాలయ రాజ్యంలో ప్రజలు తిరిగి వీధుల్లోకి వచ్చారు. రాచరికాన్ని తిరిగి పునరుద్ధ రించడంతో పాటు హిందూరాజ్యంగా ప్రకటించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాదని రాచరికాన్ని నేపాల్ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు. మళ్లీ హిందూ రాజ్యంగా నేపాల్ రాజకీయ ప్రయాణం నాటకీయంగా సాగింది. 1769 నుంచి 2008 వరకు దాదాపు 240 ఏళ్ల పాటు షా రాజవంశీయులు నేపాల్‌ను పాలించారు. రాజు సర్వోన్నత అధికారిగా ఉంటూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నెలకొనాలని 1990లో ప్రజాందోళన ఉద్యమం నడిచింది. అందుకు అప్పటిరాజు బీరేంద్ర అంగీకరించారు. అయితే 2001లో జరిగిన సంఘటన నేపాల్‌లో రాచరికం పోవడానికి కారణమైంది. బీరేంద్ర కుమారుడు దీపేంద్ర తన తండ్రి, తల్లితో పాటు సోదరులు, సోదరిమణులను హతమార్చారు. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన తర్వాత బీరేంద్ర సోదరుడు జ్ఞానేంద్ర షా సింహాసనాన్ని అధిష్టించారు. 2005లో జ్ఞానేంద్ర నిరంకుశంగా పార్లమెంటును రద్దుచేసి అధికారం చేజిక్కించుకోవడాన్ని నేపాలీలు నిరసించారు. దీంతో 2006లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. అనంతరం 2008లో రాచరికం రద్దయి లౌకిక, గణతంత్ర రాజ్యంగా నేపాల్ అవతరించింది.

**నిలకడలేని ప్రజా ప్రభుత్వాలు**

నేపాల్‌లో ప్రజాస్వామ్య స్థాపన జరిగినా అధికార మార్పిడి నిత్యకృత్యమయింది. దీంతో ప్రజల్లో ప్రస్తుతమున్న పార్టీలపై అసహనం మెదలైంది. రాజకీయ అస్థిరత, అవినీతి, ఆర్థిక వెతలను నిరసిస్తూ రోడ్డెక్కారు. రాచరికాన్ని పునరుద్ధరించాలంటూ నినదించారు. ప్రజల ఆందోళనలకు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ సారథ్యం వహించింది. ప్రపంచంలో రాచరికం మనుగడలో ఉంది. యునైటెడ్ కింగ్‌డంలో రాచరికాన్ని మనంచూసాం. అధికారాలులేని రాచరికం మాకు కావాలి. బహుళ రాజకీయపార్టీల ప్రజాస్వామ్యంఉండాలి. అదిదేశాన్ని అభివృద్ధి, స్వేచ్ఛ వైపుగా తీసుకెళుతుంది. పశుపతి షమ్‌షేర్, ఆర్‌పీపీ నాయకుడు 2008 మే 28న నేపాల్‌లో రాచరికం రద్దయ్యాక 17ఏళ్లలో 13ప్రభుత్వాలు మారాయి. ఇటీవల ఖాట్మండూలోజరిగిన హింసాత్మక ఘటనల వెనక మాజీ రాజు జ్ఞానేంద్ర షా హస్తం ఉందని నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ ఆరోపించారు. ఆ ఘటనను తీవ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. స్వార్థ ప్రయో జనాల కోసం జ్ఞానేంద్ర షా ప్రజల మధ్య విభజన తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఆ ఘట నలో ఇద్దరు పౌరులు మృతిచెందగా, 77 మంది భద్రతా సిబ్బంది సహా 110మంది గాయపడ్డారు.

**మాజీ రాజుకు భద్రత కుదింపు**

కాఠ్‌మాండూలో హింసాత్మక ఘటన తర్వాత మాజీ రాజు జ్ఞానేంద్ర షా భద్రతను నేపాల్ ప్రభుత్వం కుదించింది. భద్రతా సిబ్బందిని 25 మంది నుంచి 16కు తగ్గించింది. కాఠ్‌మాండ్‌లో ప్రజా ఆస్తులను ధ్వంసం చేసిందుకు జ్ఞానేంద్ర షాకు ఆ నగర మున్సిపల్ అధికారులు 5వేల 900 డాలర్ల జరిమానా విధించారు. రాజరికమే బెస్ట్ రాజుల కాలంలో సుస్థిరతతో పాటు దేశం స్వయం సమృద్ధిగా ఉండేదని నిరసనకారులు అంటున్నారు. ప్రస్తుతం రాజకీయ అస్థిరతతో పాటు ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. మతం కూడా ప్రస్తుత ఆందోళనలకు మరో ముఖ్యకారణం. హిందూ రాజ్యంగా ఉన్న నేపాల్ 2008లో లౌకికదేశంగా అవతరించింది. ఫలితంగా తమ సాంస్కృతిక ఆస్థిత్వాన్ని కోల్పోయామని ఒకవర్గం ప్రజలుఆరోపిస్తున్నారు. నిరసనల్లో భాగంగా పురాతన రాచరిక జెండాలను ప్రదర్శిస్తూ రాజునుతిరిగి సింహాసనంపై కూర్చోబెట్టాలని నినాదాలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అవినీతితో విసుగెత్తిపోయినఅక్కడి ప్రజలు షారాజవంశీ యుల పాలనలో మెరుగైన పాలనఉంటుందని ఆశిస్తున్నారు.



## చైనాపై అమెరికా 104% ప్రతీకార సుంకాలు!

**బీజింగ్, ఏప్రిల్ 9**: అమెరికా, చైనామధ్య వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. డ్రాగన్‌పై భారీ స్థాయిలో సుంకాలతో అగ్రరాజ్యం విరుచుకు పడింది. చైనా వస్తువులపై టారిఫ్‌లను ట్రంప్ సర్కార్ 104 శాతానికి పెంచింది. ఏప్రిల్ 9 నుంచే ఇవి అమల్లోకి వస్తాయని శ్వేతసౌధం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ట్రంప్ విధించిన 34 శాతం టారిఫ్‌లకు ప్రతీకారంగా చైనా 34 శాతం సుంకాలను ప్రకటించింది. అందుకు స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల నిర్ణయాన్ని చైనా వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రతీకార సుంకాలను మరింత పెంచుతానని బెదిరించారు. ఇందుకు ధీటుగా స్పందించిన చైనా సొంత ప్రయోజనాలను కాపాడుకోవడానికి అమెరికాను వ్యతిరేకంగా చివరి వరకు పోరాడతామని స్పష్టం చేసింది. ఈ ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే చైనాపై భారీగా ప్రతీకార సుంకాలను 50 శాతం పెంచింది. దీంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికిచేరాయి. వారంవ్యవధిలోనే చైనాపై సుంకాలు 10శాతం నుంచి 104 శాతానికి చేరుకున్నాయి. గతనెల వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకం విధించేది. ఏప్రిల్ 2న చైనాపై 34శాతంప్రతీకార సుంకాన్ని ప్రకటించడం వల్ల 44 శాతానికి చేరింది. కొద్దిసేపటి తర్వాత అదనంగా మరో 10 శాతం ప్రతీకార సుంకాలను వసూలు చేస్తున్నట్లు శ్వేతసౌధం ప్రకటనతో చైనా సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి. తాజాగా ప్రతీకార సుంకాలను అదనంగా మరో 50 శాతం విధించడం వల్ల చైనా వస్తువులపై టారిఫ్‌లు 104 శాతానికి ఎగబాకాయి. మరోవైపు, అమెరికా విధిస్తున్న సుంకాలపై చైనా ప్రీమియర్ లీ కియాంగ్ తీవ్రంగా స్పందించారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, తగిన విధంగా బదులిచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నాయని వెల్లడించారు.

ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్‌లేయన్ ఫోన్ కాల్ సందర్భంగా లీ కియాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది. దీనిపై మేం చివరి వరకు పోరా డుతాం. ఎలాంటి అనిశ్చితులనైనా తట్టుకునేలా మా ఆర్థిక విధానాలను రూపొందించాం. వాణిజ్య భాగస్వాములందరిపై ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు అమెరికా ఏకపక్షవాదం, రక్షణవాదం, ఆర్థికపరంగా బలవంతపు చర్యలను అద్దం పడుతున్నాయి. దీనికి మేం తప్పకుండా ప్రతిస్పందిస్తాం. సొంత ప్రయోజనాల కోసమే గాక అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను కాపాడేందుకు పోరాడుతాం" అని చైనా ప్రీమియర్ వెల్లడించారు.



## తోకలేని విమానం తెచ్చిన చైనా!

**బీజింగ్, ఏప్రిల్ 9:** చైనా రూపొందించిన ఒక యుద్ధవిమానం విడియో నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. ఈ విమానానికి మూడు ఇంజిన్లతో పాటు తోకలేకపోవడం విశేషం. పశ్చిమదేశాలకు చెందిననిపుణులు దానిని ఆరోతరానికి చెందిన జె-36గా పేర్కొంటున్నారు. గతేడాది చివరిలో తొలిసారి జె36 ఫోటోలు ఇంటర్నెట్‌లో వచ్చాయి. తర్వాత ఈ ఏడాది మార్చిలో మరోసారి బయటకు వచ్చాయి.

ఈ విమానంలోచైనా ఇంజనీర్లు అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీని ఏవియానిక్స్, పవర్‌ప్లాంట్; ఎయిర్‌ఫ్రేమ్‌ను అమర్చినట్లు నిపుణులు చెపుతున్నారు. అంతే కాకుండా రెండు ఎయిర్ ఇన్‌టేక్స్‌తో ట్రైజెట్ ఇంజిన్‌ను అమర్చారని చెపుతున్నారు. దీనిలో ఆయుధాలను అంతర్గతంగా భద్రపరుచుకు నేందుకు ఏర్పాట్లుచేసారు. దీర్ఘ శ్రేణి క్షిపణులను కూడా అమర్చే అవకాశాలున్నట్లు అమెరికా సైనిక నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం అమెరికా వద్ద ఐదో తరానికి చెందిన రెండు ఇంజిన్ల ఎఫ్ 22, ఒక ఇంజిన్‌తో ఉన్న జె 35లు ఉన్నాయి. అయినా ఇంతవరకూ యుద్ధరంగంలోకి రాలేదు.

## డికె మార్పు అనివార్యం అయితే

# ఈశ్వర్ ఖండ్రేకు పిసిసి!



**బెంగళూరు, ఏప్రిల్ 9:** డీకే మార్పు అనివార్యమైతే.. కొత్త సారధి ఈయనేనట కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) కొత్త సారధి నియామకం త్వరలోనే జరగనుందనే వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే ఆయన స్థానంలో మంత్రి ఈశ్వర్ ఖండ్రెకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. డికె మార్పు అనివార్యమైతే.. కొత్త సారధి ఈయనేనట. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే సీనియర్ నేత, అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రెకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. పార్టీ అధిష్ఠానం కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. డికె శివకుమార్ కెపిసిసి అధ్యక్షుడిగా నాలుగేళ్లు కొనసాగారు. రెండో విడత కొనసాగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే కొంతకాలం జాప్యం జరిగే అవకాశాలు ఉండ వచ్చు నని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీకే శివకుమార్ కెపిసిసి అధ్యక్ష పదవితోపాటు ఉపముఖ్య మంత్రి, బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి, జలవనరులశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఒకరికి ఇన్ని పదవులు సమంజసం కాదని పార్టీ వర్గాలలో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే అధ్యక్ష పదవి చేపట్టాక పార్టీ ప్రగతికి ఆయన చేసిన సేవలను అధిష్ఠానం గుర్తించింది. ఒక పర్యాయం పూర్తి కాకుండా తొలగించడం సాధ్యం కాదని పలు సందర్భాలలో అగ్రనేతలు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీలో అంతా సమైక్యమని అనుకుంటున్నా సిఎం, డిసిఎం డీకే శివకుమార్‌ల గ్రూపులు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన సమయంలో ఈ ప్రస్తావన వచ్చినట్టు తెలుస్తోంది. అధిష్ఠానం వద్ద పలువురి పేర్లు ఉన్నా ఈశ్వర్ ఖండ్రెవైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. అందుకు పలు కారణాలు ఉన్నాయి. పార్టీలో సీనియర్‌గా ఉన్నా మంత్రిగా కొనసాగుతున్నా ఎక్కడా వివాదాలకు గురి కాలేదు. పైగా రెండు గ్రూపులకు తటస్థంగా ఉన్నారు. రెండు గ్రూపుల వారితోనూ సత్సంబంధాలు కొనసాగిస్తుండడంపై అధిష్ఠానం సానుకూలత చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే ఈశ్వర్‌ఖండ్రె ఢిల్లీలో కుమారుడు, బీదర్ లోక్‌సభ సభ్యుడు సాగర్‌ఖండ్రెతో కలిసి పార్టీ అగ్రనేత కెసి వేణుగోపాల్‌ను భేటీ అయ్యారు. ఇద్దరూ సుదీర్ఘ సమయంపాటు వారు చర్చించుకోవడం అనుమానాలకు తావి స్తోంది. ఈశ్వర్‌ఖండ్రెను కెపిసిసి అధ్యక్ష పదవికి ఎంపిక చేసేందుకు అధిష్ఠానం పలు అంచనాలు వేసినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనాభా కల్గిన వీరశైవలింగాయత్ సమాజానికి చెందినవారు కావడం, సామా జికవర్గంలో పట్టు ఉండడం, అఖిలభారత వీరశైవమహాసభ కార్యాధ్యక్షులుగా ఉండడం పార్టీకి క్రమశిక్షణ కల్గినవారు కావడం, వివాదాలు లేని వారుకావడం, పార్టీలో అనుభవం ఉండడం, ఇప్పటికే కెపిసిసి ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడుగా కొనసాగడం, కార్యకర్తలు నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం కారణలుగా ఉన్నాయి. ఆయన తండ్రి భీమణ్ణ ఖండ్రెకు మంచి పేరుఉండడం వంటివి సానుకూలతలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలుస్తోంది.

## విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోడీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆంద్రీ రుడెంకో వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోడీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోడీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆంద్రీ రుడెంకో తెలిపారు.

కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోడీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోడీఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోడీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోడీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు. వివిధ అంశాలపై సంభాషించుకుంటున్నారు. అంతేకాదు పలు అంతర్జాతీయ వేదికలపై కూడా ఇరువురు నేతలు సమావేశమవుతున్నారు.

# 64 యేళ్లతర్వాత అమ్మాదాబాద్‌లో ఎఐసిసి భేటీ!

**అమ్మాదాబాద్, ఏప్రిల్ 9:** ప్రధాని మోడీ పాలనతో దేశంలో ఏ వర్గం సంతోషంగా లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ విమర్శించారు. గుజరాత్‌లోని అహ్మాదాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరుగుతోన్న ఎఐసిసి సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సమావేశంలో పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ మాట్లాడుతూ.. సమర్పణ్, సందర్ష్ నినాదంతో న్యాయ్ పథ్ పేరుతో ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన వివరించారు. న్యాయ పథం (న్యాయ్ పథ్) గా పోరాటం, గుజరాత్‌లో కాంగ్రెస్ ఎందుకు అనే రెండు అంశాలపై చర్చించి.. తీర్మానం చేశామన్నారు. ఇండియా కూటమి భవిష్యత్తులో ఎలా పోరాడాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. అలాగే దేశంలో రైతాంగం పలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుందని తెలిపారు. ఇక విద్య, వైద్య రంగాల్లో ఎన్నో సమస్యలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో పోలిస్తే.. కేరళ, తమిళనాడు, కర్ణాటకలు మెరుగైన ఫలితాలు ఇస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ సోదాహరణగా వివరించారు. గుజరాత్‌లోని అహ్మాదాబాద్ వేదికగా రెండు రోజులు పాటు ఎఐసిసి విస్తృత స్థాయి సమావేశాలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాదాపు 64 ఏళ్ల అనంతరం ఆ పార్టీ అహ్మాదాబాద్ వేదికగా ఈ సభ నిర్వహించిందని ఈ సందర్భంగా ఆ పార్టీ అగ్రనేతలు స్పష్టం చేశారు. ఏప్రిల్ 8,9 తేదీల్లో ఈ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీతోపాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశాలకు దాదాపు 1200 మందికి పైగా ఎఐసిసి సభ్యులు హాజరయ్యారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల ఎంపికలో సైతం వారిదే కీలక భాద్యత తీసుకోనున్నారు. ఎఐసిసి నిర్ణయమని ఈ సందర్భంగా మల్లిఖార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. ఇక గతేడాది జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవి చూసింది. అయితే భవిష్యత్తులో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ.. ప్రజల్లోకి ఎలా చొచ్చుకెళ్లాలనే అంశంపై చర్చించారు. ఈ ఏడాది 2025 చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది అంటే 2026లో అస్సాం, తమిళనాడు, కేరళతోపాటు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఏడాది అంటే 2027లో పంజాబ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2028లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్‌లో బీజేపీని ఓటమి పాలు చేయడం



ద్వారా కాంగ్రెస్ పార్టీని ఆ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావడం కోసం ప్రయత్నాలు చేపట్టాలని ఈ సమావేశాల సాక్షిగా నిర్ణయం తీసుకున్నట్లు సుస్పష్టమవుతోంది. గుజరాత్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ద్వారా.. ఢిల్లీ పీఠాన్ని హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని.. ఈ సమావేశంలో పార్టీ నేతల వ్యవహార శైలిని బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, ఏప్రిల్ 9:** బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టం అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అన్ని వర్గాల మైనారిటీలతోపాటు వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయం కోసం కొందరు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తారని, వాటిని వినవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కోల్‌కతాలో జైన సమాజం నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, కీలక వ్యాఖ్యలు చేశారు."వక్ఫ్ చట్టం అమలు కారణంగా మీరు బాధపడుతున్నారని నాకు తెలుసు. నమ్మకంగా ఉండండి. అందరూ కలిసి ఉంటామని సందేశం ఇవ్వండి. విభజించు పాలించు అనేది జరగదు. వక్ఫ్ అమలు చేయడం కన్నా ముందు బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందో చూడండి. అందుకే వక్ఫ్ చట్టం అమలు చేయబోం "అని మమత అన్నారు.

మనవారికి రక్షణ కల్పించడం మా పని "బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం అన్నీ కలిసి ఉన్నాయని చరిత్ర చెబుతోంది. విభజన తరువాత వారు ఇక్కడ నివసిస్తున్నారు. వారిని రక్షణ కల్పించడం మా పని. మనం జీవించు, జీవించనివ్వు అనే సందేశాన్ని ఇవ్వాలి. ఎవరైనా మిమ్మల్ని రాజకీయంగా సమావేశమవ్వమని రెచ్చగొడితే, దయచేసి అలా చేయవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దీదీ మిమ్మల్ని, మీ ఆస్తిని రక్షిస్తుందని దయచేసి గుర్తుంచుకోండి. మనం కలిసిఉంటే, ప్రపంచాన్ని జయించగలం" అని దీదీ తెలిపారు."అందరూ ఐక్యంగా ఉందాం. ఐక్యత నుంచి నన్ను ఎవరూ వేరు చేయలేరు. ప్రతి మతం, కులం మానవత్వం కోసమే ప్రార్థిస్థాయి. దుర్గా పూజ, కాళీ పూజ, జైన, బౌద్ధ దేవాలయాలు, గురుద్వారా, చర్చి, గురు రవిదాస్ ఆలయానికి నేను వెళ్తాను. రాజస్థాన్‌లో అజ్మీర్ షరీఫ్‌తో పాటు పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయాన్ని కూడా సందర్శించాను" అని ఆమె గుర్తు చేశారు.

ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్‌సవరణ చట్టం, 2025 మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

## ఓ పత్రికపై వేసిన పరువునష్టం కేసులో కోర్టుకు మంత్రి నారా లోకేష్

(7వ పేజీ నుంచి తరువాయి)

కూడినదని, ఉద్దేశపూర్వకంగా తన ప్రతిష్టను మంటకలపాలనే ఉద్దేశంతో దీనిని ప్రచురించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆ పత్రికకు రిజిస్టర్ నోటీసు పంపించారు. వారు ఎటువంటి వివరణ ఇవ్వకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేశ్ తన న్యాయవాదులతో పరువునష్టం దావా వేశారు. ఆ కథనంలో పేర్కొన్న రోజులలో తాను విశాఖలోనే లేనని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన మర్యాదల ఖర్చును తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మసకబార్చేందుకు చేసిన కుట్ర అని, దీనిపై విచారించి న్యాయం చేయాలని కోర్టుని కోరారు.

## గీతంలో ఎ.ఐ.సి.టి.ఇ స్కాలర్‌షిప్ల్, ఇతర పథకాలపై అవగాహన

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రశ్నలు అడిగి, స్కీమ్స్ గురించి స్పష్టత పొందడానికి ఇంటరాక్టివ్ సెషన్లు కూడా నిర్వహించబడ్డాయి. గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఆయన విద్యార్థులను ఎఐసిటిఇ అందించిన అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఐక్యూఎసి డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ప్రభు ఆర్, ఎఐసిటిఇ ఉన్నత అధికారులు , వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారు శతకంపట్టు ముహూర్తం రాట' ప్రతిష్ట కార్యక్రమం

(7వ పేజీ నుంచి తరువాయి)

ఆలయ,ఉత్సవ కమిటీ ప్రతినిధులు,గ్రామ పెద్దలతో అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ వేద మంత్రాలతో డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ముహూర్తం శతకం పట్టు పందిరి రాట ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ. , కురుస ఉమామహేశ్వర రావు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర,ఉత్సవ ప్రతినిధులు కిల్లు గంగన్న పడాల్,పలాసి కృష్ణారావు, ,వర్తక సంఘం ప్రతినిధులు వెయ్యకుల సత్యనారాయణ, బురెడ్డి నాగేశ్వరరావు, వుడా తిరునాధరావు, ఆకాశ సోమరాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, కూడి చిట్టిబాబు,ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిలు కూడివలసమనాయుడు, కొణతాల ప్రశాంత్, కూడా సురేష్ కుమార్, కేజియ రాణి, పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డిరాము నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు కూడా సుబ్రహ్మణ్యం, మర్ల మణి,సరోజ, స్వరూప, వరలక్ష్మి,స్వర్ణలత, ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ,బోనంగి వెంకటరమణ, దన్నేటి పలాసి రాము,కిల్లు చంద్రమోహన్, కిల్లు రాధాకృష్ణ%శ్రీ%నాయుడు, దుర్గ పూజారి రంజిత్ కుమార్, కొణతాల సతీష్, కొమ్మోజి వెంకటరమణ, గూడెపు సూర్యా ప్రకాష్, పలాసి రమణమ్మ తదితరులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ప్రజా దర్బార్..

(7వ పేజీ నుంచి తరువాయి)

నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. అనంతరం హెూం మంత్రి అనిత మండలంలోని చినదొడ్డుగల్లు గ్రామంలో చెట్టు మీద నుండి పడిపోయి తీవ్రంగా గాయపడిన దొంగల శ్రీనివాస్ ను కుటుంబాన్ని మంత్రి పరామర్శిస్తారని ఆయన చెప్పారు.

## మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై విశాఖ ఎంవిపి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

(7వ పేజీ నుంచి తరువాయి)

నిరంతరం చట్టాన్ని పరిరక్షించే పోలీసుల స్థాయిని తగ్గించేలా వుందన్నారు. ప్రజలలో చులకన భావం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయిని తగ్గించుకున్నారన్నారు.గత వైఎస్సార్సీపీ పాలనలో పోలీసులపై విపరీతమైన ఒత్తిడి తీసుకువచ్చి తమకు అనుగుణంగా పని చేయించుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో పోలీసులు చట్ట ప్రకారం విధులను నిర్వహిస్తుంటే అది చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. వై. ఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంటనే పోలీస్ శాఖకు క్షమాపణ చెప్పాలి అని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## స్కూలు ఫీజు కట్టలేదని 40 మంది విద్యార్థులను పరీక్షకు నిరాకరణ

(7వ పేజీ నుంచి తరువాయి)

అనుమతించాలని ఫోన్లో బ్రతిమలాడుకున్న కనికరించిన ప్రిన్సిపల్ ససిమేరా అనడంతో పాటు పూర్తిగా ఫీజు చెల్లిస్తేనే తప్ప పిల్లలను పరీక్షకు అనుమతించబోనని తేల్చి చెప్పేయడంతో చేసేదిలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి కె. కృష్ణమూర్తి దృష్టికి తీసుకువెళ్లారు. నేతాజీ పాఠశాల ప్రిన్సిపల్ ప్రవర్తన తీరును విద్యాశాఖ అధికారికి వివరించారు. అదేవిధంగా నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫీజులు సైతం అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఇంత ఫీజులు లేవని స్కూల్ ఫీజు విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయంపై స్పందించిన మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి హుటాహుటిన సిబ్బంది సిఆర్ పిలు అనిల్ , సురేష్ , గౌరీ శంకర్ , హరి లతో కలిసి నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ విజయదాసు నిర్వాకంపై విచారణ చేపట్టారు. 40 మంది విద్యార్థుల ను పరీక్షకు అనుమతించకపోవడంపై ప్రిన్సిపల్ పై విద్యాశాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల విషయంలో సంబంధిత విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలి తప్ప ఇలా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకూడదని, అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన మేరకే పాఠశాలల్లో ఫీజులు వసూలు చేయాలని అధిక ఫీజులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని ఇటువంటివి పునరావృతం అయితే కఠిన చర్యలతోపాటు శాఖా పరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. దీంతో దిగి వచ్చిన ప్రిన్సిపల్ తప్పును అంగీకరిస్తూ ఈ 40 మంది విద్యార్థులకు గురువారం పరీక్షలు రాయించేందుకు అంగీకరించారు. ఇదిలా ఉండగా కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు వేలాది రూపాయల స్కూలు ఫీజులు బకాయిలు పెడుతున్నారని ఆ కారణం చేత పాఠశాలలో ఉపాధ్యాయులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని అదేవిధంగా పాఠశాల నిర్వహణ సైతం కష్టతరమవుతుందని ప్రిన్సిపల్ విజయదాసు ఎంఈఓ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా మానవతా దృక్పథంతో ఆలోచించి పాఠశాలకు చెల్లించాల్సిన ఫీజులను ఎప్పటికప్పుడు చెల్లించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## సందేశాత్మక చిత్రాల ద్వారా సమాజాన్ని చైతన్య పరచాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

సందేశాత్మక చిత్రాల ద్వారా సమాజాన్ని చైతన్య పరచాలి అని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. కోర్టు చిత్ర దర్శకుడు రామ్ జగదీష్ వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శకుడు రామ్ జగదీష్ కు అభినందనలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు. మొదటి సినిమా తోనే మంచి దర్శకుడు గా గుర్తింపు తెచ్చుకున్న రామ్ జగదీష్ భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం మంచి కథ, కథనం ఉన్న చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. వినోదంతో పాటు సందేశాన్ని అందించాలని సూచించారు. అనంతరం రామ్ జగదీష్ తన అనుభవాలను ప్రణవ్ గోపాల్ గారితో పంచుకున్నారు.

## ప్రజలకు జవాబుదారీగా పట్టణ అభివృద్ధి

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

### నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన

### బీసీకాలనీలోని పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులు అందజేసిన విజయ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలకు జవాబుదారీగా పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేసినట్టు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆయనతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి 24వ వార్డు అయ్యన్నపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రూ. 45 లక్షల వ్యయంతో వార్డులో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మున్సిపాలిటీకి కేవలం 8 నెలల వ్యవధిలో రూ. 20 కోట్లతో పలు అభివృద్ధి పనులు మంజూరు చేయించారన్నారు. వీటిని వీలైనంత తొందర్లో పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం నీటి పారుదలశాఖ కాలువతో పాటు తాగునీరు నుంచి ఫ్లోరైడ్ సమస్య ఉన్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. వీటికి సంబంధించి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుతో పాటు నీటిపారుదలశాఖ కాలువ పనులను సైతం వీలైనంత తొందర్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా అయ్యన్నపాలెం స్మశానం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ. 10 లక్షల నిధులు కేటాయించారన్నారు. దీంతో పాటు ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో కొంతమంది నిరుద్యోగ యువత నుంచి కొంతమంది లక్షల డబ్బులు కాజేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇది ఎంత మాత్రం సరైన మార్గం కాదని, ఏ ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగంలో నియమించే అవకాశం లేదన్నారు. ఇలాంటి వ్యక్తుల నుంచి మోసపోకుండా యువత సరైన మార్గంలో నడిచి, స్వంతంగా నిలబడే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో 24వ వార్డ్ కౌన్సిలర్ ధనిమి రెడ్డి మధు, దనిమిరెడ్డి బుజ్జి , వార్డ్ కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**బీసీకాలనీలోని పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులు అందజేసిన విజయ్**

బీసీ కాలనీలోని పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులు అందజేసిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట ఇచ్చిన వెంటనే అమలు చేసి, పిల్లల మనసులు గెలుచుకున్న నాయకుడు నర్సీపట్నం మున్సిపాలిటీ రెండో వార్డు బీసీ కాలనీలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు చింతకాయల విజయ్ గారు పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై మాట్లాడిన విజయ్ గారు, వారికి ఆటవస్తువులు కావాలా అని ప్రశ్నించారు. విద్యార్థులు అవును అని ఆనందంతో స్పందించగా, వెంటనే ఆటవస్తువుల లిస్టును సిద్ధం చేయించారు. తన మాటకు కట్టుబడి, రెండవ రోజే టిడిపి ఇన్చార్జ్ లాలం మురళి, వార్డు పెద్దలు చేతుల మీదుగా ఆటవస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందంతో "థ్యాంక్ యూ విజయ్ అన్నా" అంటూ హర్షాతిరేకాలతో ధన్యవాదాలు తెలిపారు.

## బోనిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**ఆనందపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

ఆనందపురం మండలంలోని బోని గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. సుమారు మూడు వందల ఎకరాల్లో ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్ లో వరి పంటను పండిస్తున్నారు. ఈ ఏడాది రబీ పంటలో కూడా రైతులు మంచి దిగుబడి సాధించారు. కాగా ఇక్కడ ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడం వలన ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. ఇదే అదునుగా దళారీలు రంగ ప్రవేశం చేసి క్వింటాకు కేవలం రూ. 1400 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ ధర మాత్రం సుమారు రెండు వేలు వరకు ఉంది. కాగా ఎటూ పాలుపోని రైతులు తప్పని సరి పరిస్థితిలో దళారీలు ఆశ్రయిస్తున్నారు. ధాన్యం నిల్వ కేంద్రం కూడా లేక పోవడంతో ధాన్యాన్ని కల్లాల్లో ఆరు బయటే నిల్వ చేస్తున్నారు. మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు గుర్తింపు



**ఆనందపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

బడి మానేసిన విద్యార్థుల గుర్తింపు కోసం విద్యా శాఖ అధికారులు బుధవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్. జోగా చంద్రశేఖర రావు, ఏపీవో అప్పలనాయుడు, బొడ్డపాలెం, వేములవలస గ్రామాలలో పర్యటించారు. బొడ్డపాలెం పాఠశాల పరిధిలో ఒకరు, వేములవలస ఎస్సీ కాలనీ పాఠశాల పరిధిలో ఇద్దరిని గుర్తించారు. అధికారులు వారితో మాట్లాడి ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకి హాజరై మధ్యాహ్నం భోజన పథకం ద్వారా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు వేశారు. ప్రతి విద్యార్థికి బాషా పరిజ్ఞానంతో పాటు చదవడం, రాయడంలో నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు. వేములవలస ఎస్సీ కాలనీలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కార్యకర్తలు కృషి చేయాలని, ఐదేళ్లు నిండిన పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. ఆనందపురం ఉన్నత పాఠశాలను సందర్శించి ఆట స్థలం, భవనాల నిర్మాణ పనులను తనిఖీ చేసి వాటిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కె ఆర్ కే రావు పట్నాయక్, మండల విద్యాశాఖ అధికారి-1 జోగేంద్రనాథ్ సిఆర్పి ఎస్.శివాజీ పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలో 17మందికి ఉద్యోగాలు




**మాధవధార :ఏప్రిల్ 09 ప్రభాతార్త**

సత్య డిగ్రీ,పీజీ కళాశాలలో హేటిరో ల్యాబ్ లిమిటెడ్ కంపెనీ మంగళవారం పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్ లో పాల్గొన్న ఎంఎస్సి ఆర్గానిక్ కెమిస్ట్రీ,డిగ్రీ విద్యార్థులకు హెటిరో ల్యాబ్ హెచ్ ఆర్ మణికంఠ,దీక్షిత్ లు వ్రాత పరీక్ష,టెక్నికల్ రౌండ్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించి 17మంది విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడారు.విద్యార్థులకు బయట ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,దానికి తగ్గట్టుగా సిద్ధంగా ఉండాలన్నారు.సత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాశాలను కల్పిస్తామని,విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకొని సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ సత్య వేణి,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు,ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం రైతుల గుండెలలో గుబులు






**పద్మనాభం, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**


బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణివల్ల రైతుల గుండెలలో గుబులు రేగుతుంది. ఈ ద్రోణివల్ల గత రెండు రోజుల నుండి వీస్తున్న ఈదురు గాలులు,ఆకాశంలో మేఘాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అయితే రబీసీజనులో వేసిన దాళ్వావరి,మొక్కజొన్న, చోడి పంటల పనులు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. గత రెండు వారాల నుండి పంటలను తీయడం, గింజలను పంటపొలాలలో ఊరబెట్టడంలో రైతులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు.అయితే ఈదురు గాలులు, మేఘాలు వల్ల రైతులు గింజలను కాపాడుకోవడానికి తల్లిపిల్లలతో పంటపొలలా మద్య రాత్రి పగలు ఉండాల్సి వస్తుంది. ఈ పరిస్థితులలో వర్షాలు కురిస్తే తమకు అపారనష్టం కలుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తమ పంటలను కాపాడాలని రైతులు వానదేవుడుని కోరుతున్నారు.

## మాజీ సీఎంపై ఫిర్యాదు



**జగదాంబ ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రాప్తాడు పర్యటనలో పోలీసుల అత్తస్థైర్యం దెబ్బ తీస్తూ పులివెందుల ఎమ్మెల్యే, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పోలీసులను చులకనగా మాట్లాడడంపై రాష్ట్రంలోని పౌరులు ఎంతో ఆవేదన చెందుతున్నారని విశాఖ టీడీపీ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేసారు. ఎండనక వాననక విధులు నిర్వహిస్తున్న పోలీసుల పై మాజీ సీఎంగా పని చేసిన జగన్ బెదిరిస్తూ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. నీతిగా, నిజాయతీగా పనిచేసే పోలీసులను బెదిరించడం పట్ల ఆవేదన చెంది మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ 2టౌన్ లా అండ్ ఆర్డర్ ఎస్ఐ సింహాచలంకు విల్లూరి చక్రవర్తి, 33వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జి విల్లూరి తిరుమలదేవి ఫిర్యాదు చేసారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

గురువారం 10 ఏప్రిల్ 2025




ఓ పత్రికపై వేసిన పరువునష్టం కేసులో
# కోర్టుకు మంత్రి నారా లోకేష్

## 12వ అడిషనల్ జిల్లా కోర్టు విశాఖ పట్నంలో క్రాస్ ఎగ్జామినేషన్



**విశాఖపట్నం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ఓ ప్రముఖ పత్రికలో తనపై రాసిన ఉద్దేశపూర్వక తప్పుడు కథనంపై నారా లోకేష్ న్యాయపోరాటం కొనసాగుతోంది. గురువారం ఉదయం 10 గంటలకు విశాఖపట్నం 12వ అడిషనల్ జిల్లా కోర్టులో జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారు. ఇప్పటికే ఓసారి క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. ఈ దఫా క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి కానుండడంతో కేసు కీలక దశకు చేరనుంది. మంత్రి లోకేశ్ తరపున సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు, న్యాయవాదులు హాజరుకానున్నారు.

**కేసు నేపథ్యం ఇదీ..**

2019 అక్టోబర్ 22న చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి శీర్షికతో దినపత్రికలో ఓ కల్పిత కథనం పై లోకేష్ స్పందించారు. ఈ కథనం పూర్తిగా అవాస్తవాలతో

తరువాయి 6లో..

# అంతా జగన్నాటకమే..

## హెలికాప్టర్ వివాదంపై హోంమంత్రి ఫైర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 9: ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమలైందన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి అక్కడి పరిస్థితుల దృష్ట్యా 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు.



మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించినందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు.పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని.. అక్కడికి వెళ్తామన్నా కూడా.. తాము ప్రొటెక్షన్ ఇస్తామని తెలిపారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత గుర్తు చేశారు.

# గీతంలో ఎ.ఐ.సి.టి.ఇ స్కాలర్‌షిప్స్,
# ఇతర పథకాలపై అవగాహన





**విశాఖపట్నం, ఏప్రిల్ 9: ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికంగా విశాఖలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎ.ఐ.సి.టి.ఇ) అందిస్తున్న సరస్వతి స్కాలర్‌షిప్‌లు మరియు ఇతర పథకాల పై అవగాహన వర్క్‌షాప్‌ను బుధవారం తేది: 09%-04-%2025న నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యాఅవకాశాలు మరియు ఆర్థిక సహాయం అందించడానికి స్కాలర్‌షిప్‌లతో ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడిరది. ఈ వర్క్‌షాప్ లక్ష్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యాసంస్థలకు అఖిలభారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ)కి అందరి అందుబాటులో ఉన్న వివిధ ఫండిరగ్ అవకాశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎఐసిటిఇ సభ్య కార్యదర్శికడు డాక్టర్ రాజీవ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ ఫండిరగ్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు. సరస్వతి స్కాలర్‌షిప్ వంటి పథకాలు ప్రత్యేకంగా దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలలో గల కళాశాల విద్యార్థులను మరియు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అమ్మాయిలకు లాభపడేలా చేయాలని దీని వల్ల బలమైన మరియు చురుకైన విద్యావాతావరణాన్ని సృష్టించగలమని ఆయన అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో వివిధ ప్రాంతంలోని విద్యార్థులు, అకడమిక్ నాయకులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. పాల్గొన్నవారికి సరస్వతి స్కాలర్‌షిప్ స్కిమ్ గురించి లోత్కెన సమాచారం అందించబడిరది. ఎఐసిటిఇ సలహాదారు డాక్టర్ ఎన్.హెచ్. సిద్దలింగస్వామి మాట్లాడుతూ ఈ స్కిమ్ ఆర్థికంగా బలహీన వర్గాల నుండి వచ్చే ప్రతిభావంతుల్కెన అమ్మాయిలకు బిబిఎ,బిసిఎ,బిఎమ్ఎస్ ప్రోగ్రామ్‌లను ఎఐసిటిఇ ఆమోదించిన సంస్థల్లో అభ్యసించడానికి సహాయం అందించడానికి ఉద్దేశించబడిరది. అదనంగా ఈ వర్క్‌షాప్‌లో ఎఐసిటిఇ డాక్టోరల్ ఫెలోషిప్ (ఎడిఎఫ్), ఎఐసిటిఇ ఫండిరగ్ స్కీమ్స్ కింద నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాల అభివృద్ధి ,ఫ్యాకల్టీ అభివృద్ధి మరియు సాంకేతిక విద్యా రంగంలో పరిశోధనను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన అనేక ఇతర పథకాలను కూడా పరిచయం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి వివిధ ఎఐసిటిఇ గ్రాంట్‌లు మరియు స్కాలర్‌షిప్‌లు కోసం ధరఖాస్తు చేసే ప్రక్రియపై మార్గనిర్దేశనం ఇవ్వబడిరది. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయలు

తరువాయి 6లో..

అట్టహాసంగా పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారు
# శతకంపట్టు ముహూర్తం రాట ప్రతిష్ట కార్యక్రమం

**పాడేరు,ఏప్రిల్9,ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ.శ్రీ.శ్రీ మోదకొండమ్మ అమ్మవారు ఉత్సవాలు మే 11,12,13 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పాడేరు శ్రీ.శ్రీ.శ్రీ మోదకొండమ్మ అమ్మవారు శతకంపట్టు ముహూర్తం రాట:- కార్యక్రమం బుదవారం ఉదయం పాడేరు ఎమ్మెల్యే,ఉత్సవ కమిటీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆద్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా పందిరి రాట వేయడానికి వాటికి సంబంధించిన పూజా సామాగ్రిని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు,అనంత కుమారిదంపతులు,కమిటీ సభ్యులతో కలిసి ఆలయం నుంచి పాడేరు మెయిన్ రోడ్డు వరకూ ఊరేగింపుగా వచ్చారు శతకం పట్టు వద్ద ఏర్పాటు





చేయనున్న పందిరి రాట కు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,జీకేవీధి జడ్పీటీసీ.కిమడు శివ రత్నం,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు దంపతులు,అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు,శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు

తరువాయి 6లో..

# నేడు ప్రజాదర్బార్..

## హాజరవుతున్న హోం మంత్రి "అనిత"



**(నక్కపల్లి/ పాయకరావుపేట, ప్రభాతవార్త)**

పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్ర హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హోంశాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత పాల్గొని ప్రజల నుంచి వినతలు స్వీకరించడంతోపాటు ఆ ప్రజాదర్బార్లో పాల్గొనే జిల్లా అధికారులకు సమస్యలపై పలు సూచనలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు

తరువాయి 6లో..

# మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై
# విశాఖ ఎంవిపి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

### ఫిర్యాదు చేసిన ఎం వి ప్రణవ్‌గోపాల్



**విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మాజీ సీఎం పులివెందుల ఎమ్మెల్యే వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి పై విశాఖపట్నం, ఎం వి పి కాలని పోలీస్ స్టేషన్ పరిధిలో టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్‌గోపాల్ ఫిర్యాదు చేశారు. ఈనేపధ్యంలో పోలీసులను బట్టలు ఊడదీసి కొడతానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం కడు శోచనీయం అని ప్రణవ్‌గోపాల్ అన్నారు.

తరువాయి 6లో..

## స్కూలు ఫీజు కట్టలేదని 40 మంది విద్యార్థులను
# పరీక్షకు నిరాకరణ

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం
- పాఠశాల ప్రిన్సిపల్ విజయదాసు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు
- నేతాజీ పాఠశాల యాజమాన్యం నిర్వాకంపై విచారణ చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి





**ముంచంగిపుట్టు ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో విజయదాసు గడిచిన కొన్నేళ్లుగా ఎల్ కేజీ నుండి 6 వ తరగతి వరకు నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను నడుపుతున్నారు. ఆ పాఠశాలకు విజయదసు ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఈ పాఠశాలలో కొంతమంది విద్యార్థులు ఫీజులు కట్టలేదని సాకుతో సుమారు 40 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఈ ఏడాది వార్షిక పరీక్షకు అనుమతించలేదు. విద్యార్థుల జీవితాలతో ప్రిన్సిపల్ విజయదాసు చెలగాటమాడుతున్నాడని ఈ విషయం పై ప్రిన్సిపల్ విజయదాసు తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఫీజులు చెల్లించని విద్యార్థులకు ఇంగ్లీషు రాయించవద్దని ప్రిన్సిపల్ విజయదాసు పాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశించడంతో వారు విద్యార్థులకు పరీక్షకు అనుమతించకపోవడంతో తోటి విద్యార్థులు తరగతి గదిలో పరీక్ష రాస్తుంటే వివిధ తరగతులకు చెందిన సుమారు 40 మంది విద్యార్థులు పరీక్ష రాయకుండా నిరీక్షించి మధ్యాహ్నం ఇంటికి వెళ్లి విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే సంబంధిత ప్రిన్సిపల్ విజయదాసు కు ఫోన్ చేసి పరీక్ష ఫీజు త్వరలోనే కడతామని ప్రస్తుతం పిల్లలకు పరీక్షకు

తరువాయి 6లో..

## భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ రామస్వామినాయుడును సత్కరించిన గంటా





పద్మనాభం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : నూతనంగా కూటమి ప్రభుత్వం నియమించిన భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామినాయుడును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శాలువతో ఘనంగా సత్కరించారు. బుధవారం విశాఖపట్నం తమ నివాసంలో రామస్వామినాయుడు గంటా శ్రీనివాసరావును గౌరపదంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామినాయుడుతో గంటా మాట్లాడుతూ కూటమి నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే రైతులకు అందుబాటులో ఉండి విశేషమైన సేవలను అందించాలని అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన పదవికి వన్నెతేవడానికి కృషిచేస్తారని రామస్వామినాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పంచకర్ల సందీప్, నాయకులు శ్రీనుబాబు,నక్కా శ్రీధర్, వి.బంగారునాయుడు, సూరప్పడు, అప్పలరాజు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో 66వ వార్డు





గాజువాక,ఏప్రిల్ 9,ప్రభాతవార్త : నియోజకవర్గానికే తలమాణికమైన జీవీఎంసీ 66వ వార్డ్ నేడు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. వ్యాపారాలకు నిలయంమైనా ఈ ప్రాంతంలో అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. జోన్-6 కె మంచి ఆదాయాన్ని అందించే ఈ వార్డులో ఎటుచూసిన మౌలిక సదుపాయాలలేమి కనబడుతుంది. సుమారు 18000 ఓటర్లు ఉన్న ఈప్రాంతంలో ముస్లిం సామజికవర్గం శాతం అధికంగా ఉంది. ఇందిరా కాలనీ,అజీమా బాద్ ,నవాబ్ నగర్, సీతారాం నగర్, కైలాష్ నగర్, బీసీ రోడ్డు తదితర ప్రాంతాలతో కలిసి ఉన్న ఈ వార్డుకు వైకాపా కార్పొరేటర్ గా మొహమ్మద్ ఇమ్రాన్ ఎన్నికయ్యారు. ఇక్కడ వార్డ్ సభ్యుడు పదవి కాలం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని స్థానికులు వాపోతున్నారు. ప్రధానంగా మురుగు పారె గెడ్డలు,రహదారుల,విద్యుత్, త్రాగు నీరు,మార్కెట్ సమస్యలు పరిస్కారం కాలేదు. ఎక్కడ బడితే అక్కడ ప్రధాన గెడ్డలు కబ్జాకు గురై,వర్షాకాలంలో మురుగు బయటకు వచ్చేస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఇక కణితి మార్కెట్, రైతు బజార్ అయితే మరీ అధ్వానం. వ్యాపారులకు అవసరమైన నీరు గాని,నీడ గాని లేక అనేక అవస్థలు పడుతున్న వార్డ్ సభ్యుడు అటుగా చూడకపోవడం దారుణమని వ్యాపారులు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా చేపల బజార్ పరిస్థితి మరీ దారుణం. చినుకు పడితే చిత్తడి చిత్తడి. ఇక నివాసితులపరిస్థితిమరీదారుణం.వీధి లైట్స్ వెలగక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇక పందులు,కుక్కలు బెడద చెప్పనక్కర్లేదు. కూటమి ప్రభుత్వం రాక ముందు ఇక్కడ వార్డ్ సభ్యుడు సమస్యలు పరిష్కరించకపోయిన హంగామా కి కొదవ ఉండేది కాదని,కూటమి రాకతో వార్డ్ ను పూర్తిగా గాలికొదిలేసాడని స్థానికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని,అభివృద్ధి శూన్యం అని,కణితి రహదారి తప్ప అవగింజంతైనా అభివృద్ధికి నోచుకోలేదని ఓటర్లు సెటైర్ లు వేస్తున్నారు.

## చిత్ర కళా పరిశోధనకు చిరునామా చలపతిరావు



గాజువాక,ఏప్రిల్ 9,ప్రభాతవార్త: అరవైనాలుగు కళలలో అత్యంత ప్రముఖమైన చిత్రకళకు, దాని పరిశోధనకు చిరునామా సుంకర చలపతిరావు అని జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు టి.శ్రీ రామ్మూర్తి అన్నారు. సుంకర చలపతిరావును రాష్ట్ర ప్రభుత్వం “కళా రత్న” పురస్కారంతో సత్కరించిన సందర్భంగా స్థానిక మల్కాపురంలోని శాఖీయ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ- చలపతిరావు రచయిత, పరిశోధకుడు, జర్నలిస్టు, సామాజిక కార్యకర్త మంచి విమర్శకుడు అని కొనియాడారు. అనంతరం చలపతిరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుంకరి చలపతిరావు మాట్లాడుతూ- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారం కళా రత్న అని, ఇది తనకు లభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.హేమలత, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ , జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రకాశరావు, చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాస మనోహర్ , శివ , మహేష్ స్థానిక పాఠకులు పాల్గొన్నారు.

## పిల్లల వెయ్యిరోజుల సంరక్షణపై గర్భిణులకు అవగాహన



పద్మనాభం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : పోషణ పక్వాడాలో బాగంగా ఐ.సి.డి.ఎస్.పి.ఒ.శ్రీదేవి ఆదేశాల మేరకు పిల్లల వెయ్యిరోజుల సంరక్షణపై సిబ్బంది బుధవారం రేవిడి పి.హెచ్.సి.లో గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి. విద్యాధికారిణి మణికుమారి మాట్లాడుతూ మహిళలు గర్భిణీ దాల్చినపుడు నుండి పిల్లలు రెండువ సంవత్సరం వరకు తీసుకోవల్సిన పోషక ఆహార పదార్థాలు గురించి ఆమె అవగాహణ కల్పించారు.వైద్యులు సూచినల పాటిస్తే పిల్లలు రెండు సంవత్సరాల వరకు ఆరోగ్యంగాగాను, మానసికంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇమ్మానుయేల్ లూథరన్ చర్చ్ అభివృద్ధికి కృషి చేస్తాను

**రెవ.ఇసుకపాటి శ్యామ్‌కుమార్**



విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ఇమ్మానుయేల్ లూదరన్ చర్చ్ అభివృద్ధికి కృషి చేస్తాను అని విశ్వాసకుల మన్ననలను పొందుతానని పేరిష్ పాస్టర్ గా బాధ్యతలు చేపట్టిన శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఏసుప్రభు కృపతో తాను ఈ బాధ్యతలు చేపట్టానని అన్నారు. ఇప్పటివరకూ పరిపాలనా పరంగానూ, ఆర్థికపరంగానూ అనేక సమస్యలు ఎదుర్కొన్న ఇ మ్మానుయేల్ చర్చిని సరైన గాడిన పెట్టేందుకు కృషి చేసానని అన్నారు. సంఘస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మన వలే మన పొరుగువారిని కూడా ప్రేమించాలని కోరారు.భవిష్యత్తులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అనుకుంటున్నానని ఈ విషయంలో సంఘ సభ్యులు అందరూ సహకరించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణలో రెల్లి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం

**జై బాబా సంఘం కన్వీనర్ ఎస్ కళ్యాణముని**



విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త ఎస్సీ వర్గీకరణలో రెల్లి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని జై గౌతం బాబా సంఘం కన్వీనర్ ఎస్ కళ్యాణ ముని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ రెల్లి అభివృద్ధి సంఘం, ఇతర రెల్లి సంఘాలతో కలిసి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. తొలుత డా. బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు రెల్లి గ్రూపు కులాలకు 2 నుంచి 5శాతం వరకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. రెల్లి ఉపకులాలు ఎప్పుడూ అన్యాయానికి గురువుతూనే ఉన్నాయని అన్నారు. వర్గీకరణలో తమకు జరిగిన అన్యాయంతో తాము తమ భావితరాలు తీవ్రంగా నష్టపోతామని అన్నారు. ప్రభుత్వం స్పందించి రెల్లి గ్రూపు కులాలకు రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రెల్లి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మధుసూధన రావు, రాష్ట్ర రెల్లి సంఘం ఉపాధ్యక్షులు వెంకటరావు, చెన్నాపాల్, మొఆహన్ కుమార్, రంజిత్‌కుమార్, రంజిత తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ లేబరేటరీస్‌లో భారీ రక్తదాన శిబిరం...



భీమిని పట్నం ఏప్రిల్ 9 ప్రభాతవార్త దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ,చిప్పాడ వారు దివిస్ లో బుధవారం భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి దివిస్ సంస్థను అభివృద్ధి పథంలో నడిపించిన సత్య చంద్ర దివిని స్మరించుకుంటూ దివిస్ ఉద్యోగులు రక్తదానం చేశారు. కంపెనీ డైరెక్టర్ ఎస్.దేవేంద్రరావు, వైస్.ప్రెసిడెంట్ ఎల్వి.రమణ, జనరల్ మేనేజర్ వై. ఎస్.కోటేశ్వరరావు దివిస్ ఉద్యోగులతో కలిసి ఈ రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ దేవేందర్రావు మాట్లాడుతూ దివగంత జనరల్ మేనేజర్ సత్యచంద్ర దివి జ్ఞాపకార్థం గత 11 సంవత్సరములుగా ప్రతి సంవత్సరం 1000 మంది కి పైగా ఉద్యోగులు రక్తదానం చేస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎల్వి.రమణ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి ప్రాణాలను కాపాడితే రక్తం ఎర్ర బంగారం లాంటిది అని ఆయన అన్నారు. తదుపరి జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మొత్తం 1085 మంది రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారనీ, ఈ రక్తదాన శిబిరానికి ఎన్టీఆర్, లైఫ్ షేర్, రెడ్ క్రాస్ విశాఖపట్నం, రోటరీ ,న్యూ లైఫ్ ,రెడ్ క్రాస్ విజయనగరం, రెడ్ క్రాస్ శ్రీకాకుళం ,ఏ. ఎస్.రాజా, విశాఖ , ఎన్ వి ఎన్ మొదలైన బ్లడ్ బ్యాంకు సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తాన్ని స్వీకరించడం జరిగిందనీ ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వివిధ బ్లడ్ బ్యాంక్ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ఇలా స్వీకరించిన రక్తం అత్యవసర పరిస్థితులలో మరియు పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఏటా తమ సంస్థలకు ఇంత సహాయ సహకారాలు అందించిన దివిస్ సంస్థకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రమేష్ బాబు ,రామకృష్ణ, నాగార్జున మరియు డీజీఎం పీ. ప్రభాకర్, దివిస్ ప్రతినిధులు మహేంద్ర, మల్లికార్జున, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న బియ్యం వ్యాపారి అరెస్ట్



గాజువాక, ఏప్రిల్ 9,ప్రభాతవార్త : సర్కిల్ -3లో జాతీయ ప్రజా పంపిణీ వ్యవస్థ కు చెందిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న బియ్యం వ్యాపారి ని గాజువాక పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం....గాజువాక ప్రాంతానికి చెందిన బియ్యం వ్యాపారి పచ్చిగొల్ల క్రిష్ణ ములగాడ ప్రాంతం నుంచి పి డి ఎస్ బియ్యాన్ని గత మంగళవారం ఏప్రిల్ 1వ తేదీన అక్రమంగా తరలిస్తుండగా గాజువాక ఆర్ టీ సి డిపో వద్ద సిబ్బంది తో మాటు వేసిన సర్కిల్ -3 సివిల్ సప్లై రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మ పచ్చిగొల్ల క్రిష్ణ ను అదుపులోకి తీసుకొని,బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. దింతో క్రిష్ణ రెచ్చిపోయి రెవెన్యూ అధికారి పద్మను దుర్భాషలు ఆడడంతో పాటు దాడికి పాల్పడ్డాడు. దింతో ఉన్నతధికారులఆదేశాలమేరకు ఆర్ఐపద్మ గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసిన పోలీసులు తప్పించుకు తిరుగుతున్న కృష్ణను బుధవారం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు గాజువాక పోలీసులు తెలిపారు.

## దాకమర్రి పండగలో చోరీకి గురైన ద్విచక్ర వాహనం




భీమునిపట్నం ఏప్రిల్ 9 ప్రభాతవార్త భీమునిపట్నం మండలం దాకమర్రి పంచాయతీలో మంగళవారం అమ్మవారి పండగ మహోత్సవాలు జరిగాయి. ఈ పండగ వేడుకలను చూడడానికి తాళ్లవలస పంచాయతీకి చెందిన కాకర రమణ కుమారుడు కాకర రాకేష్ వెళ్లేందుకు తన ద్విచక్ర వాహనాన్ని పక్కన ఆపి తాళం వేసి అర్ధరాత్రి రెండు గంటల వరకు జరిగిన డాన్స్ ప్రోగ్రాంను చూసి వచ్చేసరికి తన బండి కనిపించలేదు. చుట్టుపక్కల అంతా వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాధితుడు భీమునిపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక రుణాలు యాక్షన్ ప్లాన్ విడుదల

**ఏప్రిల్ 11 నుండి మే 20 వరకు లోన్స్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్**

భీమునిపట్నం ఏప్రిల్ 9 ప్రభాతవార్త 2025 - 26 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూత రుణాలు అందించడానికి ప్రభుత్వం బుధవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్ ప్రారంభం అవుతాయనీ, ఇందులో మెడికల్ షాపు, మెడికల్ ల్యాబ్, ఎలెక్ట్రిక్ బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్, ఎలెక్ట్రిక్ ఆటో, పాసింజర్ కార్ (4 వీలర్), గూడ్స్ ట్రక్ తదితర యూనిట్ల ద్వారా అవకాశం కల్పించనున్నట్లు వారు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా తెలిపారు.

## సీతారాం నగర్ ప్రాంతంలోని ఇళ్లలోకి వచ్చిన మురుగు



గాజువాక,ఏప్రిల్ 9,ప్రభాతవార్త: జీవీఎంసీ 66 వార్డులో మంగళవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా సీతారాం నగర్ ప్రాంతంలోని పెద్ద కాలువ పొంగి చెత్తతోపాటు చుట్టుపక్కల ఉన్న ఇళ్లల్లోకి మురిగినీరు చెత్త చేరింది. దింతో దుర్వాసనతోపాటు,దోమలు బెడద ఎక్కువడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేసారు. విషయం తెలుసుకున్న 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పరిశీలించి విషయాన్ని శానిటరీ అధికారులకు చేరవేయడంతో పాటు దగ్గరుండి గడ్డలో ఉన్న మురికిని చెత్తను జీవీఎంసీ సిబ్బందితో మినీ జెసిబి పెట్టి తొలగించడం జరుగింది. ఇళ్లల్లోకి వెళ్ళిపోయిన చెత్తను కూడా జీవీఎంసీ సిబ్బందిత శుభ్రం చేయించడం జరిగింది. సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ ని స్థానికులు అభినందించారు.

## భూములు వదులుకుంటున్న రైతులకు న్యాయం చేయాలి

**ఆర్డీఓకు ఎమ్మెల్యే గంటా సూచన**



విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: ల్యాండ్ పూలింగ్ లో సేకరించిన భూముల రైతులందరికీ నష్టపరిహారాన్ని అందించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రెవిన్యూ అధికారులకు సూచించారు. ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో 2002 లో బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 500 మందికి సుమారు 100 ఎకరాల భూమిని కేటాయించారు. ఐటీ హబ్ కోసం ఈ గ్రామంలో 200 ఎకరాలను ప్రభుత్వం సేకరిస్తున్న విషయం విదితమే. ఇప్పటికే 100 ఎకరాల డి పట్టా భూములను అధికారులు సేకరించారు. ఈ విషయమై ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, ఎమ్మార్వో శ్యామ్ ప్రసాద్, రైతులతో బుధవారం సమావేశమైన ఎమ్మెల్యే అదే ప్రాంతంలో ఉన్న 100 ఎకరాల్లోని 500 మంది రైతులకు కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలని చెప్పారు. రైతులందరూ 20 సెంట్లు, 30 సెంట్ల భూములున్న వారే కావడంతో మానవతా దృక్పథంతో వారిని ఆదుకుని న్యాయం చేయాలన్నారు. రైతుల తరపున తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, తాత్రాజు అప్పారావు, మజ్జి శ్రీను, బంక్ రాజు, బాలి అయ్యప్ప పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**బీసీ కార్పొరేషన్ మేళాలో ఎమ్మెల్యే వెలగపూడి**





ఆరిలోవ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పేద ప్రజలకు అవసరమైన పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆరిలోవ కాలనీలో వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్వీర్యం అయిపోయిన బీసీ కార్పొరేషన్ న్ని మరల కూటమి ప్రభుత్వానికి వెన్నుముకైనా బీసీలను ఎవరు కాళ్ళ మీద వాళ్ళు నిలబడేటట్లు ఆలోచనతో మొట్టమొదటిసారిగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ నుండి 50% సబ్సిడీతో లోన్లు మంజూరి చేయడానికి 9, 10, 11 , 12, 13 వార్డుల ప్రజలకు లోన్లు అందించాలని బీసీ కార్పొరేషన్ లోన్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి లబ్ధిదారునకు బ్యాంకులో తప్పనిసరిగా సివిల్ స్కోర్ ఉండాలని, 50% పేద ప్రజలకు ప్రభుత్వం తరపున సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, 10 శాతమే లబ్ధిదారులు చెల్లించాలని తెలిపారు. త్వరలోనే ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు కూడా రుణమేళం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలో తూర్పు నియోజకవర్గంలో ప్రతి వార్డులో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ అందించి 500 ల కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డ్ కార్యదర్శి యల్లమిల్లి సురేష్, 9వ ఇంచార్జ్ బుడుమూరు గోవింద్, మజ్జి రమణి, తూరకపూడి బాలస్వామి పాల్గొన్నారు.



## 12న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మాన్యుసూక్త హోమం

విశాఖపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త స్థానిక మెయిన్ రోడ్డు లో గల శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం లో ఈనెల 12న మాన్యుసూక్త హోమం నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో ఈ హోమం దేవాలయం కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు ఆధ్వర్యంలో జరుగును. ఈ కార్యక్రమం రుసుము 516లుగాను తెలిపారు. ఈ హోమం ఫలితం నరగోషా, శుత్రుగోషా, ఋణబాద, గ్రహదోషా నివారణ , కార్యసిద్ది కలుగును అని ఆయన తెలిపారు.

## పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ని ప్రైవేటుపరం చేయరాదని ధర్నా




జగదాంబ ఏప్రిల్ 9 ప్రభాతవార్త పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ని ప్రైవేటుపరం చేయరాదని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్బంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు హాస్పిటల్ ను ప్రైవేటు వారికి ఇచ్చినట్లయితే వారు లాభాపేక్షతో ఉంటారే తప్ప నలభై వెల మంది కార్మికులు ఉద్యోగులు పెన్షనర్లు ఫ్యామిలీ పెన్షనర్లు ప్రయోజనాలు పట్టించుకోరని ప్రైవేటు వారు లాభాపేక్ష చూసుకుంటారన్నారు, ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ పోర్టు %డ% డాక్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కామ్రేడ్ వి ఎస్ పద్మనాభ రాజు, జనరల్ సెక్రెటరీ కే సత్యనారాయణ,సిఐటియు సెక్రటరీ బి. జగన్, ఎస్ నర్సింగ్, రాము, ఎమ్. శ్రీను, జి సూర్యనారాయణ,పెన్షనర్స్ యూనియన్ నాయకులు మంగయ్య నాయుడు, జగన్నాథ స్వామి, నాయకులు కే కన్నారావు, ఎం కనకారావు,పెద్ద ఎత్తున పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8తరగతి విద్యార్థులకు గణితం టాలెంట్ పరీక్ష...



ఎలమంచిలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలోని జంపపాలెం ప్రభుత్వ పాఠశాల లో 8వ తరగతి విద్యార్థులకు వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణితం టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు సర్టిఫికేట్ నగదు బహుమతులు జీకే బుక్స్ అందించారు. ఫౌండేషన్ కార్యదర్శి ఎం.జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థు లకు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఈ పరీక్షలు ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్స్ నగదు బహుమతి అందిస్తూ వింగ్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జ్ కె.కృష్ణారావు అభినందించారు. వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఆనంద్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డేటి సత్య నారాయణ, నాగరాజు, చిట్టి రాజు, శివ, సుధాకర్, సుబ్బారావు, నూకరాజు పాల్గొన్నారు.

## గొలుగొండ గురుకుల కళాశాలలో ఈ నెల 13న ఎంట్రన్స్ పరీక్షలు

గొలుగొండ,ఏప్రిల్ 9, ప్రభాత వార్త

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 13న ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోటేశ్వర రావు తెలిపారు. 5 తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశానికి ఇప్పటికే ఆన్లైన్ చేసుకున్న విద్యార్థులు పరీక్షలకు హాజరవాల్సి ఉందన్నారు. ఐదో తరగతి విద్యార్థులు 13వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు పరీక్షా సమయంగా నిర్ణయించారని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సమయానికి పరీక్షకు హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌ని కూడా తెలియపరుస్తూ హెచ్‌టిటిపిఎస్//ఏపిబ్రాక్‌సెట్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

## పోలవరం స్మశాన వాటికకు నిధులు మంజూరు

గొలుగొండ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జీడిగుమ్మల గ్రామపంచాయతీ శివారు గ్రామమైన పోలవరం గ్రామ స్మశాన వాటిక నిర్మాణానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 25 లక్షలు నిధులు మంజూరు చేశారని గ్రామ పార్టీ అధ్యక్షుడు కామారెడ్డి గోవింద తెలిపారు. నిధులతో సిసి రోడ్ స్మశాన వాటిక, బోరు నిర్మాణం జరుగుతుందని అన్నారు. స్పీకర్ చొరవతో పంచాయతీలో ఇప్పటికే పళ్ళు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా ఆమ్లెట్ గ్రామాలకు కూడా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు స్పీకర్ కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బుద్ధ

అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ జన్మదిన సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆమెను కలుసుకొని స్వీట్ అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలని, స్పందన కార్యక్రమంలో దరఖాస్తులు పరిష్కారానికి మీ సేవలు అందించాలని నాగ జగదీష్ కోరారు.

## యనమలను కలిసిన జనసేన నేత "తోట"





నక్కపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ స్పీకర్, శాసనమండలి మాజీ ప్రతిపక్ష నేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడును జనసేన పార్టీ నాయకులు, మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ మర్యాదపూర్వకంగా కాకినాడ జిల్లా తునిలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. రామకృష్ణుడు 44 సంవత్సరాల రాజకీయ చరిత్రకు సంబంధించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీలాంటి నాయకులు ఈ రాష్ట్రంలో ఉండటం మా అదృష్టం అన్నారు. మీయొక్క ఆలోచన కనుగుణంగా భవిష్యత్తులో పనిచేసేందుకు ముందుంటామని నగేష్ రామకృష్ణతో మాట్లాడారు.

## ఉద్యోగ మేళా వార్షిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 2025-26 సంవత్సరానకు సంబంధించిన ఉద్యోగ మేళా వార్షిక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెల 25, 26 తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అనుకూలంగా 2025-26 సంవత్సరానికి సంబంధించి వార్షిక క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా క్రమం తప్పకుండా జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో నెలలో రెండు ఉద్యోగ మేళాలను, ప్రజాప్రతినిధులు మరియు అధికారులను సమన్వయం చేసుకొని విజయవంతంగా జరిపించవలసిందిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావును ఆదేశించారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## 14న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతోత్సవం : కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జన్మదిన మహోత్సవము పురస్కరించుకొని ఏప్రిల్ 14వ తేది సోమవారం డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతోత్సవం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 14వ తేది సోమవారం ఉదయం 9 గం.లకు అనకాపల్లి 4 రోడ్లు కూడలి, నెహ్రూ చౌక్ యందు అంబేద్కర్ విగ్రహానికి పూలమా లాంకరణ చేయడం జరుగుతుందని, అనంతరం జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఉదయం 10గంటలకు స్థానిక గుండాల జంక్షన్, ఎస్.ఆర్.శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్ నందు జయంతోత్సవం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు,ఎస్.సి.సంఘాల వారిని ఆహ్వానించడం జరిగిందన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘనాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గురుకులంలో ప్రవేశ పరీక్షలకు సిద్ధం: ప్రిన్సిపల్ "సువర్ణ"

నక్కపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి గ్రామీణ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఐదవ తరగతి ఇంటర్ ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 13 న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రిన్సిపల్ సువర్ణ కుమారి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలు నక్కపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుండి 4.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ విషయాన్ని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థిని వారి తల్లిదండ్రులు గుర్తించి సహకరించాలని కోరారు. ఈ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విద్యార్థినిలు హాల్ టికెట్లను నెట్ సెంటర్ ద్వారా అప్లోడ్ చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సబ్బవరం ఏప్రిల్ 9 ప్రభాతవార్త



సబ్బవరం లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ సెకండియర్ విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ ను మరియు టెక్స్ట్ బుక్స్ ను పంపిణీ కార్యక్రమం ప్రిన్సిపల్ పి మురళీధర్ మరియు ఇన్చార్జ్ ప్రిన్సిపల్ జోన్ ఆనంటకు చేతుల మీదగా పంపిణీ చేయగా, అడ్మిషన్స్ జరుగుతున్నవని ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలో ఉన్న గ్రూపులకు ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్ఈసి, ఆదివేణంగా ఒకేషనల్ (గ్రూప్ ఏ.ఎం ఎ.ఎన్ఏటి, సిఎస్ఇ, ఈటి, ఈటిఎఫ్, ఏఎంఎల్ఏటి, ఎంపి హెచ్ డబ్ల్యు, పి టి అండ్ అప్రెన్స్ ప్రారంభం అయ్యాయని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సుభాషిని తెలియజేశారు. ఈ సంవత్సరం నుండి మొదటి సంవత్సరం ప్రవేశ పొందే విద్యార్థులకు కొత్త కోర్సులు ప్రవేశాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు జరుగుతాయని అని తెలియజేశారు.

## రేజేటి మారుతి ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామునికి పుష్పాంజలి



కసింకోట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోటలోని జాతీయ రహదారి వద్ద వేంచేసియున్న శ్రీ కోదండ రాముని ఆలయంలో మంగళవారం రాత్రి పుష్పాంజలి కార్యక్రమం శ్రీమాన్ రేజేటి రామాచార్యులు తనయుడు రేజేటి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీరాముని కళ్యాణం నుండి మంగళవారం రాత్రి వరకు శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోలాటాలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే సవరించాలి : సిపిఎం

నక్కపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే రద్దు చెయ్యాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో రాజయ్యపేటలో వినూత్న పద్ధతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలు, చెయ్యడానికి పనులు లేక, ఇప్పటికే పెరిగిన ధరలకు పలు పరిస్థితుల్లో అవస్థలు పడుతున్నారని గోరుచుట్టూ మీద రోకలి పోటు లాగా ప్రజలు మరింత భారం పడుతుందని అన్నారు ప్రస్తుతం గ్యాస్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ పై 2రెండు రూపాయలు పెంచినదని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలు,పెట్రోల్, డీజిల్ ధరలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్, మండల కమిటీ సభ్యులు ఎం.మహేష్, నూకరాజు, అప్పారావు, వీరబాబు,జగ్గ, స్వామి, కాశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ దుర్గ మాంబ అమ్మవారిని దర్శించుకున్న పంచకర్ల వెంకటేశ్వరరావు



సబ్బవరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సబ్బవరం మండలం నార్వాడు పంచాయతీలో బుధ వారం ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు సోదరులు శ్రీ పంచకర్ల వెంకటేశ్వం రావు బుధవారం నారపాడు పంచాయతీ బలిజ పాలెంగ్రామం లో వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి కొండాజి దంపతుల ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ దుర్గమాంబ గుడి 3వ వార్షికోత్సవం, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మండల నారపాడు సర్పంచ్ మామిడి శంకర్రావు, బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకట రమణ, సాలాపు వెంకటేశ్వర రావు, శరగడం రాము, బైలపూడి దేముడు బాబు,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, గొర్లి నూకరాజు, సింగంపల్లి శ్రీనివాస రావు కంచిపాటి రాంబాబు కర్రీ నర్సింగరావు, బంతి కోళ్ల పద్మ,తాటిపాముల శేఖరు, జెట్టి ప్రసాద, జెట్టి అప్పలరాజు, మామిడి నానాజీ, కాపు శెట్టి ప్రసాద్, బొడ్డపల్లి సూరిబాబు, కిల్లి వెంకట సత్యనారాయణ, మామిడి ప్రసాద్, బొల్లం శీను, బలిరెడ్డి నూకరాజు, తమ్మనాల సత్యనారాయణ, మేడపాటి రాము, పల్లి మంగరాజు సాడి సాయిరాం, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి.. ఎన్.నర్సాపురంలో కూలీలు నిరసన

నక్కపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఉపాధి కూలీలకు పెండింగ్‌లో నాలుగు కోట్లు రూపాయలు, జిల్లాలలో ఉన్న ఎనబై కోట్లు రూపాయలు ఉన్న బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేష్‌లు ఎన్.నర్సాపురంలో జరుగుతున్న ఉపాధి పనులు వద్దకు వెళ్లి కూలీలతో బకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ వారాలు తరబడి కూలీలకు బకాయి లు చెల్లించకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. ఒకవైపు పెరిగిన ధరలు,మరో వైపు కూలీ సకాలంలో చెల్లించకపోతే మట్టి మనుషులు కూలీలు ఎలా బ్రతకాలి, ప్రభుత్వానికి కనీసం జాలి,దయ కాని కారం కూడా లేకుండా ఉన్నారు. నెలల తరబడి బకాయిలు పెట్టి కూలీల కుటుంబాలను ను పస్తులతో ఉంచుతున్నారు, చేసిన పనికి పదిహేను రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని, చట్టం ఉన్నా దాన్ని అమలు చేయకుండా చట్టాన్ని ఉల్లంఘించి కూలీలకడుపు మాడ్చుతున్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించకపోతే ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమణ, దుర్గ, అప్పారావు, దేముడు బాబు, బాబూరావు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒకసారి కోర్స్ పూర్తి ఐతే మనలను పట్టించుకునే వారు ఉండరు

### మనకు మనమే ఎదగాలి : ఏపీ హైకోర్టు న్యాయమూర్తి విఆర్‌కే కృష్ణ సాగర్



సబ్బవరం ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో గల దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంలో బుధవారం న్యాయవిద్య- న్యాయవాద వృత్తి అనే అంశం మీద గౌరవ ఉపన్యాసంనిర్వహించారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి వి.ఆర్.కె.కృపాసాగర్ విద్యార్థులు ఉద్దేశించి గౌరవ ఉపన్యాసం అందించారు. విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రో.డిసూర్య ప్రకాశరావు స్వాగత ఉపన్యాసం చేసారు. గౌరవ న్యాయమూర్తి విఆర్ కె కృపా సాగర్ మాట్లాడుతూ, ఒక సారి కోర్స్ పూర్తి ఐతే బయట ప్రపంచంలో మనలను పట్టించుకునే వారు ఉండరని మనకు మనమే ఎదగాలని, అందుకే ఉన్న సమయంను సద్వినియోగం చేసుకుని యూనివర్సిటీలో ఉన్న అవకాశాలు అందిపుచ్చుకుని ఎదగాలని అందుకు తగ్గ వాతావరణం ప్రతి విశ్వ విద్యాలయంలో కల్పించ బడిందని తెలుపుతూ యూనివర్సిటీ అంటే చదువుల నిలయం అని, ఇక్కడ ఉంటే బుక్స్ చేసువికోవచ్చు విశ్వావిద్యాలయ ఇంచార్జి రిజిస్ట్రార్ డా.విశ్వచంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాచవరం, పోచవరం గ్రామాలను 41.15 కాంటూరులో కలపాలి..!

### - అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్

కూనవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కూనవరం మండలంలోని కాచవరం, పోచవరం గ్రామ పంచాయితీలను పోలవరం ప్రాజెక్టు ముంపులో భాగంగా 41.15 కాంటూరులో చేర్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామపంచాయి తీలలోని గ్రామాలు 2006 వరదల లెక్కల ప్రకారం మరూన్ విలేజ్లుగా( చుట్టూ వరద ఉండే గ్రామాలు) ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి ఏడాది వరదల వలన ఈ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పోలవరం ముంపులో 41.15 కాంటూరులో కలపాలని, ఈ మేరకు పోలవరం ఆర్ అండ్ ఆర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అభిషేక్‌ను బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని వివరించారు. ఈ సమస్యను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కూడా తాము కోరడం జరిగిందని అన్నారు. వారు సానుకూలంగా స్పందిం చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నల్లగొర్ల రాజు, షేక్ సుభాని, పూనెం శ్రీరాములు, కొర్రపాటి శ్రీనివాస్, మల్లాది రాంబాబు, ఓలేటి ఈశ్వరరావు, ఆలూరి రవీంద్ర, తోటకూర వీర్రాజు, హరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి.! కేసు నమోదు చేసిన పోలీసులు



నక్కపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గ్రామంలో అనుమానస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందిన సంఘటన .! సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఆవాల లక్ష్మి (61) అనే మహిళ మృతిపై ఆమె కుమారుడు ఆవాల సురేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా సీఐ కె.కుమారస్వామి కేసు నమోదు చేశారు అందుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ సన్నిబాబు బుధవారం స్థానిక విలేకర్లకు తెలిపారు. ఉద్దండపురం గ్రామానికి చెందిన ఆవాల సురేశ్ మార్నింగ్ స్టార్ ట్రావెల్ బస్సులో డ్రైవర్గా పని చేస్తుండగా, ఇదే గ్రామానికి చెందిన వెలంశెట్టి శ్రీను శ్యామోలీ ట్రావెల్లో డ్రైవర్గా పనిచేస్తు న్నారని చెప్పారు. ఇటీవల ఆవాల సురేశ్ మార్నింగ్ స్టార్ ట్రావెల్లో మానేసి, శ్యామోలీ ట్రావెల్లో జాయిన్ అయ్యేందుకు హైదరబాద్ వెళ్తుండగా, శ్యామోలీ ట్రావెల్ క్లీనర్కు డ్రైవర్ వెలంశెట్టి శ్రీనుకు ఫోన్ చేసి సురేశ్ ను తిట్టినట్టు చెప్పారు. ఈ విషయం తెలిసి శ్రీను, సురేశ్ తిట్టుకున్నారని చెప్పారు. ఆ తరువాత ఈ నెల4 వ తేదీన గ్రామ పెద్దల సమక్షంలో వీరీ గొడవపై ఉద్దండపురంలో పంచాయతీ కూడా పెట్టారు. పంచాయతీ జరుగుతుండగా ఇరువర్గాలు గొడవపడ్డారు. దీంతో శ్రీను, అతడి కుటుంబ సభ్యులు సురేష్, ఇతడి తల్లి లక్ష్మీపై దాడిచేశారు. పెద్దలు ఇరువర్గాలను ఇళ్లకు పంపేశారు. అయితే లక్ష్మీకి 5న కడుపునొప్పి ఎక్కువగా రావడంతో స్థానికంగా వున్న ఆర్ఎంపీ వైద్యుడికి చూపించారు. తగ్గక పోగా 7న అక్కడి నుంచి నక్కపల్లి ఆస్పత్రికి తరలించగా, అక్కడినుంచి తుని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఆమె ఆరోగ్యం కుదటపడక పోవడంతో 8 రాత్రి విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండగా, లక్ష్మి పరిస్థితి తీవ్ర విషమంగా మారడంతో మరలా నక్కపల్లి ఆస్పత్రికే తీసుకొస్తుండగా మార్గమధ్యలో మరణించినట్టు ఎస్ఐ చెప్పారు. అయితే గ్రామంలో పెద్దలు తగవుపెట్టిన రోజు ఆవాల శ్రీను తనను,తన తల్లిని కొట్టిగాయపర్చారని, ఆమె మృతికి కారణం అతనేనని సురేశ్ ఫిర్యాదు ఇచ్చినట్టు చెప్పారు. ఫిర్యాదు మేరకు లక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు అనుభవిగ్యులైన వైద్యులు పోస్టుమార్టం నిర్వహించేందుకు మత దేహాన్ని పంపించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. పోస్టుమార్టమ్ రిపోర్ట్ అనంతరం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సి.సి.టి.ఎన్.ఎస్.లో నమోదు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐజి ఎఫ్.ఎస్.ఎల్. డైరెక్టర్ జి.పాలరాజు

అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంత నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐజీ ఎఫ్.ఎస్.ఎల్. డైరెక్టర్ జి.పాలరాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐజీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐజీ పాలరాజు మాట్లాడుతూ పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతిని సి.సి.టి. ఎన్.ఎస్‌లో సమయానికి నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో అన్ని రివ్యూ మీటింగులు సి.సి.టి. ఎన్.ఎస్. ఆధారంగా నిర్వహించనున్నందున, ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీలు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలోని గ్రేవ్ కేసులు పరిశీలించడంతో పాటు, సి.సి.టి.ఎన్.ఎస్. వినియోగంలో ఉన్న అవరోధాలను తొలగించేందుకు ఐజీ పాలరాజు హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించాలనే దృష్ట్యా, సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో నిందితుల ఫోన్ నంబర్, ఇమెయిల్ ఐడి, ఐపీ అడ్రస్ ఆధారంగా త్వరితగతిన లోకేషన్ గుర్తించి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లోని పోలీస్ స్టేషన్‌లో ఎక్కువగా ఏ రకమైన కేసులు నమోదు అవుతున్నాయో గుర్తించి, అటువంటి కేసులను సమీక్షించి తగ్గించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెట్టీ కేసుల నమోదు, కోర్టులలో జరిమానా విధింపు తదితర అంశాలపై కోర్టు కానిస్టేబుళ్లను అధికారులు పర్యవేక్షించాలని సూచిం చారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ డ్రోన్‌ల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, జాతర్ల వద్ద నిఘా పెంపు చేయాలని, అలాగే పేకాట, ఓపెన్ డ్రింకింగ్, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రముఖ ఆలయాలు, ప్రార్థన స్థలాలు, లేడీస్ హాస్టళ్ల భద్రత కోసం సీసీ కెమెరాలు, లేడీస్ హాస్టల్స్ భద్రతాకు వాచ్‌మెన్ ఏర్పాటు చేయించాలన్నారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో ఆలస్యం లేకుండా తక్షణమే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలన్నారు. హిస్టరీ షీట్లు కలిగిన నేరస్తుల ప్రవర్తనపై నిఘా ఉంచి, కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. హత్య, రేప్, గంజాయి, రోబరీ, దొంగతనాలు, పోక్సో కేసుల్లో నిందితులపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవసరమైతే రౌడీ/హిస్టరీ షీట్లు ప్రారంభించాలన్నారు. 112 నంబరుకు వచ్చిన అర్జెంట్ కాల్స్‌కు వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి చెరుకుని సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి లభించే ప్రాంతాలు సేవించే వారి వివరాలను, సమాచారం ఏబీసీ కేటగిరి కింద సేకరించి జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలన్నారు. పోలీసు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గంజాయి, చోరీలు నియంత్రణ, లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం, సి.సి.టి.ఎన్.ఎస్. డేటా నమోదు వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్పీ ఎం.శ్రావణి, నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ట్రైనీ డిఎస్పీ ఎం.వి.కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, లక్ష్మి, రమేష్, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, సురేష్, వెంకన్న, రమణయ్య పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు అతిథి దేవోభవ సంస్థ మందులు పంపిణీ



వి.మాడుగుల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలో వీరవల్లి అగ్రహారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అతిథి దేవోభవ సేవా సంస్థ హోమియోపతి మందు పంపిణి చేసింది. బుధవారం అతిథిదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఆరిపాక కామేశ్వర రావు వేసవి కాల జాగ్రత్తలు చెబుతూ ఎండ తీవ్రతను, వడదెబ్బను తట్టుకునేందుకు ముందస్తు చర్యగా వడదెబ్బ ఉపశమనం నకు నేట్రం మూర్ 6 ఎక్స్ 200 ఎం.ఎల్ పెద్దలకు 10 పిల్స్, పిల్లలకు 5 పిల్స్ చేతికి తగలకుండా నాలుగుపై ఒక్కసారిగా వేసుకొని చప్పరించాలని తెలియజేశి అందించారు. వేసవి అంతా కాపాడుతుందని తెలిపారు ఈ మందును వేసుకునేవార అరగంటసేపు ఎటువంటి ఆహారాన్ని పానీయాలను తీసుకొనరాదని వైద్యులు సలహా ఇచ్చారు. పాఠశాల సిబ్బంది ప్రధానోపా ధ్యాయుడు డి కిషోర్, ఉపాధ్యాయులు జీ విజయలక్ష్మి, జే.అనురాధ, పివీ ఆనంద్, వై.సూర్యకుమారి పాల్గొన్నారు.

## భక్తి భావం పెంచుకోవాలి : పెందుర్తి వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవి

సబ్బవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



సబ్బవరం మండలంలో బుధవారం పెందుర్తి నియోజక వర్గం వైయస్ఆర్సీపీ నాయకులు గండి రవి సబ్బవరం మండలం బలిజపాలెం గ్రామంలో దుర్గాలమ్మ ఆలయం కమిటీ వారి ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వారి ఆలయం 3వ వార్షికోత్సవం వేడుకలలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి కష్ట సుఖాలలో ఆ అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరిపైన ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ సుభిక్షంతో మెలగాలని ఆ అమ్మవారిని కోరుకున్నారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ తాసుబిల్లి కనకరాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేనాపతి దుర్గ అప్పారావు వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు, ఐడి బాబు, సిరపరపు వాసు, బత్తిన వెంకట్, బలిజిపాలెం వైస్సార్సీపీ నాయకులు మామిడి రాము, ముక్క శ్రీను, కె చక్రీ, గండి రవికుమార్ యువసైన్యం ఉన్నారు.

## చెరుకు రైతుల బకాయిలన్నీ చెల్లించాలి

### క్రషింగ్‌ను కొనసాగించాలి -ఫ్యాక్టరీ వద్ద రైతులు ఆందోళన




చోడవరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్‌ను కొనసాగించాలని, రైతుల బకాయి పేమెంట్లు వెంటనే పూర్తిస్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోవాడ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ జనవరి 20న క్రషింగ్ ప్రారంభించినా, నేటి వరకు అనేక అవాంతరాలతో ఈసురోమని ఫ్యాక్టరీ నడిచిందన్నారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన చెరుకును ఫ్యాక్టరీకి తీసుకురావటం, అనేక అవాంతరాలతో రోజుల తరబడి ఫ్యాక్టరీ ఆగిపోయిన అక్కడే పడిగాపులుపడాల్సిన పరిస్థితిని దాపురించిందన్నారు. ఈ సమస్యలపై రైతు సంఘాలు, సిఐటియు ఆధ్వర్యం లో గత నెల 21న మహా ధర్నా నిర్వహించడంతో క్రషింగ్ కు ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహిస్తా మని, ఇప్పటి వరకు చెరుకు తోలిన రైతులకు పేమెంట్లను చేస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం హామీ ఇచ్చిందని అన్నారు. కానీ రైతులు ఈ ఏడాది ఇప్పటి వరకు తోలిన చెరుకుకు సుమారు 36 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉండగా కేవలం ఐదు కోట్ల రూపాయలను బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. ఇప్పటి వరకు బకాయి ఉన్న మొత్తం పేమెంట్లను వెంటనే చెల్లించాలని, క్రషింగ్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వి.నాయుడు మాట్లాడుతూ ఇప్పటికీ పొలాల్లో చెరుకు పంట పండించి ఫ్యాక్టరీ తీసుకురావడానికి అనేక గ్రామాల్లో చెరుకు ఉందని ఆ చెరుకు పూర్తయ్యే వరకు క్రషింగ్ కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణ, రాజు, శ్రీను, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జి.భీమవరంలో నేచురల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్

కసింకోట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కసింకోట మండలంలో బుధవారం ప్రకృతి వ్యవసాయ విభాగంలో నేచురల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జి.భీమవరం గ్రామంలో అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ సి.హెచ్ లచ్చన్న ఆధ్వర్యంలో ఫార్మర్ ద్వారపు రెడ్డి రమణ, ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శిక్షణకు హాజరైన శిక్షకులు ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్, నోడల్ ఆఫీసర్స్ లకు క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మోడల్ మేకర్ కాయల దేవి ఫీల్డ్‌లో ఎటిఎం మోడల్ విధానమును డెమో ప్లాట్ గా వేసి చూపించి అవగాహన కల్పించారు. సుందరయ్య పేట గ్రామంలో మెగా ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ను పరిశీలించి షాపులో ఉన్న కషాయాలు, ద్రావణాలను కె. అరుణ ను అడిగి తెలుసు కషాయాల తయారీ విధానమును శిక్షకులకు ప్రాక్టికల్‌గా సీనియర్ అసోషియేట్ కుంజా అనంతరామ్, సీనియర్ అసోషియేట్ నీలిమ సమక్షంలో తయారు చేసి చూపించారు. రైతులు, డ్వాక్రా మహిళలు ప్రకృతి వ్యవసాయ జిల్లా, డివిజన్ కేడర్, మండల కేడర్స్ ఎ.పి.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాకలపాడులో పేకాట రాయుళ్ళపై పోలీసులు దాడి

గొలుగొండ ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలో పాకలపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై పోలీసులు దాడి చేసి 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామారావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం అందిందని ఈ సమాచారంతో ఇబ్బందితో కలిసి దాడి నిర్వహించగా 9 మంది వ్యక్తులు పట్టుపడ్డారన్నారు. వీరు వద్ద నుండి 4000 నగదు స్వాధీనం చేసుకున్నామని 9 మందిపై కేసు నమోదు చేశామన్నారు.

## నేడు వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం..!

నక్కపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ 33/11 కేవీ, పరిధిలో ఉన్న గొడ్డిచెర్ల 11 కెవి పీడర్ నందు పలు అభివృద్ధి పనుల నిమిత్తం పలు గ్రామాలకు వెళ్లే ప్రదేశాల్లో ఆర్ డిఎస్ఎస్ మరమ్మతులు కారణంగా గురువారం విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని డి ఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏఈ కృష్ణ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు వేంపాడు, చిన్న దొడ్డిగల్లు, రేబాక, డీజే పురం, రమణయ్యపేట, డొంకాడ, ముకుంద రాజుపేట, చీడిక, రేవల్ల కొత్తూరు, తిరుపతి పాలెం, దోసలపాడు గ్రామాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని, ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

## గ్రామాల్లో ఇటుకల పండుగ సందడి




**డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మండలంలోని 18 పంచాయితీల్లో ఉన్న గిరి గ్రామంలో ఇటుగల పండుగను ఎంతో బంగారంగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ పండగలో భాగంగా రహదారిలో పజూర్ల సందడి చేస్తూ మహిళలందరూ అడ్డంగా తాళ్లు కట్టి రహదారిలో రాకపోకలు సాగిస్తున్న వాహనాదారుల నుంచి చందాలను వసూలు చేస్తున్నారు. వచ్చిన చందాలలను పండుగ ముగిసిన తర్వాత మహిళలందరూ కలిసి వనభోజనం చేసుకుంటూ ఆనందంగా గడుపుతారు. గ్రామంలో థింసా నృత్యాలతో మారుమోగిస్తున్నారు. ఈ పండుగ వారం రోజులుగా కొనసాగుతుందని ఆయా గ్రామాల గిరిజనులు వాపోతున్నారు.

## జాతీయ క్రీడాకారు లోహిత్‌ని అభినందించిన అరకు ఎంపి

**డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



ఇటీవల విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం యూనివర్సిటీ జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో సత్తా చాటిన శెట్టి లోహిత్ జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించాడు ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు ఉండడం కారణంగా బుధవారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో ఓ శుభకార్యానికి హాజరైన సందర్శించిన అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి లోహిత్ గృహాన్ని సందర్శించి అభినందించారు. సాధించిన బంగారు బతకలను తిలకించి క్రీడా పోటీల్లో దేశానికే ఆదర్శం కావాలని ఆశీర్వదించారు. క్రీడారంగంలో ఎటువంటి సహాయ సహకారాలున్న ఉన్న నేరుగా సంప్రదిస్తే అన్ని విధాలుగా ప్రోత్సాహకం అందిస్తామని ఆమె అన్నారు.

## ప్రమాదకరంగా పాడేరు ఘాట్ రోడ్డు



### కేబుల్ నిర్మాణం పనులతో ప్రమాదాలు

**పాడేరు,ఏప్రిల్9,ప్రభాతవార్త**

పాడేరు ఘాట్‌లో కేబుల్ పనులు నిమిత్తం రోడ్డు ప్రక్కన నుండి దారిపొడవునా గోతులు తీయడంతో ఘాట్ రోడ్డు ప్రమాద కరంగా మారిందని వైసిపి అల్లూరి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి, డా.వైఎస్ఆర్ టిఎస్ఆర్ వ్యవస్థాపకులు డా.తెడబరిక సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుదవారం అయన మాట్లాడుతూ పాడేరు ఘాట్‌లో కేబుల్ నిర్మాణం కోసం దారి పొడవునా గోతులు తీస్తున్నారని కేబుల్ వైర్ వేసిన తర్వాత ఆ గోతులను సరిగా కప్పకపోవడం వలన అలాగే జేబుల్ వైర్లు వేసినా వెంటనే మట్టిని పూడ్చకపోవడం వలన వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అంతే కాకుండా ఘాటు రోడ్డు కావడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పుకోవడానికి వీలు లేకపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని సురేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘాట్ రోడ్డు మార్గంలోనే అనేక వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయని దీంతో ఘాట్‌లో వాహనాలు తప్పుకోవడానికి వీలు లేకపోవడంతో కేబుల్ గోతుల్లో వాహనాలు పడి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి పాడేరు ఘాట్ రోడ్డులో కేబుల్ నిమిత్తం తీస్తున్న గోతులను కేబుల్ వేర్లు వేసిన వెంటనే మట్టితో పూడ్చి అవసరమైతే రోలింగ్ చేయాలని లేదంటే వర్షాకాలంలో కేబుల్‌కు తీసిన మట్టి కుంగిపోయి ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించుకునే సమయంలో ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉందని సురేష్ కుమార్ అన్నారు. తక్షణమే పాడేరు ఘాట్‌లో కేబుల్ గోతులను పూడ్చే పనులు సంబంధిత అధికారులు చేపట్టి ఘాట్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డా.సురేష్ కుమార్ డిమాండ్ చేసారు.

## అడవి తల్లి బాటతో డిప్యూటీ సిఎం పవన్‌పై గిరి ప్రజల్లో మరింత విశ్వాసం

**పాడేరు,ఏప్రిల్9,ప్రభాతవార్త**



అడవి తల్లి బాట కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పర్యటనకు అరకు ఏజేన్సీ వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన మారుమూల గ్రామాల్లోని ప్రజలకు విద్య, వైద్యం, మెరుగైన జీవితం అందించాలని ఉద్దేశంతో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేయడంతో గిరిజన ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు ఈ ప్రాంత గిరిజనుల తరుపు ప్రత్యేక కృతజ్ఞతలు జనసేన పార్టీ పాడేరు అధికార ప్రతినిధి బింకుల దివ్యలత తెలిపారు. అయితే సింగపూర్‌లోని ఒక స్కూల్లో అగ్నిప్రమాదం జరిగి కన్న కొడుకు గాయపడి ఆసుపత్రిలో చేరారనే వార్త తెలిసిన గిరి జనులకు కురిడి గ్రామం సందర్శిస్తానని ఇచ్చిన మాట కోసం మనసులో ఆందోళన ఉన్న అడవి తల్లి బాట కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న తర్వాతనే సింగపూర్‌కు బయలుదేరిన నాయకుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆన్నారు. ఇది నాయకుడు అంటే, అది మా జనసేన అధినాయకుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంటే అని దివ్యాలతా అన్నారు. పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు జనసేన అధికార ప్రతినిధి దివ్యలత పేర్కొన్నారు.

## 21న పాడేరు ఐటిడిఏ పాలకవర్గ సమావేశం

### ఐటీడీఏ ఇన్చార్జి పీవో జాయింట్ కలెక్టర్ డా.ఎంజె అభిషేక్ గౌడ



**పాడేరు,ఏప్రిల్9,ప్రభాతవార్త**

పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటిడిఏ )పాలకవర్గ సమావేశాన్ని ఈనెల 21న ఉదయం 11గంటలకు నిర్వహిస్తు న్నామని ఐటీడీఏ ఇంచార్జ్ పీవో, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి, పార్లమెంట్ సభ్యులకు, జిల్లా పరిషత్ అధ్యక్షులకు, ఎమ్మెల్సీలకు, శాసనసభ్యులకు మండల పరిషత్ అధ్యక్షులకు, జడ్పిటిసిలకు సమాచారం పంపించామని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఐటిడిఏ పాలకవర్గ సమావేశానికి ఈనెల 21న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని అయన కోరారు.

## పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలి..

### జర్రెల పంచాయితీ సర్పంచ్ బొర్గం. భాగ్యవతి..

**ముంచంగిపుట్టు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్రేల పంచాయితీ కేంద్రంలో సర్పంచ్ బొర్గం. భాగ్యవతి అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి పంచాయతీ అభివృద్ధికి తీర్మానాలు చేశారు. బుధవారం ఈ సమావేశంలో సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి వార్డు మెంబర్లు ప్రజలు పంచాయతీ సిబ్బంది సహాయ సహకరులు అందించాలని అన్నారు.జర్రేల గ్రామ పంచాయితి పరిధిలో 16 గ్రామానికి సంబంధించిన అభివృద్ధి సమస్యలను పరిష్కరించుటకు వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి ప్రణాళిక సిద్ధం చేరన్నారు. గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్య గ్రామపంచాయతీ భవనం అంగన్వాడి భవనం కమ్యూనిటీ భవనం తారు రోడ్డు గ్రావెల్ రోడ్డు, మట్టి రోడ్డు, సీసీ రోడ్లు, డ్రైనేజ్ లు, హ్యాండ్ బోరింగ్లు, హౌసింగ్ మోటర్,పైపులైన్, టేపులు, ట్యాంక్‌లు ఏర్పాటు, ఆర్థిక సంవత్సరం 2025–2026సంలో ప్రణాళిక గూర్చి చర్చించుకొని తీర్మానించుకోవటం జరిగిందని ఆమె అన్నారు. పంచాయతీ అభివృద్ధికి అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు చేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గణపతి పరశురామ్ నీలకంఠం కంగుపతి, మధు సొంబ్ర సురేష్ పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ నుంచి 18 వరకూ పాడేరు డివిజన్ విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు,ఏప్రిల్9,ప్రభాతవార్త**

ఈ నెల 10వ తేదీ (గురువారం) నుండి 18 వ తేదీ శుక్రవారం వరకు ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పాడేరు డివిజన్ లోని 132 కె వి ఎండపల్లి వలస సబ్ స్టేషన్ లో ఫీడర్ మరమతుల నిమ్మితం 132 కెవి అరకు -పాడేరు ఫీడర్ సర్క్యూట్-1, సర్క్యూట్ -11లో ఒక సర్క్యూట్‌కు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు బుధవారం పేర్కొన్నారు. అలాగే మరొక సర్క్యూట్‌లో విద్యుత్ సరఫరా ఉండునన్నారు. అనివార్య పరిస్థితుల్లో విద్యుత్ సరపరకు అంతరాయం కలిగితే, వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు కోరారు.

## నర్సీపట్నంలో యువకుడి దారుణ హత్య

**నర్సీపట్నం,ఏప్రిల్ 9,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ అయ్యన్నకాలనీలో యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. టౌన్ సిఐ గోవిందరావు తెలిపిన ప్రాథమిక సమాచారం ప్రకారం నర్సీపట్నం మున్సిపాలిటీ అయ్యన్న కాలనీలో మంగళవారం రాత్రి తలుపులమ్మ తల్లి పండగ జరిగిందన్నారు. జాతర జరుగుతున్న సమయంలో చిత్రాడ మహేష్, రుత్తల దుర్గా ప్రసాద్ మద్యం సేవించి ఘర్షణ పడ్డారన్నారు. దీంతో ఆ గొడవను సర్దుమనగడంతో ఇళ్లకు వెళ్లిపోయారు. మళ్లీ ఇద్దరు ఫోన్లో గొడవపడటంతో ప్రసాద్‌ను కత్తితో పొడిచి హత్య చేశాడు. ఇదే సమయంలో అడ్డుగా వచ్చిన మరో యువకుడికి కూడా గాయాలయ్యాయని సీఐ తెలిపారు. నిందితుడు మహేష్ పరారయ్యాడని, గాలిస్తున్నామని తెలిపారు.

## రెండు గ్రామాల్లో సి.సి.ఐ.యం.ఏచే చేతిపంపులు ఏర్పాటు



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

వేసవిలో గిరిజన ప్రజలు త్రాగునీటి సమస్య రాకుండా కాకినాడ జిల్లా తుని సి.సి.ఐ.యం సంస్థ( ఎన్.జి.ఓ) ప్రత్యేకంగా చిన్నయ్యపాలెం సమీప గమ్మేలపాలెం, ఊర్లకులపాడు గ్రామాల్లో రెండు త్రాగునీటి చేతిపంపులను రూ.2 లక్షలు వ్యయంతో నిర్మించి బుధవారం ప్రారంభించడం జరిగిందని జడ్డంగి పాస్టర్ పి. చిరంజీవి( జీవన్ కుమార్ ) తెలిపారు. ఊర్లకుల పాడు గ్రామంలో పాస్టర్ నరసయ్య వారి సూచించిన ఏర్పాటు చేసిన బోరు వలన 50 కుటుంబాలకు త్రాగునీటి సమస్య తీరుతుందని చిరంజీవి అన్నారు. గమ్మెలపాలెం కొండ ప్రాంతంలో నివసిస్తున్న 11 కొండు గిరిజన తెగ కుటుంబాలకు త్రాగునీటి సమస్య తీరిందని అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రెవ రెండ్ పి. ప్రసాదరావు, పాస్టర్ పెలోషిప్ ప్రెసిడెంట్ పి.చిన్నాలు దొర, పాస్టర్‌లు పి. చిరంజీవి ( జీవన్ కుమార్), నరసయ్య, చిన్నారులు, గ్రామస్తులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో 15 గ్రామాల్లో మహిళా పాల ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాట్లు..

### పశు వైద్య సహాయ సంచాలకులు పి.చంద్రశేఖర్

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



జిల్లాల్లో 15 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రతీ గ్రామంలో ఒక మహిళా పాల ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పశు వైద్య సహాయ సంచాలకులు( చింతపల్లి) పి.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జడ్డంగి పశువైద్యశాల జడ్డంగి, చెరుకుంపాలెం పాల ఉత్పత్తి దారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడు గ్రామాల్లో కొనసాగుతున్న పాల కేంద్రాలలో నమోదు కాని మహిళా రైతులు 11 మంది పేరున పాలఉత్పత్తిదారులు సంఘం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈసంఘం వలన మహిళకు గుర్తింపుతో బాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై ఇచ్చే అన్ని పథకాల్లో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. రిజిస్ట్రేషన్ నిమిత్తం ఒక్కో సభ్యురాలకు రూ. 11 లు మాత్రమే ఖర్చు అవుతుందని అన్నారు. పాల ఉత్పత్తి పెరిగితే బల్క్ మిల్క్ సెంటర్ కూడా ఏర్పాటుకు సహకారం ఉంటుందన్నారు. మహిళా పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం ద్వారా గడ్డి విత్తనాలు, దాణా. సబ్సిటీపై ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ జిల్లాల్లో 20 పాల కేంద్రాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. కొయ్యురు మండలంలో ఆరు, రాజవొమ్మంగి ఐదు, అడ్డ తీగల నాలుగు, గంగవరం రెండు, దేవీపట్నం మండలంలో ప్రస్తుతం 20 పాల డయరీలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. అడ్డతీగల సహాయ సంచాలకులు సి.హెచ్.గణేష్, రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా. తరుణ్ కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, చింతపల్లి ఏ.డి కార్యాలయ డి. ఇ. ఓ దేవుడు బాబు, సచివాలయ పశు వైద్య సం చాలకులు గొంది రమణ, సుబ్బరాజు, అడ్డతీగల ఏ. హెచ్. ఏ లు కె. ప్రసాద్, పి. లక్ష్మణ్, జడ్డంగి, చెరుకుంపాలెం రైతులు పాల్గొన్నారు.

## కిర్రాబులో సారాబట్టీపై ఎక్సైజ్ పోలీసులు దాడులు...

### 1400 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం.. ఇద్దరుపై కేసు.. ఒక బైక్ స్వాధీనం



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

బుధవారం రంపచోడవరం ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ సిబ్బంది కలిసి రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామ మడేరు వాగు సమీపంలో నాటు సారా బట్టీపై దాడులను నిర్వహించారు. సారా బట్టి నిర్వహిస్తున్న వ్యక్తి, అతనికి బెల్లాన్ని సరఫరా చేస్తున్న బెల్లం వర్తకుడిని అదుపులోనికి తీసు కొన్నట్లు ఇన్ స్పెక్టర్ శ్రీధర్ ప్రకటనలో వెల్లడించారు. 1,400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి వారి వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనంను స్వాధీన పర్చుకొని సదర వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని శ్రీధర్ అన్నారు. ఎవరైనా నాటు సారాయి తయారు చేసినా, అమ్మినా సంబంధిత నేరములకు పాల్పడిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామని ఒకవేళ మరలా పట్టుబడిన యెడల తహశీల్దారు ఎదుట హాజరు పర్చి రూ.లక్ష జరిమానాను విధించడం జరుగుతుందన్నారు. మరలా చేస్తే పిడి యాక్ట్ ను ఉపయోగించి ఒక సంవత్సరం వరకూ రిమాండ్‌లో ఉండే విధంగా చట్టపరంగా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఎవరి వద్దనైనా నాటు సారాయి సంబంధిత సమాచారం ఉన్న యెడల రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నాయుడు, సత్యనారాయణమూర్తి, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీడిమామిడి తోటలను పరిశీలించిన అధికారులు

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**




వడగళ్ళ వానతో జీడిమామిడి తోటలు ధ్వంసం.. హార్టీ కల్చర్ అధికారులు జాడేది" అంటూ వార్తలో ఐదో తేదీన వెలువడిన కదనానికి అధికారులు స్పందించారు. రంపచోడవరం ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి కె. సింహా చలం, ఐ.టి.డి.ఏ హార్టీ కల్చర్ ఆఫీసర్ కె.చిట్టిబాబు ఆదేశాలుతో ఐ.టి.డి.ఏ హార్టీకల్చర్ సహాయకులు శోభన్ సంబంధిత అధికారులతో కలిసి కింద్ర పంచాయితీలో గల తోటలను పరిశీలించారు. కొత్తకింద్ర, ధమన పాలెం, చాపరాతి పాలెం గ్రామాల్లో 110 మంది రైతులకు చెందిన సుమారు 200 ఎకరాలు జీడితోటలు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. జీడిమామిడి రైతులను ఆదుకోవాలని సర్పంచ్ బూసరి సత్యనారాయణ, పీసా కమిటీ మండల అధ్యక్షులు తాము సూరిబాబు, కన్వీనర్ గంపా నాగరాజు, టిడిపి నేత శెట్టి సుబ్బారావు, వీఆర్వో కనిగిరి ద్రాక్ష యణీరావు, సచివాలయ వ్యవసాయ సహాయకులు శాంతి, హార్టీ కల్చర్ సభార్టినెట్ అప్పలస్వామి, హార్టీకల్చర్ అసిస్టెంట్ రామరాజు, రైతులు పాల్గొన్నారు. జీడిమామిడి నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.

## అంగన్వాడీ పథకాలపై అవగాహన : సూపర్‌వైజర్ అరుణలత



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

అంగన్ వాడీ కేంద్రాలు ద్వారా అందించే పథకాలపై సూపర్ వైజర్ అరుణలత లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. బుధవారం లక్కవరప్పాడు గ్రామంలో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న పోషణ్ పక్వాడా పక్షోత్సవ కార్యక్రమాన్ని రాజవొమ్మంగి సెక్టార్ సూపర్ వైజర్ అరుణలత పరిశీలించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందించే పథకాలు, వాటి లబ్దిని ఎలా పొందాలనే వివరాలను సూపర్ వైజర్ అరుణలత లబ్ధిదారులను వివరించారు. ఏపథకం ఎవరికి అందించడం జరుగుతుందో వెల్లడించారు. ఈకార్యక్రమంలో వర్కర్ దేవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.


## నెల్లిమెట్లలో పీసా గ్రామసభ

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



నెల్లిమెట్ల గ్రామ రామాలయ సమీపంలో పీసా గ్రామ సభ తాము సూరిబాబు పీసా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఉమ్మడి ఆస్తుల వివరాలు పేసా గ్రామసభలో తెలియజేశారు. పేసా గ్రామసభలో గిరిజన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, హక్కులను పరిరక్షించుకుందామని అని తీర్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ బత్తిన రాజేశ్వరి. వార్డ్ మెంబర్లు ఈకా ఆదినారాయణ. ముర్రం నూకరత్నం, పీసా గ్రామ కమిటీ కార్యదర్శి ఈక కౌసల్య, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణారెడ్డి వీఆర్వో నాగేశ్వరావు, ఏ.పి.ఓ రెడ్డి బాబు. టి.ఏ శ్రీను, ఏ.ఇ.ఓ దుర్గాభవాని, ప్రసాద్, రాజు, శ్రీకాంత్, మహిళా పోలీస్ వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్ విశ్రాంతి, ఆశ వర్కర్ సన్యాసమ్మ, విబికె స్వర్ణలత, ఎఫ్ఏ సత్యనారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

## బి.సి, ఓసి రుణాలకు ఇంటర్వ్యూలు



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో బి.సి., ఓసి రుణాలకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులను ఇంటర్వ్యూలను నిర్వహించిన్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు, జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల పరిధిలో 40 మంది రుణాలకు 187 మంది అర్జీలను చేసుకొన్నారు. 155 మంది ఇంటర్వ్యూకు హాజరు కాగా, నాలుగు గంటలు పాటు అర్జీ వివరాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, జడ్డంగి బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్, రాజవొమ్మంగి బ్యాంక్ ఫిల్డ్ ఆఫీసర్ సామ్రాట్ పాల్గొన్నారు.

### ఐదు పంచాయితీల కార్యదర్శులు వీరే.. ఎంపిడిఓ

రాజవొమ్మంగి మండలంలో నూతనంగా వచ్చి విధుల్లోకి చేరిన పంచాయితీ కార్యదర్శులు వివరాలను ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. లబ్బర్తికి సన్నీవరయ్య, శరభవరం కు శివ, మారేడుబాకకు గంగాధర్, చెరుకుంపాలెంకు వరప్రసాద్, జడ్డంగికి నాగేశ్వరరావులు వచ్చి విధుల్లోకి చేరారన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న సీఎంఆర్ అధినేత మావూరి



**అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని బుధవారం సీఎంఆర్ అధినేత మావూరివెంకటరమణ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్ర పటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి యనమల 42 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సభ విజయవంతం చేయాలి

### రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్

**పాయకరావుపేట ఏప్రిల్ 9, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గం తుని పట్టణంలో గురువారం జరగనున్న రాష్ట్ర మాజీ స్పీకర్, శాసనమండలి మాజీ ప్రతిపక్ష నేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు 42 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి తుని పట్టణంలో గల యనమల 42 వసంతాల రాజకీయ ప్రస్థానం సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ స్పీకర్, శాసన మండలి మాజీ ప్రతిపక్ష నేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి, విద్యావేత్త,మేధావి యనమల రామకృష్ణ లాంటి విలువలతో కూడిన మహోన్నత వ్యక్తి సమీప తుని పట్టణంలో మన మధ్య ఉండడం మన అందరి అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సంయులు, నిష్పక్షపాతి, నిరాడంబరలు, అందరివాడిగా మిలిగే మహా వ్యక్తి యనమల రామకృష్ణ తన 42 వసంతాల రాజకీయ ప్రస్థాన సభకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల రాజకీయ వేత్తలు,మేధావులు,విద్యావేత్తలు, సమాజ సేవకులు సహా అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## సర్వసభ్యసమావేశంలో అధికారుల గైర్హాజర్‌పై చర్చ



**మాకవరపాలెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

మాకవరపాలెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు గైర్హాజర్ అవ్వడం పట్ల గౌరవ సభ్యులు అసంతృప్తి వ్యక్తపరిచారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాలేదని ఉరవ సభ్యులు ఏకరువు పెట్టారు. సమావేశంలో బూరుగుపాలెం సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే అధికారులను అర్ధాంతంగా బదిలీ చేయడం పట్ల ప్రశ్నించారు. కార్యక్రమంలో బూరుగుపాలెం ఎంపీటీసీ సభ్యులు రుత్తల ఎర్రపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు అధికారులు అలసత్వ నిర్ణయాలు వలన వ్యవసాయం కుంటుపడుతుందన్నారు. దీనిపై వ్యవసాయ అధికారి చిరంజీవి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు వలన వ్యవసాయలో ఉత్పాదకత పెరిగి ప్రజలకు అవసరమైన ఆహారాన్ని అందించగలుగుతున్నామని తెలిపారు. ప్రధానంగా రైతులు పంటకు వచ్చే తెగుళ్లు, ఎరువులు వాడకంపై గ్రామాల్లో ఎన్ని సమావేశాలు పెట్టిన స్పందన అంతంత మాత్రమే ఉంటుందన్నారు. పీఎం కిసాన్, రైతు భరోసా డబ్బులు పడుతున్నాయా లేదో చూస్తున్నారు తప్ప వ్యవసాయ సూచనలు తీసుకున్న పరిస్థితుల్లో కొంతమంది రైతులు మాత్రమే ఉన్నారని తెలియజేశారు. మండల తహశీల్దార్ ఇన్చార్జిగా వ్యవహరించడం వలన రెవిన్యూ పరమైన సమస్యలు సత్వరమే పరిష్కారం కాలేదని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖ అధికారులు కాకుండా కింద స్థాయి సిబ్బందిని పంపించడం వలన సమస్యను తెలియజేయడం కూడా వృధా అవుతుందన్నారు. సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ అధికారి చిరంజీవి, మండల విద్యుత్ ఇంజనీర్ బాలకృష్ణ, గ్రామ నీటిపారుదల శాఖ ఇంజనీర్ శివకుమార్, ఉపాధి హామీ పథకం ఏపీవో కాశి, వెలుగు ఏపిఎం మంగ, ఉద్యానవన శాఖ అధికారి శిరీష పరిస్థితి సమావేశంలో శాఖాపరమైన నివేదికలను వివరించారు. ఇంచార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి మండల పరిషత్తు ఉపాధ్యక్షులు రుత్తల లక్ష్మీ, రాజారావు పాల్గొనగా సమావేశానికి గౌరవ ఎంపీటీసీ సభ్యులు, మండలంలోని సర్పంచులు వివిధ శాఖ చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## 172 కిలోల గంజాయి పట్టివేత - రెండు ఆటోలు సీజ్



**కొయ్యూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

బుధవారం కొయ్యూరు సీఐ వెంకటరమణకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ నేతృత్వంలో సిబ్బంది కాపు కాసి రెండు ఆటోలపై తరలిస్తున్న 172 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా నుండి కాకరపాడు మీదుగా నర్సీపట్నం వెళ్లేందుకు వస్తున్న రెండు ఆటోలను మండలంలోని చీడిపాలెం జంక్షన్ వద్ద పట్టుకొని జిల్లాలోని వైరామవరం మండలం, మర్రిగూడెం గ్రామానికి చెందిన ముద్దాయి శెట్టి సంధ్యారావును అదుపులోనికి తీసుకున్నారు. రెండో ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. కాగా పట్టుబడిన గంజాయి విలువ రూ.8,60,000లు ఉంటుందని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

## విఆర్ఎల సమస్యలు పరిష్కరించండి

### తహశీల్దార్‌కు వినతిపత్రం

**పాడేరు, ఏప్రిల్9, ప్రభాతవార్త**



విఆర్ఎలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలంటూ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధ్ నాయుడుకు అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహయక సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు కొండబాబు పేర్కొ న్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కొండబాబు మాట్లాడుతూ విఅర్ఏలపై నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలు, ఇసుక, రైస్ మిల్లులు వద్ద డ్యూటీలు వెంటనే నిలుపుదల చేయాలనీతెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నట్టు నామినీలతో సహా విఆర్ఎ లందరికీ పేస్కేల్ జీతాలు చెల్లించాలని విఆర్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిస్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేసామన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి పూర్ణ చంద్రశేఖర్, మూర్తి, రామకృష్ణ, రామన్న, పండన్న సంఘా సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న మునగపాక ఎస్ఐ




**అనకాపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన మునగపాక ఎస్ఐ ప్రసాదరావుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసాపత్రం అందించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం జరిగిన క్రైం మీటింగ్ లో ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, గంజాయి, చోరీల నియంత్రణ సి.సి.టి.ఎన్.ఎస్. డేటా నమోదు, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, ఫిర్యాదుల పట్ల సకాలంలో స్పందించడం వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నేపథ్యంలో ఈ ప్రశంసా పత్రం అందించినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్‌కు గురై తాడి పెద్దు మృతి..

### భక్తి శ్రద్ధలతో ఊరేగింపు..



**నక్కపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

విద్యుత్ షాక్ గురై గ్రామానికి చెందిన తాడిపెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని నెల్లిపూడి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.! గ్రామానికి సంబంధించిన తాడిపెద్దు ఉత్సవాలు నిర్వహించిన అనంతరం గ్రామంలో విడిచిపెడతారు. దాని పోషణ నిర్వహణ అంతా గ్రామస్తులు చూసుకుంటారు. ఆ విధంగా తాడిపెద్దు మేపు కోసం కొబ్బరి తోటలోకి వెళ్ళగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది.! ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆవేదనకు గురయ్యారు. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మతో పాటు గ్రామస్తులు అందరూ కలిసి పెద్ద ఎత్తున గ్రామంలో ఊరేగిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం గ్రామ సమీపంలో పాతిపెట్టారు.

10- 4pg6exHMNWJQE.qxd:10- 4pg6exHMNWJQE.qxd 1/1/02 9:03 AM Page 1



# కొబ్బరి రైతులకు ప్రభుత్వం తీపి కబురు - వారి ఖాతాల్లోకి డబ్బులు

**విజయవాడ ఏప్రిల్ 09 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ స్కీమ్ అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి చెట్టు , కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బులు ఇస్తుంది. గతేడాది, మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ది పొందితే తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకుతాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# ఐపిఎస్ కాంతిరాణా టాటా విచారణకు రావాలని వేధించలేదు: ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో నోటీసులిచ్చి విచారణకు రావాలని వేధిస్తున్నారని ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సీఐడీ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. విచారణకు హాజరవ్వాలంటూ ఇటీవల ఎలాంటి నోటీసులు ఇవ్వలేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేయడానికి విచారణను ఈ నెలాఖరుకు వాయిదా వేయాలని కోరారు. ఈ లోపు అభియోగపత్రాన్ని దాఖలు చేస్తామనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈవివరాలను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ తాతా వేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 28 కి వాయిదా వేశారు. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి తనను కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేశారంటూ కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఇతరులతోపాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసు ప్రస్తుతం సీఐడీ పరిధిలో ఉంది. నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా తనపై కేసును కొట్టేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.

# వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుని జగన్ క్షమాపణలు చెప్పాలి : పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ వ్యాఖ్యలను పోలీసు అధికారుల సంఘం ఖండించింది. పోలీసులను బట్టలూడదీసి నిలబెడతామనడం గర్హనీయమని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరవావు విమర్శించారు. జగన్ వ్యాఖ్యలపై సభ్యసమాజం ఆలోచించాలన్నారు. బట్టలూడదీసి నిలబెట్టడానికి ఇదేమైనా ఫ్యాషన్ షోనా? తీవ్ర ఒత్తిడి ఉన్న మాపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు. వ్యాఖ్యల్ని జగన్ వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి. లేదంటే న్యాయపోరాటం చేస్తాం అని శ్రీనివాసరావు హెచ్చరించారు. పోలీసు ఉద్యోగులుగా మహిళలు ఉన్నారని జగన్ మరిచారా అని సంఘం సభ్యురాలు భవాని ప్రశ్నించారు. ఆయన వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలు దెబ్బతీశాయన్నారు. జగన్ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన వినతులు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళావేదిక ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు, పలుపార్టీలు, సామాజికవేత్తల నుండి వినతులు వెల్లువెత్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లోవున్న సమస్యలతోపాటు, మౌళిక సదుపాయాలు, ఈతి బాధల గురించి ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు. స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపిఅధ్యక్షులు నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అందవచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరింపజేస్తామని నేతలు హామీఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 70, మున్సిపాల్టీకి సంబంధించి 10, విద్యుత్-హౌసింగ్-పోలీస్-ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు సంబంధించి మొత్తం 174 అర్జీలను అధికారులు స్వీకరించారు. మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ వట్టెం మనోహర్, పార్టీ వైస్‌చైర్మన్ పఠాన్ హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పార్టీ కౌన్సిలర్లు, సిపిఎం, సిపిఐ, నేతలు, సామాజికవేత్త మెటికల శ్రీనివాసులు తదితరులు ఫిర్యాదులు సమర్పించారు. శ్రీనివాస్ కుటుంబానికి లక్ష

ఆర్ధిక సాయం అందించి ఉదయభాను ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, మాజీవిప్ సామినేని ఉదయభాను తన కార్యాలయ వ్యక్తిగత గుమస్తాగా పనిచేసిన పెగళ్ళపాటి శ్రీనివాస్ ఇటీవల ఆకస్మికంగామృతి చెందటంపట్ల విచారం వ్యక్తంచేస్తూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు బుధవారం రూ.1 లక్ష ఆర్థికసాయం అందించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నవజాత శిశువులపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** నవజాత శిశువుల అనారోగ్య పరిస్థితులపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది,బుధవారం విజయవాడ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ, జంగం రాజేంద్ర ప్రసాద్ లు సందర్శించారు,ఆసుపత్రిలో గత 3 ఏళ్ళు నుండి నేటి వరకు నమోదైన నవజాత శిశువులు వివరాలు,వారు పొందిన వైద్య విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు,నవ జాత శిశువుల తల్లిదండ్రులతో మాట్లాడారు,అనంతరం కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రుల్లోని నవ జాత శిశువుల విభాగాలను సందర్శించి వాటిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు చెప్పారు,బాలల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న తమ కమిషన్ ఆసుపత్రుల్లో వివిధ చర్యలకు ప్రణాళికతో కమిషన్ అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. ఈ పర్యటనలో ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ఎంఓ.డాక్టర్ యు.శోభ,వైద్యులు సునీత,అశ్వినీ,ఖ్యాతి,సౌజన్య, శేషు బాబు,ఇంచార్జ్ నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దాం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

## - పట్టణాల్లో పెంచిన ఆస్తి పన్ను తగ్గించాలి

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** "సమైక్యతా శంఖారావం" మత సామరస్యంపై జాతీయ సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు. దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్న తరుణంలో మత సామరస్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 13న ఆదివారం విజయవాడలోని పిబి సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఉదయం 10గంటలకు జరిగే "సమైక్యతా శంఖారావం" జాతీయ సదస్సులో పాల్గొని మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దామని పిలుపునిచ్చారు. చాప కింద నీరులా దేశంలో పాకుతున్న మత భావన భూతాన్ని నిలువరిద్దామని తెలిపారు. లౌకిక వాదులు, మత సామరస్యాన్ని కాంక్షించే శాంతి కాముకులు, ప్రజా సంఘాలు, ప్రజా స్వామ్య ప్రేమికులు, ఇంకా అన్ని వర్గాల ప్రజా సమూహాలు అత్యధిక సంఖ్యలో ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక పట్టణాలలో పెంచిన ఆస్తి (ఇంటి) పన్ను తగ్గించాలని, ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి బుధవారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనను విడుదల చేశారు. 202526 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఆస్తి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే 15 శాతం, 202021 సంవత్సరాలతో పోల్చితే 30 శాతం పన్ను పెంచుతూ, గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం పట్టణ ప్రజలపై పడుతుందని తెలిపారు. ఎన్నికలలో కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని.. పన్నులు పెంచబోమని హామీ ఇచ్చాయని, మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసిందని, జీవో 198 విడుదల చేసిందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో సుమారు 100 శాతం పన్ను పెరిగిందన్నారు. ఇది ఇంటి యజమానుల మీదే కాకుండా అద్దెదారులపైన పరోక్ష ప్రభావం పడుతుందని చెప్పారు. పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పన్నులు పెంపుపై దృష్టి పెట్టడం తగదు అని అన్నారు. హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పెంచిన ఇంటి పన్నును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పెంచిన పన్నులకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటించాలని వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# దుర్గామల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం

## - ఆగమోక్తంగా కొనసాగుతున్న చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు బుధవారం ఆగమోక్తంగా నిర్వహించారు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు మంగళస్నానాలు గావించి, నూతన వధూవరులుగా ముస్తాబు చేశారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం నిర్వహించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను వెండి రథంపై వేంచేపు చేయగా, నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో శ్రీ స్వామి అమ్మవార్ల విహారం ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమై, కుమ్మరిపాలెం, కామకోటి నగర్, శంకరమఠం, విద్యాధరపురం, సొరంగమార్గం, కొత్తపేట, బ్రాహ్మణ వీధి, మెయిన్‌బజార్ ప్రాంతాల మీదుగా భక్తులను కటాక్షిస్తూ విహరించారు. అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు.

- నేడు రావణ వాహన సేవ :

నేడు గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు రావణవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షిస్తారని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు. , 10వ తేదీ రావణ వాహన సేవ, 11వ తేదీ నంది వాహన సేవ, 12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయి. ఆర్జిత సేవగా నిర్వహించే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొంటే శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి చక్రపీఠం, 1పెద్దలడ్డు, ఇరువురికి ముఖమండప దర్శనము కల్పిస్తామన్నారు. కళ్యాణం 11వ తేదీ రాత్రి 10.30 లకు ప్రారభమవుతుందని ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎం యతిరాజు రు.1లక్ష 1వెయ్యి, 116లను ను విరాళంగా బుధవారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# ధర్మవరం మైదానంలో రాష్ట్ర హాకీ పోటీలు

## హాకీ పోటీ విజేతలకు ట్రోఫీలు, పథకాలు అందజేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం టౌన్, ఏప్రిల్ 09 (ప్రభాతవార్త)** పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల ఆరవ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర హాకీ పోటీలు నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపడం జరిగింది. బుధవారం చివరి రోజున సెమీఫైనల్, ఫైనల్ నిర్వహించారు. సెమీ ఫైనల్ లో తిరుపతికాకినాడ (01), అన్నమయ్యకడప (45), కాకినాడ కడప (20), అన్నమయ్య తిరుపతి (31),(సూట్ అవుట్) సెమీఫైనల్ పోటీలు జరిగాయి. తదుపరి ఫైనల్ పోటీల్లో కాకినాడ కడప (20), విన్నర్స్ గా కాకినాడ, సెకండ్ లో కడప జిల్లా, థర్డ్ లో అన్నమయ్య జిల్లా కైవాసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, హాకీ క్రీడలో పాల్గొన్న వారందరికీ కూడా అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ, గెలుపొందిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసి పథకాలు మరియు ట్రోఫీలు అందించారు. ఈ హాకీ పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కూడా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ టర్ఫ్ కోర్టును వీలైనంత త్వరలో ధర్మవరంలో ఏర్పాటు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ధర్మారంలో ఏ క్రీడలైనా సరే రాష్ట్ర జాతీయ స్థాయికి వెళుతుండడం నిజంగా నిర్వాహకులు యొక్క కృషి శ్రమ అని తెలుపుతూ అభినందించారు.

# తిరుమల సమాచారం

## ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి తిరుమల లడ్డూలు -70వేలు ప్రత్యేక ప్యాకింగ్



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏకశిలానగరం కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం సాయంత్రం జరిగే కల్యాణోత్సవానికి తిరుమల వెంకన్న లడ్డూలు అందజేయనున్నారు. 70వేల లడ్డూలను ప్రత్యేకంగా తయారుచేసిన తిరుమల ఆలయ పోటు కార్మికులు వీటిని ప్రత్యేక అట్టపెట్టెల్లో ఉంచి ప్యాకింగ్ చేశారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్-2లో బుధవారంఉదయం నుండి 300మంది శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్ చేపట్టారు. ఈ లడ్డూలను మూడు విడతలుగా ఒంటిమిట్టకు వాహనాల్లో పంపారు. 11వతేదీ రేపు సాయంత్రం సీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు ఈ తిరుమలలడ్డూలు సిద్ధమయ్యాయి. డిప్యూటీ ఇఓ జనరల్ శివప్రసాద్, ఎఇఓ బాలరాజు ఆధ్వర్యంలో రాష్ట్రపండుగగా జరిగే సీతారాముల కల్యాణంలో లడ్డూప్రసాదాలను పంపిణీ చేస్తారు. భక్తులు ఎంతో ప్రీతికరంగా, భక్తితో లడ్డూప్రసాదాలు స్వీకరిస్తారు.

# లోకకల్యాణం కోసమే మహాపాదయాత్ర

## - పెనుగొండక్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం,హిందూ ధర్మపరిరక్షణకోసం గోవిందుని పదసేవలో తెనాలి నుండి తిరుమలకు మహాపాదయాత్ర చేపట్టామని పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి స్వావి ు(బాలస్వామి) తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలకుచేరుకుని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. తెలుగురాష్ట్రాలు పాడిపంటలతో, రైతులు సంతోషంగా ఉండాలనే ఈ మహాపాదయాత్ర చేపట్టామన్నారు. శ్రీవారి కల్యాణాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం పీఠం ప్రతినిధులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు

## - ఆర్థికంగా ఎదుగుదలకే పి4 విధానం : రాష్ట్రమంత్రి కొల్లు



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా సర్వతోముఖాభివృద్ధి చెందేలానే పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలతో పనిచేస్తున్నారని, ఇందులో భాగంగానే పి4 విధానం అమలుచేయడం జరుగుతుందని రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఇదే లక్ష్యంతో పి4 విధానాన్ని అమలుచేసి ,పేద,మధ్యతరగతి ,ఆర్థికంగా వెనుకబడిన వారిని అభివృద్ధిచేయడమే ఉద్దేశ్యమన్నారు. అనుచరులతో కలసి మంత్రి కొల్లురవీంద్ర బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ మంచి జరగాలి:నేపాల్ జడ్జి



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలేశుని తెలంగాణ ఎస్సీఎస్టీకమిషన్ ఛైర్మన్ బక్కివెంకటయ్య, ఎంపి కృష్ణప్రసాద్, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, నేపాల్ దేశం న్యాయమూర్తులు జస్టిస్ ప్రకాశ్‌మామ్‌సింగ్‌రౌత్, జస్టిస్ హరిప్రసాద్‌ఫయుల్, మరో ముగ్గురు బృందం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అద్వితీయంగా సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ట వేడుక



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాతపేట గట్టు సమీపంలో గల ప్రాచీన సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ట వేడుక బుధవారం అద్వితీయంగా శోభాయమానమై తేజరిల్లింది. జంతు, పక్షు బలులతో దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం వరకు బడుగుల ఆరాధనలు అందుకున్న కోటమైసమ్మ అమ్మవారు అహింసా మూర్తిగా శ్రీమహాలక్ష్మిగా అవతరించగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, శాంతిమూర్తిగా భక్తుల నీరాజనాలందుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి సంపూర్ణ వెండి దేవాలయంగా రూపుదిద్దుకున్న ఈ ఆలయ ప్రాభవం రాష్ట్రంలోని నలుమూలలా విస్తరించింది. డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు, బలుసుపాడు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు అమ్మవారి విగ్రహ, యంత్ర పునఃప్రతిష్టను శాస్త్రోక్తంగా, వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా తాత్వికులు వెంకటరమణ భక్తులకు అనుగ్రహభాషణచేస్తూ సమాజంలోని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరటం ద్వారా అమ్మవారి అనుగ్రహం లభిస్తుందన్నారు. త్రిమూర్తి స్వరూపమైన అమ్మవారు 'ఓం శ్రీమాత్రేనమహః' అనే మంత్రం చేత శుభాలు కలిగిస్తారన్నారు. శ్రీగాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త చిట్టా లక్ష్మీనరసింహాశాస్త్రి అమ్మవారిని అర్చించి భక్తులకు అమ్మవారి వైభవం గురించి అనుగ్రహభాషణచేశారు. అమ్మవారు కష్టాలను కూడా అందించి వాటి నుండి తేలిగ్గా బయటపడే విధంగా అనుగ్రహిస్తుందన్నారు. కాగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అత్తులూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొండూరి నాగేశ్వరరావు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పునఃప్రతిష్ట వేడుక అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమాల్లో స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్‌టిఆర్‌జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ప్రభుత్వవిప్, ఎన్‌టిఆర్‌జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సిఐ పి వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐలు జిరాజు, వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్‌సిపి నేత వట్టెం మనోహర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# 3,800 గ్రామాలలో విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు - బత్తలపల్లిలో విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన అన్నే ఫెర్రర్

**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త బ్యూరో)** ఆర్డిటి వ్యవస్థాపకుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా అభ్యున్నతి కోసం అహర్నిశలు పనిచేసిన దివంగత విన్సెంట్ ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలు బుధవారం భారీ ఎత్తున జరిగాయి.. ఆర్డిటి కార్యక్రమాలు ఉన్న ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో దాదాపు 3,800 గ్రామాల్లో విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను అభిమానులు జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ చేసిన అభివృద్ధి ,సేవ కార్యక్రమాలను నెమరు వేసుకున్నారు. ప్రజలచే అట్టడుగు స్థాయి చొరవ అయిన ఖిఇండియా ఫర్ ఇండియాఖి చొరవలో భాగంగా ప్రజలు తమ సేవా హుండీలను నిర్వహించడం, హుండీలో డబ్బులు వేయడం, మళ్లీ తీయడం, ఆర్‌డిటికి విరాళాలు ఇవ్వడానికి ప్రజలు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు అని ప్రాంతాల్లో 1,60,000 హుండీలను తెరిచినట్లు ఆర్డిటి వర్గాలు తెలిపారు. అనంతపురంలోని ఆర్‌డిటి ప్రధాన క్యాంపస్‌లో జరిగిన వేడుకల్లో, ఆర్‌డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ,"మా తండ్రి విసెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయనను మేము గుర్తుంచుకుంటాము అన్నారు. ఆయన జీవితం, పని మరియు విలువలు మన దైనందిన జీవితాల్లో, ప్రజల కోసం మేము చేసే పనిలో మాకు మార్గనిర్దేశం చేస్తారన్నారు.

## ప్రజల ఆర్థిక పరిస్థితిని కుంగతీస్తున్న గ్యాస్ ధర, విద్యుత్ ఛార్జీలు బాదుడు - సిపిఎం బలస శ్రీను



విజయనగరం, ఏప్రిల్,9 ప్రభాతవార్త

కేంద్రంలో మోడీ ప్రభుత్వం సామాన్యులపై మరో భారం మోపింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్‌పై రూ.50లు పెంచుతూ వినియోగదారులపై భారం మోపింది. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని గొల్లల పేటలో నిరసన తెలియజేస్తూ సిపిఎం పార్టీ మండల నాయకులు బలస శ్రీను,లంక ఈశ్వర్ రావు,లంక తిరుపతి, లంక లక్ష్మీ ప్రజలు డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యవసరమైన గ్యాస్ ధర పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమేనని అన్నారు. నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలతో పాటు గ్యాస్ ధరలు పెరగడం వలన ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారని అన్నారు. ప్రజల ఆదాయాలు రోజురోజుకీ దిగజారిపోతున్నాయని కార్మికుల వేతనాలు పెరగడం లేదని కూలి దొరక్క ప్రజలు పూటగడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం దుర్మార్గమని అన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్లకు వేల, లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు సామాన్యులపై ధరల మోపడం ఇంతకంటే ప్రజా ద్రోహం ఇంకొకటి లేదని అన్నారు. తక్షణమే పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## షెడ్యూల్డ్ కులాల రైతులు పశుపోషణ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలి

గరివిడి, ఏప్రిల్,9 ప్రభాతవార్త



షెడ్యూల్డ్ కులాల రైతులు పశుపోషణ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని పశువైద్య, పశు యాజమాన్య విభాగపు ప్రొఫెసర్ లు సూచించారు. గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా.మక్కేన శ్రీను నేతృత్వంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ జాతీయ మాంస పరిశోధనా సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో స్థానిక పశు పోషణ ఆధ్వర్యంలో గరివిడి పశు వైద్య కళాశాల ప్రాంగణంలో షెడ్యూల్డ్ కులాల రైతులకు పాడి పశువుల పెంపకం, యజమ్యాన్య పద్ధతులు తదితర అంశాలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పశువైద్య కళాశాల పశు పోషణ విభాగపు అధిపతి డాక్టర్ రవి కుమార్, పశుపోషణ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.సుధారాణి, పశుగణ యాజమాన్య విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.గౌతమ్ వర్మ,విస్తరణ విభాగపు అధికారి డాక్టర్ రమేష్‌లు మాట్లాడుతూ భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల లబ్ది కొరకు ప్రత్యేకంగా కేటాయించిన ఎస్ సి సబ్ ప్లాన్ ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు రైతులను ఎంపిక చేసిన బొండపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి.శ్రీనివాస్ పశువుల పెంపకంపై పలు సూచనలు చేశారు. పశు వైద్య కళాశాల అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం కుమారుడు వేగంగా కోలుకోవాలి..

శృంగవరపుకోట, ఏప్రిల్,9 ప్రభాతవార్త

సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో గాయాలు పాలై చికిత్స పొందుతున్న జనసేన పార్టీ అధినేత,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ వేగంగా కోలుకోవాలని నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున భగవంతుడుకి ప్రార్థించామని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.ఈసందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ పార్టీ నుంచి వబ్బిన సత్యనారాయణ సానుభూతిని ప్రకటించారు.

## కార్యకర్తే అధినేతలో వినతుల స్వీకరణ..



చీపురుపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కార్యకర్త అధినేత అనే కార్యక్రమం ద్వారా చీపురు పల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు బుధవారం కార్యకర్తల నుండి పలు వినతులను స్వీకరిం చారు. స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయాలని ఈ సందర్భంగా మల్లిక్ నాయుడు కోరారు. పలు సమస్యల నుండి ప్రజలు ఇచ్చిన వినతులను తీసుకొని పరిష్కారం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుంది, అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, పైల బలరాం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కుమారుడి ఆరోగ్యం మెరుగుపడాలి.. జనసేన నాయకుల పూజలు..



చీపురుపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు కొణిదల మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగుపడాలని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు స్థానిక శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా సింగపూర్ స్కూల్లో జరిగిన అగ్నిప్రమాదవశాత్తు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ అబ్బాయి మార్క్ శంకర్ కాళ్లు చేతులు గాయాలై, పొగ కారణంగా తీవ్ర అస్వస్థకు గురై హాస్పిటల్లో చేరిన విషయం తెలిసిందే. ఆయన త్వరగా కోలుకోవాలని అంతా రాష్ట్రం అంతా తీవ్ర మనోవేదనకు గురయింది అన్నారు. కొణిదల మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకొని మళ్ళీ స్కూల్ బాట పట్టాలని అమ్మవారిని కోటి దండాలతో వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు టిడిపి టౌన్ ప్రెసిడెంట్, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గవిడి నాగరాజు, జనసేన నాయకులు, కింతలి వాసుదేవరావు, జనసేన శంకర్, మీసాల సూరి నాయుడు, సత్యజి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రాజ్‌కు అభినందనలుతెలిపిన టిడిపి నాయకులు

దత్తిరాజేరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించ బడిన పి.వి.వి గోపాల్ రాజుకు దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామ టిడిపి నాయకులైన. గుషిడి జగన్నాథం సుంకరి జగన్నాథం తదితర నాయకులు అభినందనలు తెలిపి పూలమాలతో సత్కరించారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో సుదీర్ఘకాలం గా మచ్చలేని మనిషిగా రాజకీయ ప్రస్థానం చేసిన గోపాల్ రాజ్‌కు పార్టీని నమ్ముకున్నందుకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీకి రైతులకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తాన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ పనులను పరిశీలించిన విజిలెన్స్ ఎస్పీ

కురుపాం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



విద్యార్థుల మౌలిక వసతులు వెంటనే పరిష్కరించా లని శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా, అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. బుధవారం విజిలెన్స్ డిజి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా ,అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ చేపట్టిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు పనులను పరిశీలించారు భాగంగా కురుపాం గ్రామం పరిధిలో నిర్మాణంలో వున్న పాఠశాలను పరిశీలించారు. ఆమోదము పొందిన ప్లాన ప్రకారం నిర్మాణములు జరుగుతున్నవి లేనిది తనిఖీ చేస్తున్నాము, నాణ్యత పరీక్షలు చేసిన పిదప పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగు నీరు సమస్య, రాత్రి సమయాలలో లైట్లు లేకపోవడం, కాంపౌండ్ వాల్, కిటికీలకు గ్రిల్ లేకపోవడం వంటి సమస్యలు విద్యార్థులు చెప్పగా, తగు చర్యలు తీసుకోవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. తనిఖీలలో విజిలెన్స్ డిఇ సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ మణిరాజు, డిఇ చాణుక్య సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో ఇమ్యునో థెరపీ డ్రగ్స్

### వరల్డ్ అలర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు డా.నాగేశ్వర్

నెల్లిమర్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



శరీరం ఏ వ్యాధికి గురయినా దానిని అదుపు చేసేందుకు అవకాశం ఉంటుందని వరల్డ్ అలెర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్ అన్నారు. సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో బుధవారం ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్స్ అనే వర్క్‌షాపును వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.నాగేశ్వర్ మాట్లాడుతూ రానున్న 5 కాలంలో వివిధ రకాల వ్యాధులకు మాత్రలు, ఇంజక్షన్లు బదులుగా ఇమ్యునోథెరపీ డ్రగ్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇతర దేశాలలో విధానం కొనసాగుతున్నదని అన్నారు. ఇదిలా ఉండగా అనేక వ్యాధులు నియంత్రించాలంటే ఇమ్యునో థెరపీ డ్రగ్స్ చికిత్స కీలక పాత్ర పోషించనుందని అన్నారు. వ్యాధుల నియంత్రణకు యాంటిజెన్, యాంటీ బాడీల ప్రతి చర్యలపై ఆధార పడిఉంటుందని అన్నారు. అందువల్లనే కోవిడ్ సమయంలో యాంటీ బాడీ కణాలు ఎక్కువగా ఉన్నవారి శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎక్కువ మంది మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇమ్యునాలజీకి ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. అంతే కాకుండా మన దేశంలో వివిధ రకాల అలెర్జీలతో బాధపడుతున్న వారి సంఖ్య 35 శాతం ఉందని అన్నారు కాగా వాటికి చికిత్స నందించే వైద్యులు మాత్రం దేశ వ్యాప్తంగా కేవలం 800 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. తర్వాత సెంచూరియన్ విశ్వవిద్యాలయం, వరల్డ్ అలెర్జీ ఫౌండేషన్ సంయుక్తంగా మెడి కల్ స్పెషలిస్ట అసిస్టెంట్ ప్రోగ్రామ్ అనే కొత్త కోర్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిలో ఉద్యోగ అవకాశాలు అత్యధికంగా ఉన్నాయని వివరించారు.ప్రొఫెసర్ శాంతమ్మ, రిజిస్ట్రార్ డా.పి.పల్లవి, కన్వీ నర్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డా. చైతన్య, ఫొరెన్సిక్, అనస్థీషియా విద్యార్థులు పాల్గొన్నారు.

## పురోహితుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ నియామకం

దత్తిరాజేరు, ఏప్రిల్,9 ప్రభాతవార్త



రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు. కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు విజయ నగరం జిల్లా దత్తిరాజేరు మండలం గడసాం గ్రామంలో పురోహితునిగా పనిచేస్తున్న నాకు బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు ఈ సందర్భంగా పాత్రికేయలతో ఆయన మాట్లాడుతూ గజపతి నగర నియోజకవర్గ బ్రాహ్మణుల అభ్యుదయానికి పాటు పడతానని పురోహితులు, సమస్యలు పరిష్కారం చేస్తానని తెలియజేస్తూ నన్ను రాష్ట్ర అర్చక పురోహిత కార్యదర్శి గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులుకు. ప్రధాన కార్యదర్శి మనోహర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ వ్యవసాయ విద్యుత్ వినియోగంపై విజిలెన్స్ దాడులు

మెరకముడిదాం, ఏప్రిల్ 9,ప్రభాతవార్త



మండలంలో గల పలు గ్రామాలలో బుధవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు, ఆపరేషన్ అధికారులు మరియు స్థానిక విద్యుత్ సిబ్బంది సహకారంతో సంయుక్తంగా అక్రమ విద్యుత్ వినియోగదారులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 39 మంది రైతులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిట్టితల్లి, రమణలు మాట్లాడుతూ ఎంతమంది రైతులకైనా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ అవసరమైన రైతులు అవసరమైన ధ్రువపత్రాల దగ్గర పెట్టుకొని టోల్ ఫ్రీ నెంబర్ 1912కి కాల్ చేసి విద్యుత్ కనక్షన్ కొరకు నమోదు చేసుకోవాలని వీరు సూచించారు. ఇలా అక్రమంగా విద్యుత్తు వినియోగించడం వల్ల అనేక ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని ఈ విషయాన్ని రైతు గుర్తించాలన్నారు. దీంతో సక్రమంగా విద్యుత్ వినియోగించే రైతుల కు సరఫరా అందించలేకపోతున్నామని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అక్రమ వినియోగదారులు మేల్కొని సక్రమ విద్యుత్ సరఫరా సరఫరా తీసుకొని ఎడల మరిన్ని దాడులు నిర్వహించాల్సి వస్తుందని వీరు తెలిపారు.అలాగే వాలంటరీ డిస్కోజర్ స్కీములో భాగంగా గృహ వినియోగదారులకు అడిషనల్ లోడ్ నిమిత్తము 50 శాతం రాయితీ కలదు అన్నారు. ఒక కిలోవాటుకు 2400 గాను 1200 మాత్రమే ఈపీడీసీఎల్ వెబ్సైట్లో చెల్లించి మీ లోడ్‌ను క్రమబద్ధీకరించుకొని సువర్ణ అవకాశం ఉందని దీనిని సద్వినియోగపర్చుకోవలసిందిగా వీరు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.చిట్టి తల్లి, బి.వి రమణ, అసిస్టెంట్ ఇంజనీర్లు కే.దివాకర్, వై.సూర్య ప్రభాకర్, ఎస్ సన్యాసి నాయుడు, రవికుమార్, విజయ్ కుమార్, విజిలెన్స్ కానిస్టేబుల్, మెరకముడిదం మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ డిఇఓ ఆకస్మిక తనిఖీలు

గజపతినగరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే. మోహన్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలిత స్థానిక ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయుల హాజరు వివరాలు, మధ్యాహ్నం భోజన పథక రిజిస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పాఠశాలకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూనే, తగు సూచనలు ప్రధానోపాధ్యాయులకు చేశారు. అనంతరం స్థానికంగా గల శ్రీకృష్ణ విద్యాపీఠ్ హైస్కూల్ ను కూడా సందర్శించి, అక్కడ విద్యార్థుల డైరీలు, నోట్సు తనిఖీ చేసి తరగతుల నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మీసాల వెంకటేశ్వరరావు,చిప్పాడ రమేష్ కుమార్, సీఆర్పీ కెఆర్ఎస్ రెడ్డి పాల్గొన్నారు.

## వల్లంపూడి ఎస్సైని సస్పెండ్ చేయాలి.. దళిత సంఘాల ధర్నా

వేపాడ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



వల్లంపూడి ఎస్ఐ బోడ్డు దేవిని తక్షణమే సస్పెండ్ చేయాలంటూ దళిత సంఘాల ఆధ్వ ర్యంలో గుడివాడ దళితులు నిరసన తెలియ జేశారు. మండల కేంద్రమైన వేపాడలో పోలీస్ స్టేషన్ ఎదురుగా బుధవారం రాష్ట్ర దళిత కూలి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు పిలుపుమేరకు మండలంలోని దళిత సంఘాలన్ని ఏకమై ధర్నాతో పాటు తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దళిత యువకుడైన గుడివాడ మోహన్ పై వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి దౌర్జన్యంగా కొట్టడమే కాకుండా అక్రమంగా కేసులు బనాయించి 14 రోజులకు పైగా రిమాండ్ కు తరలించి చిత్రహింసలు పెట్టడం అన్యాయం అంటూ అలాంటి ఎస్సై బొడ్డు దేవిపై చార్జిషీట్ ఓపెన్ చేసి సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. జంట గ్రామాలైన వేపాడ వల్లంపూడి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ జె.రాములమ్మకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అలాగే ఈ డిమాండ్లతో కూడిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ,డీఎస్పీ, సర్కిల్ కార్యాలయానికి అందిస్తామన్నారు.ఈ విషయంపై ఎటువంటి న్యాయం జరగకపోయినచో హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా విజయనగరం ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పి ఎం.వీరాకుమార్, ఎస్.కోట రూరల్ సి.ఐ ఎల్.అప్పల నాయుడు, ఎల్ కోట ఎస్.ఐ నవీన్ పడాల్,ఎస్ కోట సర్కిల్ ఫోర్సు, స్పెషల్ ఫోర్సు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడా : మాజీ డిసీఎం

సాలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కూటమి సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడని అలాగే మా ప్రభుత్వంలో ప్రతి నెల బటన్ నొక్కితే ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవని మాజీ డిప్యూటీ సీఎం పీడిక. రాజన్న దొర అన్నారు. బుధవారం ఉదయం ఆయన క్యాంప్ కార్యాలయం వద్ద మాట్లాడుతు జగన్ సీఎం గా ఉన్నప్పుడు గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేయడమే కాకుండా వారి బ్యాంకు ఖాతాలో సంక్షేమ పథకాల డబ్బులు నేరుగా వారికే అందువన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆపరిస్థితి లేదని గిరిజనులు వాపోతున్నారన్నారు. అలాగే ప్రజలకు నవరత్నా హామీలు వందకు వంద శా తం అందించడమే కాకుండా విద్యార్థులకు ఇంకా బల హీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించమని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ఒకటి కూడా అమలు చేసినట్టు కూటమి ప్రభుత్వకి ఆ ఉసే జాసే లేదన్నట్టుగా ఉందని మాజీ డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. వైసిపి మండల నాయకులు దండి శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ పంట విధానమే మేలు

పాచిపెంట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



ఏకపంట విధానంతో పోలిస్తే అంతర పంటలు పలు పంటలు విధానం ఎంతో మేలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతి రావు అన్నారు. భూసారాన్ని పరిరక్షించడమే కాకుండా అదనపు ఆదాయాన్ని కూడా పొంద వచ్చని వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలో కేసలీ గ్రామంలో రైతుల సమావేశం లో మాట్లాడుతూ రైతులు కేవలం రసాయన ఎరువుల మీదే ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తుం డడం వలన గత మూడు సంవత్సరాలతో పోలిస్తే వ్యవసాయ దిగుబడులు తగ్గుతూ రసాయన ఎరువులపై పెట్టుబడులు పెరుగుతున్నాయని రైతులు చెబుతున్నారని దీనిని నివారించాలంటే పంట మార్పిడి పాటించాలని లేదా పిఎండిఎస్ నవధాన్య విత్తనాలు చల్లిన తర్వాత మాత్రమే ప్రధాన పంటను వేసుకోవాలని ప్రధాన పంటలో కూడా చిరుధాన్యాలు కూరగాయలు అపరాలు వంటివి అంతర పంటలుగా వేసుకుంటే భూసారం పెరగడమే కాకుండా భూమిలోపల బయట జీవావరణ వ్యవస్థ మెరుగుపడి జీవ వైవిధ్యం పెరుగుతుందని తద్వారా చీరల పేడల ఉధృతి ఘనంగా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వాడి, వేడిగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

### మంత్రి కొండపల్లి, చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటల యుద్ధం.. స్వల్ప ఘర్షణ, ఇరు వర్గాల మధ్య తోపులాట.. కూటమికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా

విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త ప్రతినిధి



ఇవాళ జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సరి కొత్త సంఘటన ఆవిష్కృతం అయింది. గత నాలుగేళ్ళుగా జరగని సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. మంత్రి కొండపల్లి,చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటలు తూటాల్లా పేలాయి. పెన్షన్‌ల విషయంలో ఇరువురి మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ సమావేశంలో పెన్షన్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల పై మంత్రి కొండపల్లి మాట్లాడుతూ వైసిపి హయంలోనే 10 లక్షల పెన్షన్లు తొలగించారని, జడ్పీ ఎలాంటి నిధులు కేటాయింపులు ఇవ్వలేదనిఅన్నారు. దీనిపై జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఎదురుదాడికి దిగారు. చైర్మన్‌తో పాటు మిగిలిన సభ్యులంతా కూటమి ప్రభుత్వంపై దాడికి దిగారు.అసలు ప్రభుత్వం వచ్చి చేసిందేమిటని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జోక్యం చేసుకుని ఇరువర్గాలకు నచ్చచెప్పారు. కాగా సమావేశంలో తాగునీరు, పెన్షన్లు, విద్యుత్, సరఫరాల శాఖ, డిఆర్‌డీఏ, డ్వామా, విద్యా శాఖ,హౌసింగ్ తదితర అంశాలపై చర్చ జరిగింది.

## ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

కురుపాం, ఏప్రిల్,9 ప్రభాతవార్త



కురుపాం ఎక్సైజ్, ప్రోబిహిషన్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెరుపు దాడులను నిర్వహించారు. బుధవారం స్టేషన్ పరిధిలో గల గుమ్మలక్ష్యం పురం, జిఎం వలస మండలాల్లో మెరుపు దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గుమ్మలక్షపురం మండలం లో ఇరిడి గ్రామంలో దాడులు నిర్వహించగా నాట్ సారా తయారు చేస్తున్న బిడ్డిక గుండు వద్ద 20 లీటర్ల నాటుసారా ను స్వాదినం చేసుకొని అరెస్టు చేశారు. సారా తయారీకి సిద్ధం చేస్తున్న 600 లీటర్ల బెల్లపోటను ద్వంసం చేసినట్లు సిఏ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే నాటు సారా తయారికి అవసరమైన 15కేజీల నల్ల బెల్లము ఉన్న సుబుద్ధి మణికంతను అదుపులో తీసుకొని అరెస్ట్ చేసినట్లు సీఏ తెలిపారు. జిఎం వలస మండలం శిఖబడి గ్రామంలో సుందరం అనే వ్యక్తి వద్ద 40 లీటర్ల నాట్ సారా తో దొరికిన వ్యక్తికి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సారా సరఫరా చేస్తున్న బొమ్మాలి అరుణ్ గాలిస్తున్నట్లు సీఏ తెలిపారు. నాటుసారా ఎవరైనా తయారుచేసిన, అవసరమైన ముడి సరుకులను సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ దాడులలో ప్రోభిషన్ ఈఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

గజపతినగరం 11 కెవి ఎం.హెచ్.క్యూ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిమిత్తం ఈనెల 11వ తేదీ శుక్రవారం గజపతినగరం టౌన్, ఎం.వెంకటాపురం, పురిటి పెంట గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు గజపతినగరం ట్రాన్స్కో ఇంజనీర్ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజల సహకరించాలని కోరారు

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్ అక్కడికక్కడే మహిళ మృతి -మరో నలుగురికి తీవ్ర గాయాలు


రామభద్రపురం,ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రామభద్రపురం, మండల పరిధిలోని గొల్లలపేట గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతిచెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. గొల్లలపేట నుంచి కొట్టక్కి వెళుతున్న ఆటోను ఇసుక కోసం గొల్లలపేట వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గొల్లలపేట గ్రామానికి చెందిన బాలి ఆదిలక్ష్మీ (37) అక్కడికక్కడే మృతిచెందగా ఆటోలో ఉన్న బాలి పద్మావతి, బాలి రవణమ్మ, లెంక సత్యవతి, బాలి వాసవిలకు తీవ్ర గాయాలు తగలడంతో వీరిని బొబ్బిలి ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. అయితే మృతిచెందిన బాలి ఆదిలక్ష్మీకి లలిత, హేమ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త రామకృష్ణ వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## అర్ధనగ్న వీడియో తీస్తున్నాడంటూ ఆర్ఎంపి డాక్టర్‌కు దేహశుద్ధి

పార్వతీపురం, ఏప్రిల్9, ప్రభాతవార్త

పవిత్రమైన వైద్య వృత్తిలో ఉంటూ చిన్న బుద్ధితో పాడు పనులు చేసి అడ్డంగా దొరికిపోయిన ఓ ఆర్ఎంపీ డాక్టర్ చేసిన ఉదాంతం పట్టణంలోని రాయగడ రోడ్డులో చర్చనీయాంశం అయింది. వివరాల్లోకి వెళితే ఎప్పటినుండి ఈ తరహా పాడు పనులు చేసుకుంటూ పోతున్నాడు తెలియదు గానీ మంగళవారం తన క్లినిక్ వెనక బాగానే ఉన్నా కుటుంబాల మహిళల కంటపడడంతో ఆర్ఎంపీ డాక్టర్ సర్కార్ పని పట్టడం జరిగింది. రాయగడ రోడ్డు ప్రాంతంలో భవాని పైల్స్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఆర్ఎంపీ డా.బి సర్కార్ అను వ్యక్తి మూలవ్యాధి చికిత్సలు చేస్తూ గత కొంతకాలంగా ఉంటున్నారు. మంగళవారం ఉదయం హాస్పిటల్లోని వెనుక భాగంలో ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు స్నానాలు చేస్తుండగా తన సెల్ఫోన్లో చిత్రీకరిస్తూ వారి కంట పడినట్లు జనావాసాల్లో ప్రజలు చెప్పడం కనిపించింది. విషయాన్ని వారి మగవాళ్ళకి తెలియజేయడంతో కోప దృక్కులైన వారు ఆసుపత్రి పై దాడి చేసి సంబంధిత డాక్టర్కు దేహ శుద్ధి చేసి చేయడంతో గాయాలు సర్కార్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. అవుట్ పోస్ట్ పోలీసులు వైద్యాధికారుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి వివరాలు సేకరించి తదుపరి చికిత్సను అందించడం జరిగింది. ఇదే సంఘటనపై గృహస్తులు కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పట్టణ ఎస్సై గోవింద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## నిమ్మాది కట్టు కాలువ పనులు చేపట్టాలి

దత్తిరాజేరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

పెదమానాపురం గ్రామంలో నిమ్మాది కట్టు కాలువ మీద టోల్ ప్లాజా పనుల చేపట్టడంతో కాలువ పూర్తిగా మట్టితో కప్పిపోయిందని గ్రామ పెద్దలు రైతులు ఆర్ అండ్ బి ఇంజనీర్ సురేష్ కుమార్‌ని నిలదీశారు గ్రామస్తులు సమస్య మేరకు. ఇరిగేషన్ రెవెన్యూ వారి సమక్షంలో కాలువ సర్వే చేయించి పూడిక.తీయస్తానని రైతులకి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గేదెల రామ సత్యం గాడి అప్పలనాయుడు. రౌతు రామ నాయుడు గొర్లి వెంకటరమణ సతీష్ పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన కురుపాం ఎమ్మెల్యే..

కురుపాం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



కురుపాం మండలం, గుమ్మలక్ష్మీపురం నుండి పార్వతీ పురం వెళ్లే ప్రధాన రహదారిలో కొనగూడ సెంటర్ సమీపం లో గల ఎస్ఎన్‌జి ఫీలింగ్ స్టేషన్ను బుధవారం ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి రిబన్ కట్ చేసి ప్రారంభోత్స వం చేశారు. మీ వ్యాపారం అంచె లం చలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వైరిచర్ల ప్రదీప్ కుమార్ దేవ్, ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీశంకర్, మండ సర్పంచ్ హైమావతి, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదర్శ ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్

### జనసేన నాయకుడు జనా ప్రసాద్

నెల్లిమర్ల, ఏ ప్రిల్ 9, ప్రభాతవార్త

జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శ ప్రజా నాయకుడు అని ఆ పార్టీ నాయకుడు జనా ప్రసాద్ అభివర్ణించారు. ఆయన నెల్లిమర్లలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ తన కుమారుడు సింగపూర్‌లో అగ్ని ప్రమాదంలో చిక్కుకుని గాయ పడినా తన పర్యటనలో ఎలాంటి మార్పులు చేసుకోకుండా గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం పర్యటించి గిరిజనుల సమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. తన కుమారుడి పరిస్థితిని పక్కన పెట్టి ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచన చేసిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన రాజకీయ రంగంలో ఓ మాణిక్యం అని జనా ప్రసాద్ పేర్కొన్నారు. పర్యటన పూర్తయిన తర్వాతనే ఆయన సింగపూర్ వెళ్లారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన సూచించారు. ఇలాంటి నాయకుడి పార్టీలో తాము కొనసాగడం గర్వంగా ఉందని అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీరాముని సేవలో ఎమ్మెల్యే అశోక్



కంచిలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని సేవలో ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌బాబు పాల్గొన్నారు. బుధవారం కంచిలి రైల్వేస్టేషన్ ఆవరణలో శ్రీరామ నవమి ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలకు పూజలు చేశారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే చేత ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే పూజల్లో సానా మోహన్‌రావు లక్ష్మీ దంపతులు, పైడిశెట్టి శ్రీను దంపతులు, స్థానిక దేశం పార్టీ నాయకులు బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, కుర్రాయి కురయ్య, రైల్వే సిబ్బంది కొండలరావు, లోల సూర్యనారాయణ, సాహుకారి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న బాలిక



కవిటి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కవిటి మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన సిందిరి అపూర్వ (13) అనే అమ్మాయి తరచూ అనారోగ్య కారణాల వలన మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మరణంపై ఎటువంటి అనుమానాలు లేవని మృతురాలి తల్లి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవివరమ్మ తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు



నందిగాం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

నందిగాం మండలం పెద్ద తామరాపల్లిలో బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు స్థానిక నాయకులు గ్రామ పంచాయతీలో సభ్యత్వం కార్డులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యత్వానికి ఉన్న విశిష్టతను, ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 57 బూత్ ఇన్‌చార్జ్ పోలాకి ఢిల్లేశ్వరరావు, అలాగే 58 బూత్ ఇన్‌చార్జ్ బొచ్చు మల్లేష్ మరియు కార్యకర్తలు బొమ్మాళి మురళి, సీమ వెంకటరావు, నీటి సంఘం ఉపాధ్యక్షులు తెంబూరు చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంపలగూడ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు



సీతంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సీతంపేట మండల వేంపలగూడ గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకుండా అర్ధాంతరంగా నిలిపి వేసిన బ్రిడ్జి పనులు పూర్తి చేయడానికి సంబం ధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి పనులు పూర్త య్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం వేంపలగూడ గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెనను ఆయన పరిశీలించారు. అదే విధంగా ఇటీవల రేగులగూడ గ్రామంలో అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇళ్లను పరిశీలించి గిరిజనుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిడ్డిక సంధ్యారాణి, టీడీపీ మండల అధ్యక్షుడు సవరతోట ముఖలింగం, ఐటీడీపీ కోఆర్డినేటర్ ఇమరక పవన్, జనసేన పార్టీ సీతంపేట మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, హిమరక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే గుర్తింపు కార్డులు



కంచిలి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం గుర్తింపు కార్డులు ఎంతో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు స్వదేశ్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ డి.రాజేష్ కలిసి గుర్తింపు కార్డులు కోసం వివరించారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి రైతులకు గుర్తింపు కార్డు ద్వారా వారి సంక్షేమాలను వివరించారు. స్వదేశీ ఎన్జీఓ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఎనం స్కీమ్, షమ్ స్కీమ్ కోసం వివరించారు. రైతులు గుర్తింపు కార్డుతో ఈ స్కీము ఉపయోగించి సద్వినియోగం చేసుకోవచ్చని తెలియజేశారు. రైతు గుర్తింపు కార్డు పథకం వ్యవసాయం మరియు రైతు సంక్షేమం మంత్రిత్వ శాఖ ద్వారా పట్టణ రైతు మరియు కౌలు రైతులకు అమలు చేయబడుతుందని అన్నారు. రైతులకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యంతో పాటు ఒక లక్ష రూపాయలు ఆరోగ్య బీమా కూడా వర్తిస్తుందని చెప్పారు. అంతే కాకుండా పాక్షికంగా వికలాంగుడైన రైతుకి లక్ష రూపాయలు లభిస్తుందన్నారు. సబ్సిడీ మీద వ్యవసాయ ఉపకరణాలు లభిస్తాయని నిత్యవసర మరియు వ్యవసాయ వస్తువులపై ఐదు నుంచి 25 శాతం రాయితీ పొందవచ్చునని చెప్పారు. ఈ చక్కటి అవకాశం రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఫార్మర్ అసిస్టెంట్ ఎన్.చంద్రకళ, సతీష్‌నాయుడు, రూప తదితరులు పాల్గొన్నారు.

## చెల్లూరి రవికి రూ.32వేలు ఆర్థిక సాయం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం కాపు గోదాయవలస గ్రామానికి చెందిన చెల్లూరి రవి అనారోగ్యంతో శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో వైద్య ఖర్చుల నిమిత్తం కోటబొమ్మాళి మండలం చలమయ్యపేట గ్రామ సంఘం సభ్యులు బుధవారం రూ.32,100ల నగదును ఆసుపత్రికి వెళ్లి రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సంఘ సభ్యులు అంగ గున్నయ్య, గేదెల వీరన్నస్వామి, చెల్లూరి బాలరాజు, జి.విజయ్‌కుమార్‌లు రవి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందించిన చలమయ్యపేట గ్రామ సంఘానికి కాపు గోదాయవలస గ్రామానికి చెందిన యువత అభినందనలు తెలిపారు.

## కొత్తూరులో బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ భక్తి ప్రవచనాలు బోధన



కొత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ఒకటైన నివగాం ప్రధాన రహదారి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు, లక్ష్మీనారాయణ నాయుడు (తాతబాబు)ల ఆధ్వర్యంలో బుధవారం బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ భక్తి ప్రవచనాల బోధనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వసంత ఉత్సవాల్లో భాగంగా లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మరియు లోతుగెడ్డ లక్ష్మీనారాయణనాయుడు (తాతబాబు)ల ఆహ్వానం మేరకు భక్తి ప్రవచనాలు బోధించేందుకు విచ్చేసిన వాగ్దేవి వరపుత్ర, ప్రవచన విరించి, సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మను కోలాటాలతో, భక్తి పాటలతో స్థానిక మహిళలు స్వామిని ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరాలయ ప్రాంగణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో భక్తి ప్రవచనాలు బోధించారు. ఈ బోధనా కార్యక్రమంలో స్వామిజీలు, పండితులు మరియు అశేష భక్త జనం హాజరవ్వడం విశేషం.

## అంగన్వాడీల్లో పౌష్టికాహార పక్షోత్సవం




శ్రీకాకుళం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పోషణ్ పక్వాడ (పౌష్టికాహార పక్షోత్సవం) కార్యక్రమాలు ఏప్రిల్ 8 నుంచి 22వ తేదీ వరకు సీడీఎస్ ప్రాజెక్ట్ శ్రీకాకుళంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా 9వ తేదీన దమ్మల రెల్లివీధి, 29వ వార్డు మెర్జింగ్ అంగన్వాడీ కేంద్రంలో గూనపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ యోగేశ్వరీ, సచివాల యం ఉమెన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పద్మజ, 2 సంవత్సరాల లోపు పిల్లలకు పెరుగుదల పర్యవేక్షణ, 1000 డేస్ కేర్ కోసం గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారం కోసం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పార్వతి, జ్యోతి, ఆయాలు శారద, శశి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జంతువులకు అవసరమైన ఉత్పత్తులు

టెక్కలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఈ జాతీయ పెట్ దినోత్సవం (నేషనల్ పెట్ డే) సందర్భంగా గొప్ప విలువకు ప్రత్యేకంగా కూర్చిన పెంపుడు జంతువులకు అవసరమైన వస్తువుల కలెక్షన్‌ను అందించేలా అమెజాన్ డాట్ ఇన్ ప్రత్యేకమైన స్టోర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏప్రిల్ 11 నుంచి 14వ తేదీల మధ్య నడిచే అమెజాన్ డాట్ ఇన్ ఒక ప్రత్యేకమైన స్టోర్ ఫ్రంట్‌తో పెంపుడు జంతువులను మరింత ముద్దు చేసేందుకు వీలు కల్పిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఒకే చోట వివిధ విభాగాలకు చెందిన విస్తృత శ్రేణి ఉత్పత్తులను పొందగలుగుతారన్నారు. తద్వారా శ్రమ లేకుండా, సౌకర్యవంతంగా పెట్‌కేర్ చేయగలుగుతారన్నారు.

## రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్



ఆముదాలవలస, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా కిడ్స్ కాన్వోకేషన్ వేడుక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.భాగ్య లక్ష్మి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దే దిశగా కృషి చేయాలని, ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం ద్వారా వారిలోని ఆత్మవిశ్వాసం పెరిగి వారికి మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.టినేష్ మాట్లాడుతూ చిన్నారులలోని సృజనాత్మక శక్తి సామర్థ్యాలు వెలికి తీయడానికి తోడ్పడే విధంగా ఈ విద్యా విధానం అమలు చేయడం ద్వారా వారి భావి జీవితానికి మెరుగులు దిద్దడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్‌చార్జ్ వెంకటేష్, సీజీ ఎం.వసంత, జీఎంకె.రమ్య, చిన్నారులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారులు చేసిన పలు నృత్యాలు అందరినీ అలరించాయి.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

### వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు, చెరువుల్లో పూడిక తీత తదితర పనులు చేయించాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిదులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

## ఉద్దానం ఖ్యాతిని దశ దిశలా వ్యాపింపజేయాలి.. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఉద్దానం ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయాలని ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ అన్నారు. రామయ్యపుట్టుగ క్యాంపు కార్యాలయంలో ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని, సన్మానాన్ని అందుకున్న కవిటి మండలం కుసుంపురం గ్రామానికి చెందిన మృదంగ కళాకారుడు బొంతలకోటి సత్యవరప్రసాద్‌కు ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రయోగరాజ్ పుష్కరాలకు వెళ్లిన ఎందరో ఉద్దాన ప్రాంతీయులకు సహకారం అందించారని, ఆయన సేవలు మరువలేని వని అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ కాశీ నగరానికి ఉద్దాన ప్రాంతం నుంచి ఎవరైనా భక్తులు దర్శనానికి వస్తే నాకు సమాచారం తెలియజేస్తే తన సహకారం, సూచనలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, దేశం నేతలు బెందాళం సురేష్, ప్రగడ మణిబాబు, బల్లెడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో ఉధృతంగా అలలు -గెద్దలపాడు తీరంలో బోటు ధ్వంసం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం లక్కివలస పంచాయతీ గెద్దలపాడు తీర ప్రాంత సముద్రంలో అలల ఉధృతకు లంగరు వేసిన బోటు మునిగిపోయి ధ్వంసమైంది. బుధవారం ఉదయం 7 గంటల సమయంలో సముద్రంలో ఉధృతంగా పెద్ద ఎత్తున కెరటాలు వచ్చాయి. సునామి తరహాలో వచ్చిన ఈ అలలకు బోటు తిరగబడిపోయింది. ఈ సంఘటనలో బోటు ధ్వంసం కాగా దానిలో ఉన్న వల కూడా పూర్తిగా చిరిగిపోయింది. ప్రతిరోజు లాగే బుధవారం ఉదయం గెద్దలపాడు గ్రామానికి చెందిన మత్స్య కారులు సముద్రపువేటకు బయలుదేరారు. తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో లంగరు వేసిన బోట్లు ఏమవుతాయో అని ఆందోళనతో మత్స్యకారులు తెప్పలపైన సముద్రంలోకి వెళ్లారు. బోటు కనిపించకపోవడంతో కొద్దిసేపు మత్స్యకారులు గాలించగా బోటు సముద్రంలో మునిగిపోయి ఉండడాన్ని గమనించి బోటును తీరం ఒడ్డుకు చేర్చడానికి గ్రామస్తులు, మహిళలు కష్టపడ్డారు. అలలు ఉధృతి వల్ల బోటు ధ్వంసమై వలలు చిరిగిపోయి సుమారు రూ.20లక్షల ఆస్తినష్టం జరిగిందని బాధిత మత్స్యకారుడు శ్రీరంగం వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన బోటు, వలను ఫిషరీస్, రెవెన్యూ అధికారులతో పాటు మెరైన్ పోలీసులు పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేశారు.

## స్మార్ట్ లాండ్రీ విస్తరణ

ఎచ్చెర్ల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

తమ బెస్పోక్ ఏఐ లాండ్రీ ఉపకరణాల శ్రేణి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబోకు ఆల్ ఇన్ వన్ నాషర్ ఎలక్ట్రిక్ డ్రైయర్‌ను జోడించినట్లు సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ ఈరోజు ప్రకటించింది. ఏడు అంగుళాల ఏఐ హోమ్ టచ్ స్క్రీన్‌తో కూడిన ఈ మిశ్రమ యూనిట్ వాషింగ్ మరియు డ్రైయింగ్ మధ్య లాండ్రీని బదిలీ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తోంది. సామ్‌సంగ్ వద్ద జీవితాన్ని సులభతరం చేసే మరింత సమర్థవంతమైన స్థిరమైన స్మార్ట్ హోమ్ సొల్యూషన్‌లను సృష్టించడం మా లక్ష్యం. అదే సమయంలో పనితీరు, శైలి రెండింటిలోనూ ఇంటి ప్రాంగణాన్ని తదుపరి స్థాయికి తీసుకుని వెళ్లాలనుకుంటున్నాం.

## ఘనంగా శ్రీగాయత్రి కాలేజ్ వార్షికోత్సవం



వీరఘట్టం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలోని శ్రీగాయత్రి కాలేజీలో బుధవారం ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కాలేజీ ఆవరణ అంతా రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలతో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. కళాశాల విద్యార్థులు, పాఠశాల చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. సరికొత్త సినిమా పాటలతో పాటు, జానపద నృత్యాలను ఏర్పాటు చేసి పలువురిని ఎంతగానో ఆకట్టుకునే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. పై తరగతులకు ప్రమోషన్‌పై వెళ్లే విద్యార్థులకు ప్రొఫెషనల్ కోర్సుల్లాగే పట్టాలను అందజేసి వారిలో స్ఫూర్తిని ఇనుమడింపజేశారు. ఈ సరికొత్త తరహాలో విద్యార్థులను ప్రోత్సహించడంతో తల్లిదండ్రులు తమ చిన్నారులను చూసి ఎంతగానో మురిసిపోయారు. అనంతరం కరస్పాండెంట్ సిరిపురపు లోకేష్ మాట్లాడుతూ సరికొత్త తరహాలో విద్యాబోధనను అందిస్తున్నామని, ఇందుకు తల్లిదండ్రులంతా తమకు సహకరించాలని ఆయన కోరారు. అలాగే అనంత కాలంలోనే మీ అందరి ప్రోత్సాహంతోనే ఈ పాఠశాల, కళాశాల అభివృద్ధి దిశలో పయనిస్తుందని ఆయన చెబుతూ భవిష్యత్తులో మీరంతా మనస్ఫూర్తిగా మరింత ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు. మీ చిన్నారులను పోటీతత్వానికి అనుగుణంగా తయారు చేసి ఈ ప్రాంతానికే వన్నె తెచ్చే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యకు ఐటీడీఏలో టోల్‌ఫ్రీ నెంబర్

సీతంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఐటీడీఏలో టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నవారు టోల్‌ఫ్రీ నెంబర్ 9490201062 ఫోన్ చేయాలని పీఓ స్పష్టం చేశారు. వేసవి దృష్ట్యా సీతంపేట, ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. ఫోన్ చేసిన వెంటనే సంబంధిత గ్రామానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వర్క్‌ఫ్రం హోం సర్వే వేగవంతం చేయండి



వీరఘట్టం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలంలో వర్క్ ఫ్రం హోం సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ కోరారు. బుధవారం మండలంలోని చలివేంద్రి గ్రామ సచివాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న వర్క్‌ఫ్రం హోం సర్వే, చిల్డ్రన్ వితౌట్ ఆధార్, హౌస్ హోల్డ్ జియో టాగింగ్ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగ భూషణరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేధా సమ్మన్ పరీక్షను విజయవంతం చేయండి

### ప్రభుత్వ విప్‌ను కలిసిన ఒరియా టీచర్లు



కవిటి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలం సహలాలపుట్టుగ గ్రామంలో ఈ నెల 13న జరగనున్న మేధా సమ్మన్ పరీక్షల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విజయవంతానికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌ను ఒరియా టీచర్లు కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. బుధవారం రామయ్యపుట్టుగలో ఒరియా టీచర్లంతా అశోక్‌ను కలిసి 13వ తేదీన జిల్లాస్థాయి మేధా సమ్మాన్ పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షల్లో ప్రతి పాఠశాల నుంచి ఐదు మంది చొప్పున 5వ తరగతి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. సుమారు ఈ కార్యక్రమంలో 600 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మీరు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందాలై, మండల శాఖ అధ్యక్షులు కేశవ పురియా, హెచ్ఎం ప్రసన్న లిమ్మాయి, ప్రమోద్‌కుమార్ పాఢి, కిరణ్ గౌడ్, ప్రదీప్‌కుమార్ గౌడ, లక్ష్మీకాంత్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఆముదాలవలస మండలం పరిధిలో తోటాడ, దూసి, అక్కివరం, వంజంగి తదితర గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు, చెట్లు కొమ్మల తొలగింపు వలన శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## పర్యాటక రంగాన్ని అభివృద్ధికి చర్యలు చేపట్టండి -రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత రంగాన్ని జిల్లాలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. టెక్కలిలో పట్టు మహాదేవ్ కోనేరు, భావనపాడు బీచ్, కొత్తపేట కొండ, వీటితో పాటే టెక్కలిలో దివంగత నేత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు పేరిట నెలకొల్పిన పార్కు అభివృద్ధికి చర్యలు చేపడుతూ సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నక్షత్ హోటల్స్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఆయా ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఒక మంచి వాతావరణం ఉండే విధంగా గ్రీనరీ, చిన్నారులు ఆడుకునేందుకు పార్కు వంటి సదుపాయాలు ఏర్పాటుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పర్యటనకు వచ్చే వారంతా ఆనందాలను పంచుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ రమణ, జేఈ మన్మధరావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలి

నందిగాం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలని ఎంపీడీఓ టి.రాజారావు కోరారు. నౌగాం, దేవపురం, కొత్తగ్రహారం సచివాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ కేంద్రాల్లో డాక్యుమెంటేషన్, ఆధార్ అప్‌డేషన్, 5 నుంచి 7, 15 నుంచి 17 ఏళ్ల లోపు పిల్లల బయోమెట్రిక్, ఫోన్ నెంబర్ అనుసంధానం నమోదు చేసుకోవచ్చన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిజేపీ బలోపేతానికి కృషి చేయాలి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

బిజెపి బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సలాన రాఘవరావు, పాలవలస వైకుంఠరావులు అన్నారు. జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ సాయికామేష్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యుల నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మరియు మున్సిపాలిటీ సభ్యులతో పార్టీ బలోపేతానికి తీసుకోవల్సిన చర్యలు గురించి వివరించారు. కొత్త కార్యవర్గం నియామకం కొత్తగా ఎవరినైనా పార్టీలో చేర్చుకోవాలంటే నాయకత్వ లక్షణాలు, సమర్ధవంతమైన పనితీరు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, మంగి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



జలుమూరు/పోలాకి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు, రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు మరియు మౌళిక సదుపాయాలు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కాని ఎన్నో సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలు అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాదర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


**ఆమదాలవలస పురపాలక సంఘం**

ఆర్.సి.నెం.241/2025/ఇ2 తేది 09-04-2025

**ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు**

ఆమదాలవలస పురపాలకసంఘం పరిధిలో గల 5వ వార్డ్ సోట్టవానిపేట ఎస్.టి కాలనీలో సాధారణ నిధులతో బోర్ వెల్ వేయుటకు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్స్ పిలవబడుచున్నవి.

పనులు సంఖ్య = 01 అంచనా కాంట్రాక్టు విలువ = రూ.1,08,776/-

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేయుటకు ప్రారంభపు తేది 10-04-2025 ఉ॥ 11.00 గంటలకు
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేయుటకు ఆఖరు తేది మరియు సమయము : తేది:21-04-2025 మధ్యాహ్నం 1.00 గంట వరకు
3) బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది మరియు సమయం తేది: 21-04-2025 మ॥ 3.00 గం॥ వరకు
4) ప్రైస్ బిడ్ తెరుచు తేది 21-04-2025 సాయంత్రం 4.00 గంటలకు

*తదుపరి వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.*

ఇట్లు
సం/- కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

# పనే జీవితం కాకూడదు!

మన మనసు రోజూ ఒకేలా ఉండదు. ఒక రోజు ఉత్సాహంగా మొదలై పనులన్నీ చకచకా పూర్తి చేస్తే.. మరో రోజు డల్‌గా ప్రారంభమై..దాని ప్రభావం చేసే పనిపై, ఉత్పాదకతపై పడుతుంది. ఇందుకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగానే కాదు ఇతర విషయాలూ కారణం కావచ్చు. ఏదేమైనా రోజు ప్రారంభంలోనే మనసు బాగోకపోవడం వల్ల ప్రతికూల ఆలోచనలు ఆవహిస్తాయి. పని పైనా దృష్టి పెట్టలేం. కాబట్టి ఇలాంటప్పుడు మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవాలంటవటేకొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు.



మనసు బాగోకపోయినా.. సమయానికి పని పూర్తి చేయాలని బలవంతంగా డెస్క్‌కే పరిమితమవుతుంటారు చాలామంది. నిజానికి దీనివల్ల పని ముందుకు కదలకపోగా.. మనసుపై మరింత ఒత్తిడి పడుతుంది. ఇలా పైపైన చేసే పని ద్వారా ఆశించిన ఉత్పాదకతనూ పొందలేం. కాబట్టి ఇలాంటప్పుడు పని నుంచి కాస్త విరామం తీసుకొని ప్రకృతితో గడపమంటున్నారునిపుణులు. మనసు బాగోకపోయినప్పుడు పది నిమిషాలు ప్రకృతితో మమేకమైతే ఒత్తిళ్లన్నీ మాయమై..తిరిగి పునరుత్తేజితం కావచ్చని ఓ అధ్యయ నంలో కూడా తేలింది. కాబట్టి మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవడానికి ఈ చిట్కా పాటించవచ్చు. ఒకవేళ పచ్చటి ప్రకృతి తమ చుట్టూ లేతనుకఉంటే.. ఆఫీస్‌లో మీకు నచ్చిన ప్రదేశం అంటూ ఒకటి ఉండే ఉంటుంది. కాబట్టి కాసేపు అక్కడ గడిపినా సమాన ఫలితాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. మీ బాస్ ఒప్పుకుంటే ఆ రోజంతా అక్కడే కూర్చొని పనిచేయచ్చు. వృత్తిరీత్యా ఇప్పుడు చాలా సమయం కంప్యూటర్, ల్యాప్‌టాప్ ముందు గడపాల్సి వస్తోంది. అయితే దాన్నుంచి వెలువడే బ్లూ లైట్ మన శరీరంలో మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలను నియంత్రిస్తుంది. మనల్ని సుఖనిద్రకు ప్రేరేపించే హార్మోన్ ఇది. ఈ హార్మోన్ స్థాయులు తగ్గడం వల్ల రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పోక.. దాని ప్రభావం మరుసటి రోజు పనిపై పడు తుంది. కాబట్టి.. పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో ఇలాంటి గ్యాడ్జెట్లను పూర్తిగా పక్కన పెట్టమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లతో, స్నేహితులతో సమయం గడపడం.. అభిరుచులపై దృష్టి సారించడం వల్ల మనసు మరింత ఉత్తేజితం అవుతుంది. అలాగే ఖాళీ సమయాల్లో వ్యాయా మానికి సమయం కేటాయించినా శరీరంలో హ్యాపీ హార్మోన్ల స్థాయుల్ని పెంచుకోవచ్చు.

ఉదయం ఉత్సాహంగా పని ప్రారంభించినా.. ఉన్నట్లుండి మధ్యలో మూడ్ పాడవడం, పనిపై ఆసక్తి తగ్గిపోవడం..వంటివి మనలో చాలా మందికి అనుభవమే! ఇలాంటప్పుడు ఒక్కోసారి ఇంటికెళ్లిపోవాలనిపిస్తుం టుంది.

కానీ దానివల్ల ఆరోజు మనం పూర్తిచేయాల్సి న పనిలో మధ్యలోనే ఆగిపోతుంది. కాబట్టి ఇలాంటప్పుడు సానుకూల దృక్పథం నింపే వ్యక్తులతో మాట కలపడం మంచిదంటున్నారు నిపుణులు. □

### చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదిన ఆకులు వేస్తే విరగవు.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

# పిల్లల ప్రవర్తన గమనించాలి

### వ్యథ

ప్రశ్న : నేను ఉగాదికి మా అక్క వద్దకు వెళ్లాను. అక్కడ నాలుగు రోజులు ఉన్నాను. వారు ఒక పెద్ద అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుక్కుని కాపురం ఉన్నారు. అపార్ట్‌మెంట్‌లో వందకు పైగా కుటుంబాలు కాపురం ఉన్నారు. అక్కడ పిల్లలు ఆడుకోవడానికి ఖాళీ స్థలం ఉంది. కాబట్టి అక్కడ దాదాపు 20 మంది పిల్లలు ఆడుకుంటుంటారు. అయితే మా అక్క కూతురు ఒక అబ్బాయితో చాలా చనువుగా ఉండటం చూసాను. ఎనిమిదవ తరగతి చదివే అమ్మాయి, ఇంటర్ చదివే అబ్బాయి ప్రవర్తన కొంత అనుమానాస్పదంగా కనిపించింది. ఒకరి మీద ఒకరు పడటం, ఒకరి చేతిలోది ఒకరు లాక్కుని కొంత తిని కొంత తినిపించడం లాంటివి చూసాను. అందరు పిల్లలు ఇళ్లకు వెళ్లిపోయినా వారిద్దరే ఒంటరిగా మాట్లాడుకోవడం గమనించాను. ఒక్కోసారి ఒకరి ఒడిలో ఒకరు పడుకోవడం చూశాను. వారి ప్రవర్తన కొంత అనుమానాస్పదంగా ఉండటంతో మా అక్కకు చెప్పాను. అమ్మాయిని మందలించి జాగ్రత్తలు చెప్పాలని సూచించాను. దానికి మా అక్క స్పందన వేరుగా కనిపించింది. ప్రతి విషయాన్ని భూతద్దంలో చూడకూడదని నాకే హితవు చెప్పే ప్రయత్నం చేసింది. పిల్లలు అన్నాక కలివిడిగా ఉంటారని, సరదాగా ఆడుకుంటారని చెప్పింది. ఆ అబ్బాయిలో కొన్ని ప్రవర్తనాలోపాలు ఉన్న విషయం చెప్పాను. అతనిలో హైపర్ యాక్టివ్‌నెస్, మొండితనం, హింసాప్రవృత్తి ఉన్న విషయం వివరించాను. ఇప్పటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించాను. టీనేజీ ప్రేమలు, దాడులు, గొడవలను గూర్చి కూడా తెలిపాను. అన్నీ విన్నప్పటికీ మన బంగారం మంచిదయితే ఎవరూ ఏమీ చేయలేరని బదులు చెప్పింది. తన కూతురు నిప్పులాంటిదని, అనవసరంగా ఏవేవో ఊహించుకోవద్దని చెప్పింది. అయితే నా మనసు మాత్రం కీడు శంకిస్తోంది. మా అక్కకు నచ్చచెప్పలేక వచ్చేసాను. నా ఆలోచన తప్పయితే చెప్పండి, సరిదిద్దుకుంటాను.

- ఒక సోదరి ,విశాఖపట్నం.

జవాబు : అమ్మా! మీ భావన వాస్తవానికి దగ్గరగా ఉంది. యుక్తవయసులో కోరికలు, వ్యామోహాలు వెంటాడుతుంటాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అబ్బాయిలు, అమ్మాయిల్లో 10,12 ఏళ్ల వయసులో హార్మోన్లలో మార్పులు వస్తాయి. వ్యక్తిగత విషయాల పట్ల శ్రద్ధతో పాటు శ్రద్ధతో పాటు ఆకర్షణలకు గురయ్యే అవకాశం ఉంది. అయితే అందరి విషయంలో అలా జరగదు. కుటుంబ



నేపథ్యం, సామాజిక విలువలు, ధర్మాలు, సంస్కారాలు, భయం, భక్తి లాంటి అనేక అంశాలు వారి ఆలోచనలను నియంత్రిస్తుంటాయి. కొద్దిశాతం మందిలో వివరీత భావాలధోరణి కనిపిస్తుంది. కొంతమంది హైస్కూల్, ఇంటర్ స్థాయిలోనే ఆకర్షణలకు గురవుతుంటారు. దానిని ప్రేమగా భ్రమిస్తారు. కొంతమంది లైంగిక కోర్కెలు తీర్చుకునే స్థితికి వెళతారు. మోజు తీరాక వ్యామోహం వికటిస్తుంది. దాడులు, హత్యలు, ఆత్మహత్యలు లాంటి సంఘటనలకు దారి తీసే ప్రమాదం ఉంది. టీనేజీ ప్రేమల్లో ఎక్కువ శాతం విఫలం అవుతుంటాయి. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి. వారి స్నేహాలు, ప్రవర్తనను గమనిస్తుండాలి. పిల్లల సంరక్షణతో పాటు వారి ప్రవర్తన సరిదిద్దాలి. అవసరం వచ్చినపుడు నియంత్రించాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు టీనేజ్‌లో సరిదిద్దక పోతే వ్యక్తిగత జీవితం దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇక మీ అక్క కూతురు, ఆమె స్నేహితుని మధ్య సంబంధం కొంత అనుమానించవలసిందే. అయితే కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్లు మీ అక్క ప్రవరిస్తున్నట్లు భావించాలి. ఆఅబ్బాయిలో హైపర్ యాక్టివ్ లక్షణాలు ఉన్నాయంటున్నారు కాబట్టి మరింత జాగ్రత్త అవసరం. అవకాశం, వీలు దొరికినప్పుడు మీ అక్కకు సున్నితంగా మరొక్కసారి వివరించండి. □

# గజానన మహారాజ్

గజానన దినమున అది పూనా నగరం. ఆగస్టు 17, 1925వ సంవత్సరం. ' నా ఫకీర్ తాజ్ వెళ్లిపోయాడు' అని బాబా జాన్ అన్నది తన దగ్గర ఉన్న సందర్శకులతో. ఎవరికీ అర్థం కాలేదు. తెల్లవారింది. వార్తాపత్రికలు తాజుద్దీన్ బాబా ఆగస్టు 17న మహా సమాధి



చెందారన్న వార్తను ప్రచురించాయి. తాజుద్దీన్ బాబాను బాబా జాన్ ' నా ఖలీఫా' అనేది. షిరిడీలో కూడా అలాగే జరిగింది. 1910 రుషి పంచమి రోజున. ' నా ప్రాణం నన్ను విడచి పోతోంది, నా ఆత్మ శరీరాన్ని విడిచేస్తోంది' అని సాయి పలికి, ఎంతగానే దుఃఖంతో ఉన్నారని కపర్దే కుమారుడు తెలిపాడు. అంటే షేగాంలో గజానన్ మహారాజ్ శరీరాన్ని విసర్జించిన రోజు అది. సాయికి గజానన్‌కి గల అనుబంధం వర్ణనాతీతం. షేగాంలో భాద్రపద చవితినాడు గణపతిని ప్రతి ఇంటా పూజించిరి. మరుసటి దినమున తన వారిని దగ్గరకు పిలిచాడు గజానన్ మహారాజ్ 'చతుర్థి నాడు పార్థివ గణపతిని అర్చించి, పూజించి ఆ మరుసటి దినమున విసర్జన చేసి నిమజ్జనంగావింతురు. ఆ దినము నేడే. అటులనే ఈ పార్థివ దేహమును నేడే విసర్జించుచున్నాను. నేను మిమ్ములను కాపాడి, రక్షించి, ఉద్ధరించుటకు వచ్చితిని. ఈ శరీరము మనము కట్టుకుని వస్త్రమువలె విసర్జింపవలసి ఉన్నది' అని గజానన్ మహారాజ్ పలికారు. ఆయన భక్తులకు ఆయన గణపతి. భక్తులందరూ దుఃఖింపసాగారు. తండ్రిని ఏ కుమారులు వదులుకొందురు. షిరిడీలో ఉన్న సాయి బాబాయే తన ప్రాణం తనను విడిచి పోతోందని విలపించినపుడు, సామాన్య మానవులు ఆ వియోగాన్ని తట్టుకొనగలరా? ఆ సంగతి గజానన్‌కు తెలియని విషయం కాదు. 'నేను వెడలిపోతిని అని అనుకొనకుడు. మీ భక్తి యందు బేధము రానీయకుడు. నన్నెన్నడును మరువకుడు. నేనిచ్చటనే ఉండెదను. మిమ్ములను కాపాడెదను' అన్నారు గజానన్ అక్కడున్న వారితో. 'జై గజానన్' అంటూ ఆయన పాంచభౌతిక శరీరాన్ని విడిచారు. ఆయన భౌతిక శరీరాన్ని మాత్రమే విడిచారు. వారు ఎల్లప్పుడు తన వారిని విడువడు, మరువడు. అయితే ఆయన మనలను ఎట్లు జ్ఞప్తియందు ఉంచుకొనును. నిరంతరం గజానన్ మహారాజుల స్మరణయే సులభమార్గం. □

# హోమియోపతి వారసత్వాన్ని గౌరవించాలి

**ఏప్రిల్ 10 ప్రపంచ హోమియోపతి దినోత్సవం**

వైద్య ప్రపంచంలో ఏప్రిల్ 10 ఒక ముఖ్యమైన రోజును సూచిస్తుంది. అది హోమియోపతి స్థాపకుడు డా॥ శ్యామూల్ హానెమాన్ పుట్టిన రోజు. ఈ రోజును 'ప్రపంచ హోమియోపతి దినోత్స వంగా" జరుపుకుంటారు. డా॥ శ్యా మూల్ దూరదృష్టితో సంపూర్ణ వైద్యం యొక్క మూలస్తంభంగా ఉన్న ఈ చికిత్సా శరీరం స్వ యంగా స్వస్థత పొం దగల సామర్థ్యాన్ని నొక్కిచెప్పింది. డా॥ హానెమాన్ యొక్క అద్భుతమైన పని, తత్వశాస్త్రం హోమియోపతి రంగాన్ని స్ఫూర్తిగా, ప్రభావితం చేస్తూనే ఉంది. ఈ రోజు అతని సహకారాన్ని, ప్రపంచ వ్యా ప్తంగా ఆరోగ్య సంరక్షణపై హోమియోపతి యొక్క గాఢమైన ప్రభావాన్ని గుర్తించడానికి సరైన అవకాశంగా మారింది. 'హోమియోపతి ఆశ, వైద్యం యొక్క లోతైన వాగ్దానాన్ని కలిగించే సౌమ్యమైన,నాన్ ఇన్వాసివ్(దాడి చేయని) విధా నాన్ని వారితో ప్రతిధ్వని తరచుగా సాంప్రదా యక చికిత్సలతో ముడిపడి ఉన్న కఠినమైన దుష్ప్రభావాల నుండి విముక్తి పొందు తుంది' వేగవంతమైన జ్ఞాన విస్త రణ యొక్క నేటి వేగ వంతమైన ప్రపంచంలో, బయోకెమిస్ట్రీ జీవన రసాయన శాస్త్రము), పాథాలజీ (వ్యాధులను గూర్చిన విజ్ఞాన శాస్తము) వంటిరంగాలు నిరంతర అభివృద్ధి చెందు తున్నాయి. ఆసక్తికరంగా, డా॥ శ్యామూల్ మానవ శరీరంలో జీవనరసాయన, రోగ లక్ష ణ మార్పుల మధ్య సంక్లిష్ట సంబంధాలను అర్థం చేసుకోవడం యొకక 'ఆర్గానన్ ఆఫ్ హీలింగ్'లో కహనీమూఆన్ శరీరంపై వ్యక్తిగత మందు ప్రభా వాలను సమగ్రం గా తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఇప్పటికే గ్రహిం చారు. 1819 లోనే, తన పరిశోధనలో 'ఆర్గానన్ ఆఫ్ హీలింగ్'లో, హనీ మాన్ శరీరంపై వ్యక్తిగత మందుల ప్రభావాలను సమగ్రంగా తెలుసు కోవడం యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పాడు.



కాంతిపుంజమును మొదట నిశి తంగా పరిశీలించి, పరిశోధన పత్రం చేయాలి. ఈ ముందు చూపు ఆలో చన విధానం హోమియో పతి యొక్క మరింత సూక్ష్మమైన, సమాచార అభ్యాసం కోసం హానె మాన్ యొక్క దృష్టిని నొక్కి చెబుతుంది. ఇది జీవ రసాయన, రోగ లక్షణ ప్రక్రియల మధ్య సంక్లిష్ట పరస్పర చర్యను గుర్తించింది. ఈ వివరణాత్మక అవగాహన యొక్క విలు వలను గుర్తించడం ద్వారా హోమియోపతి వైద్యులు ప్రతిరోగి యొక్క ప్రత్యేక అవసరాలను పరిష్కరించే నివారణలను మెరుగ్గా గుర్తించ గలరు, ఎంచు కోవచ్చు, చివరికి మరింత ప్రభావవంతమైన, వ్యక్తి గతీకరించిన సంరక్షణకు దారి తీస్తుంది. పోషకాహారం, హోమియోపతి : ఆరోగ్య సంరక్షణకు ఒక సమగ్ర విధానం :మానవ పోషణ శాస్త్రం అన్ని వయస్సుల సమూహాలు, జనాభాలో వ్యక్తుల ఆరోగ్యాన్ని పోత్స హించడంలో, రక్షించడంలో, నిర్వ హించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా పసితనం, బాల్యం, కౌమారదశ, అలాగే గర్భం, చనుబాలివ్వడం వంటి ఎదుగుదల, అభివృద్ధి యొక్క క్లిష్టమైన దశలలో, ఆహారం యొక్క సమృద్ధిని అంచనా వేయడానికి పోషకాహార అవసరాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. - ద్యాస వర్తూస

# చీని మార్కెట్ యార్డ్ లో మోసం చేస్తున్న దళారులు



అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ పండ్ల మార్కెట్ ను పరిశీలిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, సిపిఐ నాయకులు బృందం

**- ఎమ్మెల్యే, సిపిఐ బృందం ఆకస్మిక తనిఖీలో దళారుల మోసం బట్టబయలు**

**- ఐదుగురు బ్రోకర్ల చేతిలో మార్కెట్ మాయాజాలం**

**అనంతపురం ఏప్రిల్ 09,(ప్రభాత వార్త బ్యూరో)** అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ రైతులకు దళారులచే జరుగుతున్న మోసం బట్టబయలు అయింది. బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి. జాఫర్, రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ. కాటమయ్య, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, పండ్ల తోటల సంఘం జిల్లా అధ్యక్షులు అనంత రాముడు మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీకి వెళ్లిన సందర్భంగా రైతులకు జరుగుతున్న మోసం బృందాన్ని ఆశ్చర్య పరిసింది. మార్కెట్ యార్డ్ ను స్థావరంగా చేసుకొని బ్రోకర్లు అధికారికంగా రైతుల నుండి దోచుకొంటున్నారనేది తనిఖీకి బుధవారం వెళ్లిన బృందానికి స్పష్టమైంది. తనిఖీకి వెళ్లిన వారి సమక్షంలో రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. కేవలం ఐదు మంది బ్రోకర్ల చేతిలోకి మార్కెట్ యార్డ్ బందీ అయిపోవడం ఏమిటి దుర్మార్గ మని ఎమ్మెల్యే దగ్గుబాటి జగదీష్ మార్కెట్ యార్డ్ అధికారికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఐదు కాకుండా కనీసం 50 మంది వ్యాపారస్తులు పాల్గొనే విధంగా చేయడంతో పాటు ఇక నుండి బహిరంగ వేలం జరిగేటట్లు పాలనా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులు రైతులకు హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి రైతుల నుద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా తన సిబ్బందితో నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. కేవలం ఐదు మంది వ్యాపారులు కూడబల్కొని ఈ తతంగానికి వడి గట్టారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రైతు అనేక కష్టాలను అదిక మించి పండించిన చీనీ పంటను తక్కువ రేటుతో కొనుగోలు చేయడం ఇతర మార్కెట్ యార్డులో నున్న రేటు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రము రేటు పెంచక పోవడం బ్రోకర్ల వంశమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇక్కడ జరుగుతున్న మోసం పై విచారణ చేపట్టాలని జగదీష్ డిమాండు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు నుండి 4 శాతం కమీషన్ వసూలు చేయాల్సి ఉండగా ఇక్కడ పది శాతం వరకు వసూలు అన్యాయమన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రైతులకు జరుగుతున్న మోసానికి బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టాలని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన మార్కెట్ యార్డ్ అధికారులు దుష్ట చర్యలకు పాల్పడటం అన్యాయ మన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ రైతు సంఘం

ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాల పై రైతులు నుంచి ఫిర్యాదు తీసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని రైతు సంఘం నాయకులు ప్రతి రోజు మార్కెట్ యార్డ్ ను సందర్శించండం జరుగుతుందని రైతు పక్షాన ఎంతటి ఉద్యమానైనా చేస్తుందని మల్లికార్జున హామి ఇచ్చారు.

# పారంపర్య వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలి

**- అడవిలోని ప్రతి మొక్క ఆయుర్వేద ఔషధమే**

**- అంతర్జాతీయ సదస్సులో వక్తల పిలుపు**

**తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త** పారంపర్య,ఆయుర్వేద వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలని రాయలచెరువు శ్రీ శక్తిపీఠం పీఠాదీశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామిని పేర్కొన్నారు. ఎస్వీయూ వేదికగా వృక్ష శాస్త్ర విభాగం,పారంపర్య వైద్య మహా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న సాంప్రదాయ వైద్యంపై జరిగే అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం సెనేట్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ భారతదేశంలో వృక్షజాతిలోని ఔషధం గుణాలు వెలికి తీసిన ఘనత ప్రాచీన భారతీయులదనని కొనియాడారు. అలాంటి ఔషధాలను ప్రస్తుత వైద్యంలో సమ్మిళితం చేసి ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత వ్యక్తిపై ఉందన్నారు.వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానాలు మన దేశం మర్చిపోయినా పాశ్చాత్య దేశాలు వాటిని ఆచరిస్తున్నాయన్నారు. ఆయుర్వేద,మంత్ర శాస్త్రం,యజ్ఞ యాగాలు నిర్వహించే సంబంధిత కుటుంబంలో 12వ తరానికి చెందిన వాడిననీ ఆయన గుర్తు చేసుకున్నారు ఎన్నారై డాక్టర్ కామేశ్వర రావు బద్రీనాథ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యం,ప్రాచీన ఆయుర్వేద వైద్యా విధానం అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రపంచాన్ని వణికించినకరోనా రోగానికి విరుగుడు కనుగొన్న పారంపర్య వైద్యుడు ఆనందయ్య కృషి అభినందనీయమన్నారు. తితిదే అటవీ శాఖ అధికారి సెల్వం మాట్లాడుతూ దాదాపు 2000 ఏళ్ళ క్రిందట వున్న ఆయుర్వేద సంబంధిత గ్రంథాలు ప్రస్తుతం అందుబాటులో లేవని, అడవుల్లో జీవిస్తున్న గిరిజన తెగలకు ఆ వైద్యం గురించి ఇంకా అవగాహన ఉందన్నారు.అడవిలో ప్రతి మొక్క ఆయుర్వేదానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మెడికల్ బోర్డు అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కృత, త్రేతా,ద్వాపర యుగంలో మనుషులు ఆరోగ్యంగా వుండేవారనీ,కలియుగంలో మనిషికి ఆరోగ్యం, ఆయుష్షు రెండు తగ్గిపోవడం విచారకరమని ఇందుకు ప్రధాన కారణం పారిశ్రామీకరణ,హైబ్రిడ్ ఉత్పత్తులను వాడడమేనని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేణు దీక్షిత్,ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి,ఆచార్య కామాక్షి,విభాగ అధిపతి ఆచార్య నాగలక్ష్మీ దేవమ్మ,పారంపర్య వైద్య సంఘం అధ్యక్షులు వేణుగోపాల్రెడ్డి,పుత్తూరు శల్య వైద్యులు చంద్రశేఖర్,బాలకృష్ణ, ఆచార్య విజయ, అధ్యాపకులు వేణు, అంకన్న,రూపేష్,శివాణి వివిధ రాష్ట్రాలకు చెందిన 400 మంది పారంపర్య వైద్యులు, ఎన్నారైలు పాల్గొన్నారు.

# మండలపరిషత్ ఇవోఆర్డీలు ఇకపై డిప్యూటీ ఎంపిడిఒలు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని మండల పరిషత్‌లో ఇప్పటి వరకు ఈవోఆర్డీలుగా వ్యవహరింపబడుతున్న అధికారులు ఇకపై డిప్యూటీ ఎంపీడీవోలుగా వ్యవహరింపబడతారు..ఆ మేరకు వారి క్యాడర్‌ను అప్‌గ్రేడ్ చేసారు.ఇందుకు సంబంధించి జీఓ ఎంఎస్ నెంబర్ 35 బుధవారం విడుదల చేశారు.ఏపీ ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఈవోఆర్డీలుగా ఉన్నవారి క్యాడర్ మార్పు,మండల పరిషత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేస్తామని వాగ్దానం చేసారు.తాజా ఉత్తర్వులతో ఆయన వాగ్దానం నెరవేర్చినట్లయింది.జీవోతో రాష్ట్రంలో దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోని వేలాది మంది ఉద్యోగులకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు, ఉద్యోగులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు వ్యక్తంచేశారు. ఇంతవరకు ఎంపిడిఓ పోస్టులు భర్తీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా చేపట్టేవారని.. దీన్ని నూతన జీఓ ప్రకారం రద్దు చేశారని వారు స్పష్టం చేశారు. ఇక నుండి ఎంపిడిఓలు పదోన్నతుల ద్వారా మాత్రమే వస్తారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న నూతన జీఓ 35 ను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు జీ ఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి చారిత్రిక నిర్ణయానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ మరియు పవన్ కళ్యాణ్ ఓఎస్డీ వెంకట కృష్ణ లకు పంచాయతీ సంఘ నేతలు మరియు ఉద్యోగలు అభినందనలు తెలిపారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నామన్న ప్రచారం అబద్ధం

**బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్**

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నాం అనే ప్రచారం అబద్ధమని ఆ వార్తలను ఖండిస్తున్నామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. వన్ టౌన్ లో గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే చాలా ఆలోచించి నిర్ణయాలు చేస్తామన్నారు. 69 వేల ఎకరాల పైచిలుక వక్ఫ్ బోర్డు భూములు ఉండగా అందులో 36,000 ఎకరాల భూములు ఆక్రమణలో ఉన్నాయన్నారు. మిగిలిన భూముల నుంచి వచ్చే రెవెన్యూ ద్వారానే వక్ఫ్ బోర్డు ఉద్యోగులకు జీతాలు, పేద ముస్లింలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ పని చేయాలి అన్నా నిధులు అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఏపీ వక్ఫ్ బోర్డు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. వక్ఫ్ బోర్డు ఆదాయం పెంచేందుకు ఖాళీగా ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాల్లో వాణిజ్య కార్య కలాపాలు నిర్వ హించేందుకు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఇవ్వమని వివిధ సంస్థలను కోరామన్నారు. అందుకు చాలా సంస్థలు ముందుకు రాగా ముఖ్యంగా యూకే, దుబాయ్ దేశాల నుండి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. అలా ఐడియాలు ఇచ్చిన సంస్థలు, వాటి పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపితే వారి సూచనలను భట్టి ఆ తర్వాత టెండర్లకు వెళ్లటమా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు ముందుకు వెళ్లుతుందన్నారు. ఇది టెండర్ల ప్రక్రియ కాదన్నారు. ఉమ్మడి ఏపీలో వక్ఫ్ బోర్డు కోస్తా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. గతంలో ముస్లిం లకు వివిధ పథకాలు కావాలి అంటే వక్ఫ్ బోర్డు నుంచి వస్తాయి అనుకునే వాళ్ళమన్నారు.



వక్ఫ్ బోర్డు ఆదాయం ఎలా పెంచాలా అని అధికారులతో సమాలోచనలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి వుండేవన్నారు. ఈ రోజుకి వక్ఫ్ బోర్డు ఆస్తులు, రికార్డులు తెలంగాణ లోనే ఉన్నాయని, 70 శాతం నిధులు అక్కడే ఆగిపోయా య న్నారు. నేను చైర్మన్ అయిన తరువాత తెలం గాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలవటం జరిగిం దన్నారు.

# 'రాజా సాబ్' షూటింగ్ అప్‌డేట్



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనానికి వెళ్లారు దర్శకుడు మారుతి. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా రెబెల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా అప్డేట్ కోసం రిక్వెస్ట్ చేయగా, సమాధానం ఇస్తూ షూటింగ్ అప్డేట్ చెప్పారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి స్పందిస్తూ "రాజా సాబ్" సినిమా షూటింగ్ చాలా పాజిటివ్ వైబ్స్‌తో చేస్తున్నాం. కొంత టాకీ పార్ట్, సాంగ్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. వివిధ కంపెనీలు సీజీ వర్క్స్ చేస్తున్నాయి. వాటి నుంచి వచ్చే ఔట్ పుట్ చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. సాంగ్స్ షూటింగ్ కంప్లీట్ అయితే లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తాం. సినిమా అంటే సమిష్టి కృషి. ఏ ఒక్కరి క్రాఫ్ట్ కాదు. ఎంతో మంది శ్రమ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంటుంది. అందుకే అనుకున్న టైమ్‌కు కొంత ఆలస్యమవుతోంది. సీజీ వర్క్స్ కంప్లీట్ అయితే నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమా విడుదల తేదీని ప్రకటిస్తుంది. ఈ సినిమా కోసం మేము పడిన కష్టాన్ని, మా ప్యాషన్‌ను వీలైనంత త్వరగా మీకు చూపించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తోంది. "రాజా సాబ్" సినిమాతో ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి. ఈ సినిమా త్వరలో పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ప్రదీప్ యాంకర్‌గా యాక్టర్‌గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది?**
చాలా లక్కీగా ఫీల్‌అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్జేగా, టెలివిజన్ యాంకర్‌గా యాక్టర్‌గా ఇన్నోవేటివ్‌గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**
ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే పాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**
మా సినిమాలో కథే మంచి ఎంటర్టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**
ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్‌ని అనుకున్నాం. పవన్ కళ్యాణ్ డెబ్యు సినిమా టైటిల్‌తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్ కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ టైటిల్‌తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**
ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**
ఈసినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్‌గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫర్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్‌గా సర్ప్రైజ్ అవుతారు.

**రదన్ మ్యూజిక్ గురించి?**
ఈ సినిమాలో మ్యూజిక్‌కి చాలా మంచి స్కోప్ ఉంది. ప్రతి సాంగ్ ఒక డిఫరెంట్ జోనర్‌లో చేయడం జరిగింది. రదన్ బ్యూటీఫుల్ ఆల్బమ్ ఇచ్చారు. ఈ సినిమా మ్యూజిక్ ఆడియన్స్‌కి చాలా అలరిస్తుంది.



హీరో ప్రదీప్ మాచిరాజు

# సింగపూర్‌కు చిరంజీవి దంపతులు

పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని ఒక తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, సురేఖ, పవన్ కళ్యాణ్ సింగపూర్‌కి బయల్దేరారు. శంకర్ ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు, అన్నా లెజినోవాకి భరోసాని, ధైర్యాన్ని ఇస్తూ మద్దతు అందించేందుకు చిరంజీవి, సురేఖ సింగపూర్ బయలుదేరారు. మార్క్ శంకర్‌కు అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన ఆరోగ్యంపై అధికారిక సమాచారం త్వరలో వెలువడనుంది.



# 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్ సూపర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు. జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.



# 'లెనిన్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. యంగ్ అండ్ డైనమిక్ అఖిల్ అక్కినేని తాజా సినిమాను నిర్మిస్తున్నాయి. అఖిల్ 6ని అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్‌తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమయింది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని.. స్టన్నింగ్ లెనిన్ కేరక్టర్‌కి అద్భుతంగా సూట్ అయ్యారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు, మ్యాచో అవతార్‌కి పక్కాగా సూట్ అయ్యాయి. స్ట్రైకింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు అఖిల్. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో రివీల్ అయింది. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగు ఆడియన్స్‌ని కట్టిపడేసింది. "పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది.






జాన్వీ కపూర్ నయా లుక్

# 'ఓదెల 2' ట్రైలర్ లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్‌గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్‌పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్‌కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్‌ని ప్రామిస్ చేస్తోంది. మేకర్స్ బిగ్ స్టొరీని బిగ్ స్కేల్‌లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్‌పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివిల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ తమన్నా మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఇలాంటి సినిమాలు ఒక యాక్టర్‌కి చాలా అరుదుగా వస్తుంటాయి. ఈ సినిమాలో పార్ట్ కావడం ప్రౌడ్‌గా ఫీల్ అవుతున్నాను. సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి అద్భుతమైనటువంటి కథలో నన్ను పార్ట్ చేసిన సంపత్ నందికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వశిష్ట సింహ చాలా అద్భుతమైన నటుడు. ఈ సినిమాల్లో తన పాత్ర టెర్రిఫిక్‌గా ఉంటుంది. గాడ్ వర్సెస్ ఈవిల్ ఫైట్‌ని తన పెర్ఫార్మన్స్‌తో మరో స్థాయికి తీసుకువెళ్లాడు. ఈ సినిమాలో నేను చేసిన శివశక్తి పాత్రకు ఎలాంటి రిఫరెన్స్ లేదు. ఈ సినిమా కోసం నేచర్ కూడా మాకు సపోర్ట్ చేసిందని నమ్ముతున్నాం. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ జర్నీ. ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ, ఇలాంటి కథ రాయడానికి ట్రూ ఇన్స్పిరేషన్ మై గ్రాండ్ మదర్ అండ్ మై వైఫ్. వాళ్లే నాకు ఇన్స్పిరేషన్. రచ్చ సినిమా నుంచి తమన్నాతో జర్నీ ఉంది. తను అద్భుతమైనటువంటి పెర్ఫార్మర్. ఈ సినిమాలో శివశక్తి పాత్రని మరో స్థాయిలో చేశారు. సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. మండుటెండలో చెప్పులు లేకుండా నడిచారు. ఈ సినిమా తర్వాత తమన్నా డిఫరెంట్ రోల్స్ వస్తాయి. ఆమె కోసం పాత్రలు క్రియేట్ అవుతాయి. ప్రేక్షకులకి ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. ఏప్రిల్ 17న థియేటర్స్‌లో సినిమా చూడండి. ఖచ్చితంగా బ్లాస్టింగ్ ఎక్స్ పీరియన్స్ ఉంటుంది అన్నారు. యాక్టర్ వశిష్ట సింహ మాట్లాడుతూ, తమన్నాకి నేను అభిమానిని. తమన్నాతో కలిసి నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం వచ్చింది. ఇది ఈ సినిమా క్రెడిట్ అంతా సంపత్ నందిగారికి దక్కుతుంది. చాలా పవర్ ఫుల్ మూవీ ఇది. మధుగారు ఈ సినిమాని చాలా బిగ్ స్కేల్లో తీశారు. తమన్నా 20 ఏళ్లుగా అద్భుతం అద్భుతమైన జర్నీ చేస్తున్నారు. ఆమె చాలామందికి ఇన్స్పిరేషన్ అన్నారు. ఆదిత్య భాటియా మాట్లాడుతూ, నాకు కమర్షియల్ సినిమాలమీద చాలా నమ్మకం. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ చూడగానే చాలా నచ్చింది. చాలా పెద్ద కమర్షియల్ సినిమా అవుతుందనే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఈ సినిమా కంప్లీట్ ప్యాకేజ్ లా ఉంటుంది. తమన్నా ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమా అదరగొట్టబోతుంది అన్నారు.

నటీనటులు: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి.



# 'జాక్' ప్రిరిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో జాక్ కొంచెం క్రాక్ అనే చిత్రాన్ని చేశారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మించింది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, జాక్ ఈవెంట్‌కు వచ్చిన చందూ మొండేటి, కార్తీక్, కళ్యాణ్ శంకర్‌కి థాంక్స్. విరూపాక్ష నన్ను చాలా భయపెట్టింది. చందూ మొండేటి నాకు ఓ సినిమా బ్యాలెన్స్ ఉన్నారు. కళ్యాణ్ శంకర్ నాకు చాలా మంచి ఫ్రెండ్. నాగవంశీ అన్న వచ్చి సపోర్ట్ చేసినందుకు థాంక్స్. టిల్లు స్క్వేర్ తరువాత ఎలాంటి కథ చేయాలని చాలా ఆలోచించాను. అదే మీటర్‌లో ఉండాలి కానీ.. సేమ్ స్టోరీలా ఉండొద్దని అనుకున్నాను. ఆ టైంలోనే జాక్ కథను విన్నాను. టిల్లు స్క్వేర్ తరువాత ఇదే పర్ఫెక్ట్ సినిమా అని నాకు అనిపించింది. మా సినిమా కోసం అచ్చు, సురేష్ బొబ్బిలి పాటలు చక్కగా ఇచ్చారు. జాక్ చిత్రం రెండు వందల శాతం అందరికీ నచ్చుతుంది అన్నారు. చందూ మొండేటి మాట్లాడుతూ, బొమ్మరిల్లు భాస్కర్‌ని నా కెరీర్ ప్రారంభంలో చూశాను. స్క్రిప్ట్ డిస్కషన్ నడుస్తుంటే బొమ్మరిల్లు భాస్కర్‌ని చూస్తుండేవాడిని. ఆయన అప్పట్లో సివిక్ కారుని కొన్నారు. ఆ కారుని చూసే నేను కూడా అదే కొన్నాను. సిద్దు అంటే మా ఇంట్లో వారందరికీ చాలా ఇష్టం. సిద్దుతో సినిమా ఎప్పుడు చేస్తావ్ అని ఇంట్లో వాళ్లు అడుగుతుంటారు. వైష్ణవి మరింత ముందుకు వెళ్లాలి. జాక్ ట్రైలర్ అద్భుతంగా ఉంది అన్నారు. కార్తిక్ దండు మాట్లాడుతూ, ప్రసాద్, బాపీ నన్ను 2019 నుంచి లాక్ చేశారు. ఇది నాకు హోం బ్యానర్ లాంటిది. నాకు విరూపాక్షతో అవకాశం ఇచ్చిన ప్రసాద్‌కి థాంక్స్. బొమ్మరిల్లు భాస్కర్ గురించి మాట్లాడే అర్హత నాకు లేదు. బొమ్మరిల్లు, పరుగు, ఆరెంజ్ లాంటి గొప్ప చిత్రాలను తీశారు. ఆయన రైటింగ్ నాకు చాలా ఇష్టం. సిద్దు సినిమా అంటే అందరూ మినిమం గ్యారెంటీ అని ఫిక్స్ అయ్యారు. ఆ ఇమేజ్ రావడం అంత సులభం కాదు. జాక్ చిత్రానికి ఆల్ ది బెస్ట్ అని అన్నారు. కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, నేను కాలేజ్‌లో ఉన్నప్పుడు బొమ్మరిల్లు భాస్కర్ చూశాను. పరుగు, ఆరెంజ్ ఇలా బొమ్మరిల్లు భాస్కర్ గొప్ప చిత్రాల్ని తీశారు. బొమ్మరిల్లు భాస్కర్‌కి ఓ సిగ్నేచర్ ఉంటుంది. మా సిద్దుని టిల్లు గాడిలానే చూశారు. కానీ దాని కంటే వంద రెట్లు ఎక్కువగా ఉంటుంది. జాక్‌తో అది మరింతగా ఉంటుంది. వైష్ణవికి ఈ చిత్రం మరింత సక్సెస్ తెచ్చి పెట్టాలి. జాక్ చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు.



# ప్రతిష్టాత్మక అవార్డు రేసులో శ్రేయస్



**న్యూఢిల్లీ:** ప్లేయర్ ఆఫ్ ద మంత్ (మార్చి, 2025) నామినీస్ పేర్లను ఐసీసీ ప్రకటించింది. పురుషుల విభాగానికి సంబంధించి ఈ అవార్డు రేసులో జేకబ్ డఫీ (న్యూజిలాండ్), రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్) శ్రేయస్ అయ్యర్ (భారత్) ఉన్నారు. అలాగే మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్ (యూఎస్ఏ), జార్జియా వాల్ (ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫీ మార్చిలో పాకిస్తాన్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో విశేషంగా రాణించాడు. రెండు 4 వికెట్ల ప్రదర్శనలు సహా 13 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. కివీస్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో 3 వన్డేలు ఆడి 50.33 సగటున 151 పరుగులు చేశాడు.

అలాగే 4.66 ఎకానమీ రేట్‌తో 3 వికెట్లు తీశాడు. ఈ టోర్నీ సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాపై 108 పరుగులు చేశాడు. ఇక శ్రేయస్ ఆ నెలలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో 57.33 సగటుతో 172 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో 79 పరుగులు చేసిన అతడు, సెమీస్‌లో ఆసిస్‌పై 45, ఫైనల్లో న్యూజిలాండ్‌పై 48 పరుగులు చేశాడు.



### ఐసిసి మహిళ వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో..

## ఐర్లాండ్‌పై పాక్ విజయం

**న్యూఢిల్లీ:**ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025 టోర్నమెంట్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ రోజు రెండు మ్యాచ్‌లు జరగ్గా, తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై పాకిస్థాన్, వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ విజయాలు సాధించాయి. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో చేతులెత్తేసిన ఐర్లాండ్ 44 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా పాకిస్థాన్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్‌లో పటిష్టమైన వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 45 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ కాగా, వెస్టిండీస్ 46.2 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌట్ అయి లక్ష్యానికి 12 పరుగుల దూరంలో నిలిచిపోయింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ శతకంతో (114 పరుగులు) వీరోచితంగా పోరాడినప్పటికీ విండీస్ గెలుపు సాధించలేకపోయింది. గత వరల్డ్ కప్‌లో (2022) సెమీస్ వరకూ చేరిన వెస్టిండీస్ ఈసారి వరల్డ్ కప్‌కు (2025) నేరుగా అర్హత సాధించలేకపోగా, క్వాలిఫయర్స్‌లోనూ పరాభవాన్ని ఎదుర్కొంది.

# 'ఐపిఎల్'లో ఫాస్టెస్ట్ సెంచరీ



### టాప్ 5లో అగ్రస్థానంలో క్రిస్ గేల్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే బ్యాటర్లు ఆధిపత్యం చెలాయించే టీ20 క్రికెట్ అనేది తెలిసిందే. ప్రతి సంవత్సరం అనేక రికార్డులు నమోదవుతుంటాయి. కొన్ని బద్దలవుతుంటాయి. ఈ క్రమంలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడితే, ఐపీఎల్ చరిత్రలో చాలానే ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన పేరు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ దే కావడం విశేషం. గేల్ కేవలం 30 బంతుల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. గేల్ తర్వాత ట్రావిస్ హెడ్, విల్ జాక్స్ వంటి ప్లేయర్లు కూడా ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. 2013లో పూణే వారియర్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన సమయంలో క్రిస్ గేల్ 30 బంతుల్లో సెంచరీ చేసిన సెంచరీ ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీగా నిలిచింది. ఈ ఇన్నింగ్స్ అత్యంత వేగవంతమైనది మాత్రమే కాదు, టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచింది. ఆ మ్యాచ్‌లో గేల్ 175 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇది కూడా ఓ రికార్డు. ఇక గేల్ తర్వాత, యూసుఫ్ పఠాన్ పేరు నిలిచింది. పఠాన్ 2010లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్నప్పుడు ముంబై ఇండియన్స్‌పై 37 బంతుల్లో సెంచరీ చేశాడు. పఠాన్ చేసిన ఈ సెంచరీ భారత బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీలో మొదటి కావడం విశేషం. అలాగే 2013లో కింగ్స్ 11 పంజాబ్ తరపున ఆడిన డేవిడ్ మిల్లర్ 38 బంతుల్లో సెంచరీ చేయగా, 2024ల సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ ట్రావిస్ హెడ్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై 39 బంతుల్లో ఫాస్ట్ సెంచరీలు చేశారు, ఈ జాబితాలో తాజాగా (2025) జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంష్ ఆర్యచెన్నై సూపర్ కింగ్స్‌పై కేవలం 39 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండవ భారతీయుడిగా ప్రియాంష్ రికార్డులకెక్కాడు.



# వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్లు సురుచి, విజయ్‌లకు స్వర్ణం

### నిరాశపరచిన మనూ భాకర్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ షూటర్లు అదరగొట్టారు. రెండు స్వర్ణ పతకాలతో సత్తా చూపించారు. దీంతో ఈ టోర్నీలో భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో కలిపి మొత్తం 6 పతకాలతో అగ్రస్థానంలో ఉంది. అర్జెంటీనాలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 18 ఏళ్ల అమ్మాయి సురుచి ఇందర్‌సింగ్, పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 244.6 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి చైనా ద్వయం కియన్ వె 241.9 పాయింట్లతో రజత పతకానికి పరిమితం కాగా, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ జియాంగ్ రాన్‌జిన్ 221 పాయింట్లతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. 41 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లోనూ సురుచి తన ఆధిపత్యం చాటుకుంది. సురుచి 583 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఇక భారత్ స్టార్ షూటర్, పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ మెడలిస్ట్ మనూ భాకర్ నిరాశపరచింది.

మనూ 574 పాయింట్లు స్కోరు చేసి 13వ స్థానంతో సంతృప్తి పడి ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. భారత్‌కే చెందిన మరో షూటర్ సయం 572 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచింది. ఆరుగురు షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో విజయ్‌వీర్ సిద్ధూ 29 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ప్రపంచ కప్ చరిత్రలో 22 ఏళ్ల విజయ్‌వీర్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలవడం ఇదే తొలిసారి. కాగా ఇటలీకి చెందిన రికియార్డో మజెట్టి 28 పాయింట్లతో రజత పతకాన్ని నెగ్గగా, చైనాకు చెందిన యాంగ్ యుహావో 23 పాయింట్లతో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. 24 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో విజ్‌వీర్ 579 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచ ఫైనల్‌కు అర్హత సాధించాడు. కాగా భారత్‌కే చెందిన గుర్‌ప్రీత్ సింగ్ 575 పాయింట్లతో 10వ స్థానంలో, అనీశ్ 570 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచారు.

# బిల్లీ జీన్ కింగ్ కప్ టోర్నీలో భారత్‌కు నిరాశ

### గెలిచి ఓడిన రష్మిక.. సహజ, అంకిత-ప్రార్థన జోడీ ఓటమి




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్2025 ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భాగంగా సొంతగడ్డపై భారత్‌కు శుభారంభం లభించ లేదు. పుణేలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్ తమ తొలి లీగ్ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. న్యూజిలాండ్ జట్టుతోజరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 1-2తో ఓటమిని చవిచూసింది. న్యూజిలాండ్ జట్టులో ప్రపంచ 245వ ర్యాంకర్ లులు సన్ సింగిల్స్ మ్యాచ్‌తో పాటు, డబుల్స్‌లోనూ బరిలోకి దిగి తమ జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇక తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ అమ్మాయి, ప్రపంచ 345వ ర్యాంకర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 6-1, 6-1తో న్యూజిలాండ్‌కు చెందిన ఐశిదాస్‌పై అలవోకగా గెలిచింది. దాంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. కేవలం 57 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రష్మిక కేవలం రెండు గేమ్‌లు కోల్పోయింది. ఆరు ఏస్‌లు సంధించిన రష్మిక నాలుగు డబుల్ ఫాల్ట్‌లు కూడా చేసింది. తొలి సర్వ్‌లో 20 పాయింట్లు నెగ్గిన రష్మిక రెండో సర్వ్‌లో తొమ్మిది పాయింట్లు సాధించింది. తన సర్వీస్‌ను ఒక్కసారి కూడా చేజార్చుకోని రష్మిక ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. రెండో మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 2-0తో విజయాన్ని ఖాయం చేసుకునేది కానీ న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ లులు సన్ 6-3, 6-3తో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజను ఓడించింది. దాంతో స్కోరు 1-1తో సమమైంది. 73 నిముషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు చేజార్చుకుంది. ఆరు ఏస్‌లు సంధించిన లులు సన్ రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. స్కోరు 1-1తో సమం కావడంతో చివరిదైన డబుల్స్ మ్యాచ్ కీలకంగా మారింది. సింగిల్స్‌లో భారతన నవంబర్ వన్ అంకిత రైనా, డబుల్స్‌లో భారత్ నవంబర్ వన్ ప్రార్థన తొంబారే జత కట్టి ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. అయినప్పటికీ భారత్‌కు ఓటమి తప్పలేదు. 83 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 3-6, 4-6తో లులు సన్-మోనిక్యూ బ్యారీ జోడీ చేతిలో ఓడిపోవడంతో న్యూజిలాండ్ 2-1తో విజయాన్ని అందుకుంది.

## వాణిజ్యం

# రెపోరేటు 0.25% తగ్గించిన ఆర్‌బిఐ



**ముంబై, ఏప్రిల్ 9:** దేశ బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐ ఎంపిసి వరుసగా రెండవసారి రెపో రేటును 0.25 శాతం తగ్గించింది. ఆ తర్వాత రెపోరేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఇబ్బంది పడుతున్న సమ యంలో ఆర్‌బిఐ నుండి ఈ నిర్ణయం వచ్చింది. దీని తర్వాత ప్రపంచంలో ద్రవ్యోల్బణం, మాంద్యం పెరిగే అవకాశం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మెరుగైనదిగా ఉంది. ఆర్బీఐ ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు 0.25 శాతం కోతను సిఫార్సు చేశారు. ఆ తర్వాత రెపో రేటును ఇంత తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేకత ఏమిటంటే ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వరుసగా రెండోసారి ఆర్‌బిఐ పాలసీ రేటును తగ్గించారు. ఫిబ్రవరి నెలలో జరిగిన పాలసీ సమావేశంలో కూడా వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించారు. ఈ తగ్గింపు దాదాపు 5 సంవత్సరాల తర్వాత అంటే 56 నెలల తర్వాత కనిపించింది. ఈ తగ్గింపు తర్వాత సామాన్య ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని భావిస్తు న్నారు. బ్యాంకింగ్ రంగంలో గృహ రుణాలు, కారు రుణాలు, రిటైల్ రుణాల ఖర్చు తగ్గుతుంది. దీని నుండి రియల్ రంగం ఎంతో ప్రయోజనం పొందుతారు. గత కొన్ని నెలలుగా మాంద్యం ఎదుర్కొంటున్న ఈ రంగంలో ఇళ్లకు డిమాండ్ పెరగవచ్చు. మార్చి నెల ద్రవ్యో ల్బణ గణాంకాలు వెల్లడికానప్పటికీ, ఫిబ్రవరి నెలలో దేశ ద్రవ్యోల్బ ణం 4 శాతం కంటే తక్కువగా ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, దేశ రిటైల్ ద్రవ్యోల్బ ణం 3.6 శాతంగా ఉంది. ఇది 7 నెలల్లో కనిష్ఠ స్థాయికి చేరుకుంది. దీనికి ప్రధాన కారణం ఆహార ద్రవ్యోల్బణం తగ్గడమేనని చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏప్రిల్ నెలలో కూడా రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పదు. దానికి ఒక కారణం ఉంది. ఈసారి వేడి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా.

**ముంబై, ఏప్రిల్ 9:** గృహ రుణ వినియోగదారులకు రిజర్వ్‌బ్యాంకుఆఫ్ ఇండియా మరోమారు గుడ్‌న్యూస్‌చెప్పింది. రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంతేకాకుండా ఆర్‌బిఐ తన వైఖరిని సైతం 'తటస్థం' నుంచి 'సర్దుబాటు' ధోరణికి మార్చింది. దీంతో భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఇఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగ దారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఇఎంఐ తగ్గనుంది.

## తగ్గనున్న గృహా ఇఎంఐ భారం..

ముఖ్యంగా 2019 అక్టోబరు 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీరేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు, కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెండు దఫాల్లో ఇప్పటి వరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఇఎంఐ తగ్గుతుంది. ఉదాహరణకు 20యేళ్ల కాలవ్యవధికి రూ.50లక్షల రుణం తీసుకుంటే, ఇంతకుముందు 9శాతం వడ్డీ అనుకుంటే, నెలకు రూ.44,986 చెల్లించాల్సి వచ్చేది. ఆర్‌బిఐ రెండు దఫాల్లో



తీసుకున్న నిర్ణయంవల్ల ఆ మొత్తం రూ.43,391 కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.1600 వరకు ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా రూ.4.70 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తం చేశాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తం చేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి.

## ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్: రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ట్రంప్ నిర్ణయాల తో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని ప్రముఖ ఆర్థిక వేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం అమెరికాచైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధిపొందుతుందన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమయంలో భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలన్నారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా, టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సి న సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సి న అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు.



బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు ఉన్నా బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టుబడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతో పాటు పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.

## గోల్డ్ లోన్స్‌పై త్వరలో ఆర్‌బిఐ మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బిఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్ని రోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బిఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరి స్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపిసి సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బిఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 10శాతం మేర పతనమయ్యాయి. బిఎస్ఇలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు కూడా 8శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3శాతం, చోళమండలం షేర్లు 4.7శాతం మేర పడ్డాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.